మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
బుధవారం
26-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 175
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, బుధవారం, తిథి : అష్టమి మ.03.52 వరకు, నక్షత్రం: స్వాతి, తె :12.03 వరకు, వర్జ్యం: ఉ.06.50-08.27 వరకు, దుర్ముహూర్తం: మ.11.56-12.48 వరకు, రాహుకాలం: మ.12.22-01.59 వరకు



ఇక జాబిల్లే తరువాయి..

ఆగస్టు 23న సాయంత్రం చంద్రుడిపై ల్యాండర్ అడుగుపెడుతుంది

చివరి భూకక్ష్య పెంపు విజయవంతం..

2

లోతట్టు ప్రాంతాలు జలమయం

నిజామాబాద్ జిల్లాలో రికార్డు స్థాయిలో వర్షం

కుండపోత వర్షంతో తెగిపోయిన చెరువుల కట్టలు

వర్షం, వరద ఉధతికి ధ్వంసమైన రహదారులు

ఆర్మూర్ -కరీంనగర్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్

వరంగల్ జిల్లాలోనూ ఎడతెరిపి లేని వర్షం

ఉద్ధతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు

ప్రధాన మార్గాల్లో నిలిచిపోయిన రాకపోకలు

ఉమ్మడి నల్గొండ జిల్లాలోనూ భారీ వర్షాలు

మూసీకి పోటెత్తిన వరద ప్రవాహం

శిథిలావస్థలో ఉన్న భవనాలపై దృష్టి సారించాలి

జీహెచ్ఎంసీ మేయర్

హైదరాబాద్, జూలై 25 (మనం న్యూస్):

కుండపోత వర్షం.. ఏదో పెద్ద వాన కురిసిందేమో అనుకునేరు.. అలా అనుకుంటే పొరబడినట్లే.. అంతకుమించి అన్న మాట.. ఒక్కసారిగా ఆకాశం నుంచి నీటిని బిందెలతో కుమ్మరించినట్లే ఆ ప్రాంతంలో వర్షం జలతాండవం చేసింది. దీంతో దెబ్బకు చెరువు కట్టలే తెగిపోయాయి.. రోడ్లు కూడా ధ్వంసమయ్యాయి. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు కూడా నిలిచిపోయాయి. తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో రికార్డు స్థాయిలో కురిసిన ఈ కుంభవష్టి వాన అందరినీ ఒక్కసారిగా వణికించింది.. వేల్పూర్ మండలంలో ఇప్పటివరకు రికార్డ్ స్థాయిలో 46 సెం.మీ (460 మి.మీ) వర్షపాతం నమోదైంది. ఇప్పటి వరకు నమోదైన అత్యధిక వర్షపాతం ఇదే అంటున్నారు అధికారులు.. ..మిగతా 2లో

భారీ వర్షాలు..

నేడు, రేపు స్కూళ్లకు సెలవులు

భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో నేడు, రేపు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ సహా 8 జిల్లాలకు రెడ్ అలర్ట్ను వాతావరణ శాఖ జారీ చేసింది. మూడు రోజుల పాటు అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితేనే బయటకు రావాలని అధికారులు తెలిపారు. కాగా, వర్షాల కారణంగా హైదరాబాద్ ట్రాఫిక్ జాం అవుతున్న నేపథ్యంలో మంగళవారం, బుధవారం ఐటీ కంపెనీల్లో పనిచేసే ఉద్యోగులకు 3 దశలవారీగా లాగ్ అవుట్ చేసుకోవాలని సైబరాబాద్ పోలీస్ శాఖ సూచించింది.

మేము భారతీయులం

మోదీజీ.. మీకు సాయం కావాలంటే మమ్మల్ని పిలవండి: రాహుల్ గాంధీ

మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను మా కూటమి నియంత్రిస్తుంది

బాధిత మహిళల, చిన్నారుల కన్నీళ్లను తుడవగలుగుతుంది

మణిపూర్‌లో తిరిగి శాంతిని నెలకొల్పుతుంది

ప్రధాని విమర్శలను తిప్పి కొట్టిన రాహుల్ గాంధీ

వివరాలు.. 2లో

కూటమి పేరులో ఇండియా ఉంటే సరిపోదు

ఈస్ట్ ఇండియా కంపెనీలో కూడా ఇండియా ఉంది

మమ్మల్ని వ్యతిరేకించడమే విపక్షాల ఏకైక అజెండా

ఇండియా అనే పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించలేరు

విపక్ష కూటమిపై ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, జూలై 25 : విపక్ష కూటమి కొత్త పేరు ఇండియాపై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇండియాను ఆయన ఈస్ట్ ఇండియాతో కంపెనీతో పోల్చారు. తీవ్రవాద సంస్థలు ఇండియన్ ముజాహిద్దీన్, పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాలోనూ ఇండియా ఉందనే విషయాన్ని ప్రధాని మోడీ గుర్తు చేశారు. పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో సభలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. ఓడిపోయి, ..మిగతా 2లో

పార్లమెంట్‌లో మణిపూర్ కల్లోలం

మళ్లీ మణిపూర్ అంశమే మార్మోగింది

మోడీ సర్కార్‌పై అవిశ్వాస తీర్మానం!

సస్పెండ్ అయిన ఆప్ ఎంపీకి మద్దతుగా బీఆర్ఎస్ ఎంపీల ధర్నా

మణిపూర్‌పై ఆగని విపక్ష ఎంపీల ఆందోళన.. రాత్రంతా నిరసన దీక్ష

వివరాలు.. 2లో

వనమా ఎన్నిక చెల్లదు

అఫిడవిట్‌లో సమాచారాన్ని దాచడం అవినీతే

అందుకే ఆయన ఎన్నికను రద్దు చేస్తున్నాం

కొత్తగూడెం ఎమ్మెల్యేగా జలగం వెంకట్రావును ప్రకటిస్తున్నాం

హైకోర్టు సంచలన తీర్పు

ఎమ్మెల్యే వనమాపై ఎమ్మెల్యేగా అనర్హత వేటు వేసిన కోర్టు రూ.5 లక్షలు జరిమానా విధించింది. అంతేకాదు 2018 డిసెంబర్ 12 నుంచి జలగం వెంకట్రావునే ఎమ్మెల్యేగా పరిగణలోకి తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. కాగా 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున వనమా వెంకటేశ్వర్ రావు పోటీ చేయగా.. బీఆర్ఎస్ తరపున జలగం వెంకట్రావు బరిలో నిలిచారు. ఈ పోటీలో వనమా వెంకటేశ్వర్ రావు 4,139 ఓట్లతో గెలుపొందగా ఆ తరువాత ఆయన బీఆర్ఎస్‌లో చేరారు. అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చినందుకు గాను 5ఏళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా వనమాపై హైకోర్టు నిషేధం విధించింది. అయితే హైకోర్టు తీర్పును వనమా సుప్రీంలో సవాల్ చేసే అవకాశం ఉంది

8

కిషన్ రెడ్డికి ఆ సూచనలిచ్చిన బీజేపీ హైకమాండ్..

హైదరాబాద్‌కు ఆయన రాకతో, హు'షా'రు!

29న ఖమ్మంలో భారీ బహిరంగసభకు అమిత్ షా

2

ఐఆర్‌సీటీసీ సర్వర్ డౌన్

15 గంటల పాటు నిలిచిపోయిన సర్వీసు

పునరుద్ధరించిన రైల్వేశాఖ

వివరాలు.. 2లో

కేసీఆర్ ఉపన్యాసాలలో అన్నీ అబద్ధాలే

అసెంబ్లీ సాక్షిగా గెస్ట్ లెక్చరర్స్‌కు ఇచ్చిన హామీ ఏమైంది

ఇంటర్మీడియట్ బోర్డు ముట్టడికి యత్నించిన గెస్ట్ లెక్చరర్స్ అరెస్టుపై ఈటల మండిపాటు

హైదరాబాద్, జూలై 25 (మనం న్యూస్): తెలంగాణ సీఎం కేసీఆర్ ఎక్కడ ఉపన్యాసం ఇచ్చినా అబద్ధాలు తప్ప నిజాలు మాట్లాడటం లేదని హుజూరాబాద్ బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా గెస్ట్ లెక్చరర్స్‌కు ఇచ్చిన హామీ ఏమైందని ఆయన సీఎంని ప్రశ్నించారు. ఇంటర్మీడియట్ బోర్డు ముట్టడికి యత్నించిన గెస్ట్ లెక్చరర్స్ అరెస్టుపై ఈటల మండిపడ్డారు. అరెస్టు ..మిగతా 2లో

కూలిన లిఫ్ట్

సూర్యాపేట జిల్లాలో ఘోర ప్రమాదం

ఐదుగురు కాంట్రాక్టు కార్మికులు దుర్మరణం

పలువురికి తీవ్ర గాయాలు

నూతన యూనిట్-4 వద్దే ప్రమాదం చోటు చేసుకుంది. 500 అడుగుల ఎత్తులో కాంక్రీట్ వర్క్ చేస్తుండగా హఠాత్తుగా లిఫ్ట్ కూలి కిందపడింది. దీనికింద కాంట్రాక్ట్ కార్మికులు కొందరు చిక్కుకుపోయారు. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి..

వివరాలు.. 2లో

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు హైకోర్టులో చుక్కెదురు

ఎన్నికపై మంత్రి పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు!

మంత్రి దాఖలు చేసిన పిటిషన్‌కు అర్హత లేదని కొట్టివేసిన కోర్టు

2

మంచిమాట

జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా కానీ బాధపడకు.. రేపు అనేది ఒక రోజు ఉంటుంది.. రేపటి కోసం వేచి చూడు.. నీకు ఒక సమయం వస్తుంది.

శుభోదయం

లోతట్టు ప్రాంతాలు జలమయం

(మొదటిపేజీ తరువాయి)

వేల్పూర్, బీమ్‌గల్లో కురిసిన కుండపోత వర్షంతో చెరువుల కట్టలు కూడా తెగిపోయాయి. వర్షం, వరద ఉధతికి రహదారి సైతం ధ్వంసమైంది. దీంతో ఆర్మూర్ కరీంనగర్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. గంటల తరబడి వాహనాలు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందిపడ్డారు. వేల్పూర్ చెరువుకు గండి పడటంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వేల్పూర్ పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో కార్యాలయం, ఐకెపి, రైతు వేదికలు నీట మునిగాయి. ఆర్మూర్-భీంగల్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పచ్చల నడికూడ- భీంగల్ మధ్య ఊర చెరువుకు గండి పడి రాకపోకలు నిలిచిపోయాయి. రంగల్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తోంది వర్షం.. వరంగల్- ఖమ్మం హైవే పై భారీగా వరద నీరు పంతిని గ్రామం దగ్గర హైవే పై ఉదతంగా ప్రవహిస్తున్న వరద నీరువరద నీటిలో చిక్కుకుపోయిన లారీ లారీని బయటికి తీసేందుకు స్థానికులు ప్రయత్నిస్తున్నారు..హైవే పై ఐదు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది..ఇక ఉమ్మడి వరంగల్ జిలాలో మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వానలతో వాగులు, వంకలు ఉధ్ధతంగా ప్రవహిస్తున్నాయి. ప్రధాన మార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. వరంగల్ నగరంలోని పలు లోతట్టు కాలనీలు నీట మునిగాయి. మ్మడి నల్గొండ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. యాదాద్రిలో జోరుగా వర్షం పడుతోంది. ఇక యాదగిరిగుట్ట భువనగిరి మండలంలో మూసీకి వరద పోటెత్తింది.. దీంతో భీమా లింగం కత్వా దగ్గర ఉధతంగా ప్రవహిస్తోంది మూసీ.. బొల్లెపల్లి-సంగెం మధ్య రాకపోకలు నిలిపివేశారు అధికారులు.. ముందస్తుగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ గాజులరామారంలో వరద కష్టాలు వెంటాడుతున్నాయి. వరద తగ్గుముఖం పట్టేలోపే వర్షాలు దంచికొడుతుండటంతో జనం ఇబ్బందిపడుతున్నారు. నీటిని తొలగించేలా చర్యలు చేపట్టాలని లోకల్ ఎమ్మెల్యే, అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. వికారాబాద్ జిల్లా దారూర్ మండలం నాగసమందర్ దగ్గర రోడ్డుపై ప్రమాదకరంగా ప్రవహిస్తోంది కోటపల్లి వాగు. రిజర్వాయర్ నిండి అలుగు పారుతుంది. దీంతో నాగస మందర్- వికారాబాద్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో దారూర్ పోలీసులు సమీప ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. రాత్రి వికారాబాద్ జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఎగువన కురుస్తున్న వర్షాలతో వికారాబాద్ జిల్లా యాలాల మండలం జుంటిపల్లి ప్రాజెక్ట్‌కి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. వరద నీరు పెరగడంతో జుంటిపల్లి ప్రాజెక్ట్ అలుగు పారుతుంది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి.

శిథిలావస్థలో ఉన్న భవనాలపై దృష్టి సారించాలి : మేయర్

తెలంగాణలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని సర్కిళ్లల్లో పని చేస్తున్న ఈఈలతో మేయర్ సమీక్షించారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా, ఎక్కడా నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాల సాయంతో రోడ్లపై నిలిచిన నీరును వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రావొద్దని మేయర్ ప్రజలను కోరారు. వర్షం కారణంగా ఇబ్బందులు, సమస్యలు, సహాయక చర్యల కోసం జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన 040- 21111-111 నంబర్ను సంప్రదించాలన్నారు. బల్దియా పరిధిలో గుర్తించిన శిథిలావస్థలో ఉన్న గృహాలపై దృష్టి సారించాలని అధికారులను మేయర్ ఆదేశించారు. జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్ల పరిధిలో పని చేసే అధికారులకు, సిబ్బందికి అత్యవసరం అయితే తప్ప ఎవరికీ సెలవులు ఇవ్వొద్దని మేయర్ ఆదేశించారు.

భారీ వర్షాలతో పరివాహక రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి : మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్ : వర్షాల కారణంగా మహబూబాబాద్ జిల్లాలో

పలు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి . రాత్రి కురిసిన భారీ వర్షానికి పాలేరు వాగు పొంగిపొర్లుతుంది. దీంతో దంతాల పల్లి మండలం పెద్ద ముప్పారం వద్ద లోయర్ బ్రిడ్జి నుంచి నీరు ప్రవహిస్తుండడంతో ఈ రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లాలోని మరిపెడ మండలం పురోషోత్తా మాయగూడెం శివారులోని ఆకేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మంగళవారం రాష్ట్ర గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ వాగును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరివాహక ప్రాంత రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎప్పటికప్పుడు అధికారులు ప్రవాహ ఉధృతిని తమకు నివేదించాలని ఆదేశించారు. జిల్లాలోని వట్టి వాగు బ్రిడ్జి పై నుంచి వరద నీరు ప్రవహిస్తుండడంతో కేసముద్రం - గూడూరు మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి

వరంగల్ : జిల్లాలోని వర్ధన్నపేట నియోజకవర్గం, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత 3 రోజులుగా ఏకధాటిగా కురు

స్తున్న వర్షాల నేపథ్యంలో 14వ డివిజన్, ఏనమాముల ఎస్ఆర్ నగర్‌లో లోతట్టు వరద ప్రాంతాలను పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, నగర మేయర్ గుండు సుధారాణి, స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రిజ్వాన్ భాషా, స్థానిక కార్పొరేటర్, అధికారులతో కలిసి పరిశీలించారు. బాధితులతో మాట్లాడి, అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వరద తగ్గే వరకు ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి భోజన సదుపాయం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే వరద సహాయక తక్షణ చర్యలు చేపట్టాలని, అధికారులు నిరంతరం సమీక్షించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

కూటమి పేరులో 'ఇండియా' ఉంటే సరిపోదు

(మొదటిపేజీ తరువాయి)

అలసిపోయి, నిరాశలో కూరుకుపోయిన విపక్షం కేవలం తనను వ్యతిరేకించడమే ఏకైక అజెండాగా వ్యవహరిస్తోందని ప్రధాని అన్నారు. ఇండియా అనే పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించలేరని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. మణిపూర్ హింసపై పార్లమెంట్ ఉభయ సభలు అట్టుడుకుతున్నాయి. నినాదాలతో నాలుగు రోజులుగా లోక్‌సభ, రాజ్యసభ దద్దరిల్లుతున్నాయి. అన్ని వ్యవహారాలు పక్కన పెట్టి తక్షణమే మణిపూర్ హింసపై చర్చ చేపట్టాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. చర్చకు సిద్ధమని ప్రభుత్వం చెప్తున్నా పార్లమెంట్‌లో చర్చ ప్రారంభం కావడం లేదు. లోక్‌సభలో తొలుత ప్రశ్నోత్తరాలు చేపట్టేందుకే స్పీకర్ మొగ్గు చూపుతున్నారు. విపక్షాలు దాన్ని అడ్డుకోవడంతో సభలో గందరగోళం చోటుచేసుకుంటోంది. ఈ ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైన వెంటనే ప్రశ్నోత్తరాల కార్యక్రమం చేపట్టేందుకు స్పీకర్ సిద్ధమయ్యారు. కాని మణిపూర్‌పై చర్చకు పట్టుబట్టి విపక్షాలు నినాదాలు చేయడంతో సభలో తీవ్ర గందరగోళం చోటుచేసుకుంది. ఈ క్రమంలో స్పీకర్ ఓంబిర్లా సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. లోక్‌సభతో పోల్చితే రాజ్యసభ ఒకింత ప్రశాంతంగా ఉన్నా అక్కడ కూడా చర్చకు సంబంధించి నియమాల విషయంలో గందరగోళం చోటుచేసుకుంది. రాజ్యసభ నిబంధన 267 కింద చర్చను తొలుత చేపట్టాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అయితే ముందుగానే స్వల్పకాలిక చర్చకు తాను అనుమతించానని సభాధ్యక్షుడు జగదీప్ ధన్కడ్ స్పష్టం చేయడంతో విపక్షాలు నినాదాలు చేశాయి. ఈ క్రమంలో సభాధ్యక్షుడు మధ్యాహ్నం 12 గంటల వరకు సభ వాయిదా వేశారు.

మేము భారతీయులం

న్యూఢిల్లీ, జూలై 25 : విపక్ష కూటమి ఇండియాపై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఈస్ట్ ఇండియా కంపెనీ, ఇండియన్ ముజాహిదీన్ పేర్లతో తమ కూటమిని పోల్చడంపై మండిపడ్డారు. 'మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను మా కూటమి నియంత్రిస్తుంది. బాధిత మహిళల, చిన్నారుల కన్నీళ్లను తుడవగలుగుతుంది. ప్రజలందరికీ ప్రేమను పంచుతుంది. మణిపూర్‌లో తిరిగి శాంతిని నెలకొల్పుతుంది. మేము భారతీయులం. ప్రధాని మోదీ మీకు ఎలాంటి సహాయం కావాలన్నా మమ్మల్ని పిలవండి' అని ట్విటర్ వేదికగా తెలిపారు. పార్లమెంట్లో మణిపూర్ అంశంపై ప్రధాని మోదీ ఎందుకు మాట్లాడడం లేదని ప్రతిపక్ష ఎంపీలు నిరసన చేపట్టారు. దీంతో పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నందున ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష్యం లేకుండా ముందుకెళ్లే విపక్షాలను ఇంత వరకు చూడలేదని మంగళవారం నిర్వహించిన భాజపా పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన వ్యాఖ్యానించారు. 'విపక్షాలు అధికారంలోకి రావాలనుకోవడం లేదు. ఎప్పటికీ విపక్షంలోనే ఉండాలని అవి నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది. పేరులో ఇండియా ఉంటే సరిపోదు. వారు దేశ ప్రజలను తప్పుదోవపట్టించేందుకు ఆ పదాన్ని ఉపయోగించారు. ఈస్ట్ ఇండియా కంపెనీ, ఇండియన్ ముజాహిదీన్.. వంటి వాటి పేర్లలో కూడా ఇండియా ఉంది'' అంటూ విపక్షాలను ఉద్దేశించి ప్రధాని తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. మణిపూర్ అంశంపై చర్చలకు ప్రభుత్వం సిద్ధమని.. హోం మంత్రి అమిత్ షా మాట్లాడతారని ప్రకటించినా.. విపక్ష ఎంపీలు మాత్రం నిరసన కొనసాగిస్తున్నారు.

పార్లమెంట్‌లో మణిపూర్ కల్లోలం

న్యూఢిల్లీ, జూలై 25 : ఈ వర్షాకాల సమావేశాల్లో పార్లమెంట్ కార్యకలాపాలకు మణిపుర్ అల్లర్ల అంశం తీవ్ర అంతరాయం కలిగిస్తోంది. మంగళవారం కూడా మళ్లీ మణిపూర్ అంశమే మార్మోగింది. లోక్‌సభలో విపక్షాలు ఉదయం ప్రశ్నోత్తరాలను అడ్డుకుని.. మణిపూర్ హింసాకాండపై చర్చించాలని డిమాండ్ చేశాయి. కానీ స్పీకర్ ఓం బిర్లా ఆ వాయిదా తీర్మానాలను కొట్టిపారేశారు. ప్రశ్నోత్తరాలను నిర్వహించేందుకు ఆయన సుముఖత వ్యక్తం చేశారు. అయితే ప్రశ్నోత్తరాలను విపక్ష సభ్యుల తమ నినాదాలతో అడ్డుకున్నారు. ఆందోళనలతో సమస్యలు పరిష్కారం కావని స్పీకర్ బిర్లా అన్నారు. సభ హుందాతనాన్ని కాపాడాలని ఆయన సభ్యుల్ని కోరారు. కానీ విపక్ష సభ్యులు నినాదాలను వెనక్కి తగ్గించలేదు. ప్రశ్నోత్తరాలను అడ్డుకోవడంతో ఆయన సభను మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేశారు. మణిపూర్ అంశంపై చర్చ చేపట్టాలని మంగళవారం బీఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఎంపీ నామా నాగేశ్వర్‌రావు వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పడంతో పాటు సాధారణ పరిస్థితులు ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ కోరింది. మణిపూర్ ఘటనలపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. మణిపూర్ అంశం, ఆప్ ఎంపీ సంజయ్ సింగ్‌పై సస్పెన్షన్ వేటుతో రాజ్యసభ కార్యకలాపాలు సజావుగా సాగలేదు. దాంతో ఛైర్మన్ జగదీప్ ధనఖడ్ ఎగువ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదావేశారు. ఇదిలా ఉంటే.. ప్రధాని ప్రకటన చేయాలంటూ పట్టుపడుతున్న విపక్ష ఎంపీలు దానిపై వెనక్కి తగ్గుతాయని ప్రభుత్వం భావించడం లేదు. దాంతో ప్రభుత్వం ఇక బిల్లుల్ని ప్రవేశపెట్టడంపై దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, మణిపుర్ అంశంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు విపక్షాలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మోదీ సర్కారుపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఛాంబర్‌లో జరిగిన విపక్ష నేతల సమావేశంలో నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి.

మణిపూర్ అంశంపై చర్చకు పట్టుబట్టి రాజ్యసభ నుంచి సస్పెండ్ అయిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్‌కు భారత రాష్ట్ర సమితి మద్దతు ప్రకటించింది. ఆయనకు మద్దతుగా పార్లమెంటు ఆవరణలో బీఆర్ఎస్ ఎంపీలు నామా నాగేశ్వర్‌రావు, సంతోష్ కుమార్, బడుగుల లింగయ్య యాదవ్, రజిత్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర ధర్నాకు దిగారు. ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎంపీ సంజయ్ సింగ్‌ను సస్పెండ్ చేయడాన్ని నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. సస్పెన్షన్‌ను తక్షణమే ఎత్తి వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది అప్రజాస్వామికమని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో విపక్ష ఎంపీలు సోమవారం రాత్రి పార్లమెంట్ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహం ముందు నిరసన కొనసాగించారు. మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండపై ప్రధాని మోడీ సమగ్ర ప్రకటన చేయాలంటూ ప్రతిపక్ష కూటమి 'ఇండియా' పార్లమెంట్ ఆవరణలో రాత్రంతా ఆందోళన చేపట్టింది. 'మణిపూర్ కోసం భారత్' 'భారత్ డిమాండ్ మణిపూర్' ప్లకార్డులు, బ్యానర్లను ప్రదర్శిస్తూ నిరసన కొనసాగించారు. ఆప్, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ సహా ఇండియా కూటమిలోని ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఈ ఆందోళనలో పాల్గొన్నారు.

త్వరలో 22 కమిటీలు!

హైదరాబాద్, జూలై 24 (మనం న్యూస్): కొన్నాళ్లుగా పార్టీ అంతర్గత కలహాలతో సతమైన తెలంగాణ కమలం పార్టీలో మళ్లీ జోష్ నింపేందుకు అగ్ర నాయకులు సమయాత్తమయ్యారు. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బీజేపీ హైకమాండ్ పావులు కదుపుతోంది. రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ చేసిన పోరాపాట్లను సరిదిద్దుకుని.. ఎన్నికలకు వెళ్లాలని కమలనాథులు భావిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గంలో, జిల్లా కమిటీల్లో ఎలాంటి మార్పులు చేయవద్దని పార్టీ రాష్ట్ర సారథి కిషన్ రెడ్డికి పార్టీ హైకమాండ్ సూచించింది. ఎన్నికలను ఎదుర్కొనేందుకు అవసరమైన కమిటీలు వేయాలని నేతలు భావిస్తున్నారు. ప్రచార కమిటీ, మ్యానిఫేస్టో కమిటీ, సోషల్ మీడియా కమిటీ, ప్రచార సభల కమిటీ ఇలా 22 కమిటీలను త్వరలోనే ప్రకటించనున్నారు. పోటీ ఎక్కువగా లేని నియోజకవర్గాల్లో ఎన్నికల పనులు ప్రారంభించుకోవాలని ఇప్పటికే సంకేతాలిచ్చారు.

అమిత్ షా ఫోకస్ చేసే అంశాలివే..

ఈ నెల 29న ఖమ్మంలో అమిత్ షాతో భారీ బహిరంగసభకు ముందుగా ప్లాన్ చేసుకున్నారు. భారీ వర్షాల కారణంగా ఖమ్మం సభను వాయిదా వేశారు. అందుకు బదులుగా హైదరాబాద్‌లో అమిత్ షా సామాజిక వర్గాల ప్రముఖులతో భేటీ కానున్నారు. పార్టీ ముఖ్య నేతలతో సమావేశం కానున్నారు. ఇటీవల బీజేపీ నేతలు తమ మధ్య ఉన్న లుకలుకలు బయటపెట్టుకోవడం పార్టీకి ఇబ్బందికరంగా మారాయి. పార్టీని లైన్‌లో పెట్టడమే ప్రధాన లక్ష్యంగా అమిత్ షా హైదరాబాద్ రానున్నారని సమాచారం. తెలంగాణలో బీఆర్ఎస్ ను ఢీకొట్టడానికి అవసరమైన వనరులు ఏంటీ ? హైకమాండ్ నుంచి ఎలాంటి సహకారం అవసరం? ఎంత వరకు పార్టీ అధిష్టానం సహాయం చేయగలదు? ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు ఎలా ఉండాలి ? ఇలాంటి అంశాలపై అమిత్ షా క్లారిటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ భేటీ కావడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో పార్టీ పరిస్థితులపై అమిత్ షాతో సోమవారం చర్చించిన బండి సంజయ్ కు హైకమాండ్ నుంచి మంచి భరోసానే లభించినట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తానికి అమిత్ షా పర్యటనతో తెలంగాణ బీజేపీలో లుకలుకలు ఏ మేరకు సర్దుకుంటాయో చూడాలి!

పట్నం మౌనం వీడేనా?

బిఆర్ఎస్ వీడేందుకు సిద్ధమయిన మహేందర్ రెడ్డి

హస్తం గూటికి వెళ్లేందుకు ప్లాన్ రెడీ

స్థానిక ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

కాంగ్రెస్ నుంచిడి బిఆర్ఎస్

కాంగ్రెస్ పెద్దలు కుడా పట్నం

ఫ్యామిలి కోసం ప్రయత్నాలు

హైదరాబాద్, జూలై 25 (మనం న్యూస్): తాండూర్ మాజీ ఎమ్మెల్యే పట్నం మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ వీడేందుకు సిద్ధమయినట్టు సమాచారం. బిఆర్ఎస్ నుంచి టిక్కెట్ రాకుంటే ఇక పార్టీకి రాజీనామా చేసి హస్తం గూటికి వెళ్లేందుకు ప్లాన్ రెడీ చేసుకున్నారని ప్రచారం జరుగుతోంది. చివరి ప్రయత్నాలుగా గులాబీ బాస్ దగ్గర లాబీయింగ్ చేస్తూనే అటు కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తే ఎలా ఉంటుందనే దానిపై సొంతగా ఇంటర్నల్ సర్వే కూడా చేయిస్తున్నట్టు తెలుస్తోంది. స్థానిక ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కాంగ్రెస్ నుంచిడి బిఆర్ఎస్‌కు వచ్చారు. కాబట్టి అటు కాంగ్రెస్ పెద్దలు కుడా పట్నం ఫ్యామిలి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. తాండూర్ ఎమ్మెల్య గా పట్నం మహేందర్ రెడ్డి.. చేవెళ్ల ఎంపీగా అయన భార్య సునీత మహేందర్ రెడ్డికి కాంగ్రెస్ అఫర్ ఇచ్చినట్టు సమాచారం. అయితే పట్నం తమ్ముడు నరేందర్ రెడ్డి కూడా బిఆర్ఎస్ నుంచి కొడంగల్ ఎమ్మెల్యేగా ఉన్నారు. కానీ ఆయన అన్నతో పాటుగా కాంగ్రెస్ పార్టీకి వెళ్లేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదంట. అయితే పట్నం మహేందర్ రెడ్డి మాత్రం టిక్కెట్ దక్కకుంటే పార్టీ మారడం ఖాయమనేది తాజా ప్రచారం. బిఆర్ఎస్ పెద్దలు తాండూర్‌పై ఏది తేల్చలేక పోవడం అటు పట్నంకు ఇబ్బందిగా మారుతుందట. గులాబీ బాస్ ఇలానే సాగదీస్తే శ్రవణంలో ఒక మంచి రోజు చూసుకొని కాంగ్రెస్ గూటికి వెళ్లడం పక్కాగా కనిపిస్తుంది.

కూలిన లిఫ్ట్

సూర్యాపేట, జూలై 25 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మేళ్లచెరువు మైమ్ సిమెంట్ కంపెనీలో నూతనంగా బిల్డింగ్ నిర్మిస్తున్న క్రమంలో లిఫ్ట్ కూలింది. ఈ ప్రమాదంలో ఐదుగురు కాంట్రాక్టు కార్మికులు దుర్మరణం చెందారు. అలాగే పలువురికి తీవ్ర గాయాలు అయినట్లు తెలుస్తుంది. మైమ్ సిమెంట్ ఫ్యాక్టరీలో నూతనంగా నిర్మిస్తున్న యూనిట్-4 వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకోగా.. కాంక్రీట్ వర్క్ జరుగుతుండగా ఒక్కసారిగా లిఫ్ట్ కూలినట్లు సమాచారం. లిఫ్ట్ ఎత్తులో ఉండడంతో కార్మికులు ఒక్కసారిగా కిందకు పడిపోయారు. దీనితో ఐదుగురు అక్కడికక్కడే మతి చెందగా..మరికొంతమంది గాయపడ్డారు. వీరంతా ఉత్తరప్రదేశ్, బీహార్ కు చెందిన కార్మికులుగా తెలుస్తుంది. బ్రతుకుదెరువు కోసం ఇక్కడికి పని కోసం రాగా ప్రమాదంతో ప్రాణాలు పోయాయి. ఈ ఘటనలో మతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం వుంది. ప్రాణాలు కోల్పోయిన కార్మికులు లిఫ్ట్ లోనే ఇరుక్కోగా మిగతా కార్మికులు వారి మతదేహాలను బయటకు తీస్తున్నారు. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియాల్సి ఉంది. లిఫ్ట్ కు సంబంధించిన కనెక్షన్ వైర్ తెగి ప్రమాదం జరిగిందా? లేక ఓవర్ వెయిట్ వల్ల ప్రమాదం జరిగిందా? అనేది ప్రస్తుతానికి సస్పెన్స్ గా మారింది.

కేసీఆర్ ఉపన్యాసాలలో అన్నీ అబద్ధాలే

(మొదటిపేజీ తరువాయి)

అయిన గెస్ట్ లెక్చరర్స్‌ని ముషీరాబాద్ పీఎస్‌లో పరామర్శించిన ఈటల.. ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. తక్షణమే వారిని విడిచి పెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈటల మాట్లాడారు. 'రాష్ట్రంలో పదేళ్ల నుంచి గెస్ట్ లెక్చరర్స్‌గా పని చేస్తున్న తమను రెన్యువల్ చేయాలని వారు హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టు తీర్పును కూడా సీఎం పట్టించుకోవడం లేదు. సెలవులు వస్తే వారికి జీతాలు రావు. వారికి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు పన్నెండు నెలల జీతాలు ఇవ్వాలి' అని ఈటల డిమాండ్ చేశారు. అయన ఇంకా మాట్లాడుతే.. 'కేసీఆర్‌ను ప్రశ్నించినా.. అడ్డుకున్నా సహించరు. కేసీఆర్ భూముల మీద కన్నేశారు. వీఆర్ఏలు సమ్మె చేస్తే ఉక్కు పాదం మోపారు. ఇప్పుడు వీఆర్ఏ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ప్రొబేషన్ పీరియడ్ మూడేళ్లు పెట్టిన కేసీఆర్.. మరో సంవత్సరం పెంచి నాలుగేళ్లు చేయడం దుర్మార్గం. ఇప్పటికీ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్య పరిష్కారం కాలేదు' అని ఈటల మండిపడ్డారు.

ఇక జాబిల్లే తరువాయి..

బెంగళూరు, జూలై 25 : జాబిల్లిపై పరిశోధనలకుగానూ ప్రయో గించిన 'చంద్రయాన్-3' వ్యోమనౌక తన లక్ష్యం దిశగా మరో అ డుగు ముందుకేసింది. ఇప్పటివరకు నాలుగో కక్ష్యలో భూమిచుట్టూ తిరిగిన ఈ వ్యోమనౌకకు సంబంధించిన అయిదో కక్ష్య పెంపును భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మంగళవారం విజయవంతంగా నిర్వహించింది. బెంగళూరులోని 'ఇస్రో టెలీమెట్రీ, ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్వర్క్' నుంచి ఈ విన్యాసాన్ని చేపట్టింది. దీంతో చంద్రయాన్ ఇప్పుడు 127609 కి.మీ, 236 కి.మీ దూరంలోని కక్ష్యలోకి చేరుకునే అవకాశం ఉందని ఇస్రో తెలిపింది. ఇదిలా ఉండగా.. భూమి చుట్టూ చక్కర్లు కొట్టే విషయంలో చంద్రయాన్-3 కి సంబంధించి ఇది చివరి కక్ష్య. దీని తర్వాత వ్యోమనౌక చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశిస్తుంది. ఈ విన్యాసాన్ని ఆగస్టు 1న చేపట్టనున్నట్లు ఇస్రో తెలిపింది. జులై 14న ఈ వ్యోమనౌకను ఎల్వీఎం3-ఎం4 రాకెట్ ద్వారా విజయవంతంగా భూకక్ష్యలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. మరుసటిరోజు తొలిసారిగా దీని కక్ష్యను పెంచారు. ఇప్పటివరకు దశలవారీగా అయిదుసార్లు పెంచి.. చంద్రయాన్-3ని జాబిల్లికి చేరువచేస్తున్నారు. అయిదో భూకక్ష్య పూర్తయిన అనంతరం ఈ వ్యోమనౌక చంద్రుడి కక్ష్యలోకి వెళ్తుంది. అంతా సజావుగా సాగితే ఆగస్టు 23న సాయంత్రం చంద్రుడిపై ల్యాండర్ అడుగుపెడుతుంది.

ఐఆర్‌సీటీసీ సర్వర్ డౌన్

న్యూఢిల్లీ, జూలై 25 : ఐఆర్సీటీసీ టికెట్ బుకింగ్ సర్వీసులు దాదాపు నాలుగు గంటల విరామం అనంతరం అందుబాటులోకి వచ్చాయి. టికెట్ బుకింగ్ సర్వీసుల్ని పునరుద్ధరించినట్లు ఐర్సీటీసీ ట్విటర్ ద్వారా వెల్లడించింది. ఇప్పుడు ఐఆర్సీటీసీ యాప్ (రైల్ కనెక్ట్), ఐఆర్సీటీసీ వెబ్‌సైట్ యథాతథంగా పనిచేస్తున్నాయని తెలిపింది. జరిగిన అంతరాయానికి చింతిస్తున్నామంటూ విచారం వ్యక్తంచేసింది. ఐఆర్సీటీసీలో ఈ ఉదయం సాంకేతిక సమస్య ఏర్పడిన సంగతి తెలిసిందే. దీంతో టికెట్ బుకింగ్ సేవలకు అంతరాయం ఏర్పడింది. ఈ విషయాన్ని ఐఆర్సీటీసీ ట్విటర్ ద్వారా వెల్లడించింది. ప్రస్తుతానికి తమ వెబ్‌సైట్, యాప్లో టికెట్ బుకింగ్ సేవలు అందుబాటులో లేవని, సమస్యను పరిష్కరించేందుకు తమ సీఆర్ఐఎస్ సాంకేతిక బృందం ప్రయత్నిస్తోందని తెలిపింది. అప్పటి వరకు ప్రత్యామ్నాయ మార్గాలైన అమెజాన్, మేక్మైట్రిప్ వంటి బీ2సీ వేదికల ద్వారా ప్రయాణికులు టికెట్లు బుక్ చేసుకోవచ్చని తెలిపింది. సరిగ్గా తత్కాల్ టికెట్ బుకింగ్ సమయంలో అంతరాయం ఏర్పడడంతో చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు హైకోర్టులో చుక్కెదురు

హైదరాబాద్, జూలై 25 (మనం

జలకళను సంతరించుకున్న చెరువులు

- నాగుల చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి, జూలై, 25, మనం న్యూస్ : సీఎం కేసీఆర్ చెరువుల్లో, కుంటల్లో నీటి నిల్వల కోసం చేపట్టిన మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా నేడు చెరువులన్నీ జలకళను సంతరించుకున్నాయని ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ అన్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు కల్లెపల్లి గ్రామంలో మత్తడి దుంకుతున్న నాగుల చెరువును ఆయన మంగళవారం పరిశీలించి మత్స్యకారులతో మాట్లాడి వారితో కలిసి వల వేసి చేపలు పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని కులాలు, అన్ని వర్గాల అభ్యున్నతికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నారన్నారు. చెరువుల్లో నీటి నిల్వలు నిలిచేలా చేయడమే కాకుండా మత్స్యకార వృత్తిపై ఆధారపడిన వారి కోసం ప్రభుత్వమే ఉచితంగా చేపపిల్లలు విడుదల చేసి మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు.

వంతులవారీగా పని చేసే విఆర్ఏలను అలాగే ఉంచాలి

- జిఓ నెం. 81 వెంటనే రద్దు చేయాలి
- తహసీల్దార్‌కు వంతులవారీ విఆర్ఏల వినతి

మిరుదొడ్డి, జూలై 25, మనం న్యూస్ః వంతుల వారీగా పనిచేస్తున్న విఆర్ఏలను అదేవిధంగా ఉంచాలని మిరుదొడ్డి మండల వంతులవారీ విఆర్ఏలు నర్సింలు, నాగరాజు, ప్రశాంత్ అన్నారు. మంగళవారం మిరుదొడ్డి మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల వంతులవారీ విఆర్ఏలు జిఓ నెం. 81 వెంటనే రద్దు చేయాలని కోరుతూ తహసీల్దార్ ఉదయశ్రీకి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పట్టాదారులకు పట్టాఇస్తే వాటాదారుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఒక తండ్రికి పుట్టిన నలుగురు కొడుకులలో ఒకరికి మాత్రమే కడుపు నింపితే మిగిలిన ముగ్గురు కొడుకుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇన్ని సంవత్సరాలుగా కలిసిమెలిసి ఉన్న మా మధ్య చిచ్చు పెట్టే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. విఆర్ఏలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరారు. 81 జిఓను రద్దు చేయకపోతే వంతులవారీ విఆర్ఏల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి మండల వంతులవారీ విఆర్ఏలు నర్సింలు, ఎల్లం, సోగల్, శివయ్యతోపాటు తదితరులు ఉన్నారు.

తొగుట ఏపిఓపై చర్యలు తీసుకోవాలి

- అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మండల సర్పంచ్‌లు

తొగుట, జూలై 25, మనం న్యూస్: ఎన్ఆర్ఈజిఎస్ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తొగుట మండల ఏపిఓ కిషన్‌పై చర్యలు తీసుకోవాలని మండల పరిధిలోని పదిమంది సర్పంచ్‌లు సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్‌కు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ లపై ఎంపిడిఓకు చెడుగా సమాచారం ఇస్తున్నారని, ఎన్ఆర్ఈజిఎస్ పనులపై సర్పంచ్‌లకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని, పల్లెప్రకృతి వనం, క్రీడా ప్రాంగణాల విషయంలో బిల్లులు రాక సర్పంచ్‌లు బాధలో ఉంటే సర్ది చెప్పాల్సిందిపోయి ప్రభుత్వంపై వ్యంగ్యంగా మాట్లాడడం ఎంత వరకు సమంజసమన్నారు. గత పదేళ్లుగా ఇక్కడే కొనసాగుతున్న సీనియర్ అధికారినని, తననెవరూ ఏమీ అనరనే ధీమాతో ప్రజాప్రతినిధులని కూడా చూడకుండా అసభ్యకరంగా, అవమానకరంగా మాట్లాడుతున్నారన్నారు. సంపదవనం మొక్కలు సరిగా నిర్వహించడం లేదని, ఈనెల 20న డిఆర్‌డిఓకు చందాపూర్ సర్పంచ్ తండ్రి నారాయణ ఫిర్యాదు చేయగా దాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారుల ముందు అసభ్యంగా తిట్టారని వారు వాపోయారు. అధికారులు స్పందించి వెంటనే ఏపిఓ కిషన్‌పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో చందాపూర్, ఎల్లారెడ్డిపేట, తొగుట, వెంకట్రావుపేట, ఎల్. బంజేరుపల్లి, లింగంపేట, గుడికందుల, గణపురం, కాన్గల్, లింగాపూర్ సర్పంచ్‌లు బొడ్డు నర్సింలు, సిరినేని గోవర్ధన్‌రెడ్డి , పాగల కొండల్‌రెడ్డి, పాత్కుల లీలాదేవి, మంగ రేణుక, గంగినవల్ల మల్లయ్య, కుంబాల వెంకటవ్వ, ప్రేమల చంద్రారెడ్డి, బిక్కనూరు రజిత శ్రీశైలంలు ఉన్నారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం... ప్రమాదకరంగా గుంతలు

- నిలిచిపోయిన మన ఊరు మన బడి పనులతో విద్యార్థుల ఇబ్బందులు
- తక్షణమే పూర్తి చేయాలంటున్న ఉప సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి

తొగుట, జూలై 25, మనం న్యూస్ః ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యంతో పాఠశాలల్లోని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తొగుట మండలం గుడికందుల గ్రామ ఉప సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయురాలు అంజలిలు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడికందుల గ్రామంలో మన ఊరు మన బడి పథకం కింద రూ. 18 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులు మంజూరయ్యాయి. కాగా పనులు ప్రారంభించి వాటిని మధ్యలోనే నిలిపివేయడంతో పాఠశాల ప్రాంగణంలో డైనింగ్ హాల్, వంటగది నిర్మాణం కోసం తీసిన గుంతల్లో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు భారీగా నీరు చేరడంతో విద్యార్థులు ప్రమాదవశాత్తు అదుపుతప్పి పిల్లర్ల కోసం తీసిన గోతుల్లో పడితే వారి ప్రాణాలకే ప్రమాదం సంభవిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. మంజరైన నిధులలో ఇప్పటికే రూ. 4 లక్షల 70 వేలు విడుదలయ్యాయని, పనులు మాత్రం జరగడం లేదని ఆరోపించారు. సంబంధిత విషయమై పిఆర్ఏఈ రామకృష్ణారెడ్డిని అడగగా పనులు జరిగిన వరకు బిల్లులు మంజూరు చేశామని, పెండింగ్ పనుల జాప్యంపై విద్యాశాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. 0

ప్రజల శ్రేయస్సు కోసమే సంక్షేమ పథకాలు

- లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ
- ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్

బెజ్జంకి, జూలై, 25, మనం న్యూస్: పేద ప్రజల సంక్షేమం కోసం శ్రేయస్సు కోసమే వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ అన్నారు. మంగళవారం రోజున బెజ్జంకి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కేసీఆర్ కిట్‌లు, ఆడపిల్ల జన్మిస్తే రూ.13 వేలు, మగ పిల్లాడు జన్మిస్తే రూ.12 వేలు నగదు ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంక్షేమానికి ఆసరా పింఛన్, వికలాంగుల పింఛన్, రైతుబంధు, రైతుబీమా, వితంతు పింఛన్‌తోపాటు వివిధ పథకాల పేరిట ప్రభుత్వ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా నెంబర్‌వన్ స్థానంలో నిలిపేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటూనే నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. అనంతరం గుగ్గిళ్ల గ్రామానికి చెందిన ఏఎంసి డైరెక్టర్ చెప్యాల సంతోష్ తండ్రి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మల లక్ష్మణ్, జెడ్పిటిసి కవిత తిరుపతి, ఎస్ఎంసి ఛైర్మన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా మార్చాలి

- రెవెన్యూ డివిజన్ జేఏసి నాయకుల డిమాండ్

చేర్యాల, జూలై, 25, మనం న్యూస్: చేర్యాల పట్టణాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష జేఏసి రెవెన్యూ డివిజన్ మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో లద్నూరు గ్రామంలో జేఏసి సమావేశాన్ని రామడుగు బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఏసి డివిజన్ నాయకులు పాల్గొని మాటాడుతూ చేర్యాల ప్రాంతం దశాబ్దాల తరబడి ఉమ్మడి జిల్లాలో భౌగోళిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, వ్యాపార వాణిజ్య బంధాలను పెనవేసుకొని సహజ శక్తితో తాలూకా కేంద్రంగా, అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఉంటూ తెలంగాణ రైతాంగ సాయుద పోరాటంలో గణనీయమైన పాత్ర పోషించిందన్నారు. మద్దూరు ప్రజలు రెవెన్యూ కార్యాలయానికి వెళ్లాలంటే హుస్నాబాద్‌కు 45 కి.మీ. ల ప్రయాణం చేయాల్సి వస్తుందని, దీంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. అనంతరం గ్రామ జేఏసి కమిటీని ఎన్నుకున్నారు. ఛైర్మన్‌గా పూల శరత్‌బాబు, వైస్ ఛైర్మన్‌గా మచ్చ ఉపేందర్, జీడి కంటి కుమార్, ప్రధాన కార్యదర్శిగా బొంగోని బాలు, కమిటీ సభ్యులుగా కొలుపుల శ్రీను, కొండూరు స్వామి, పాకాల రాములు, మల్లారపు ఉపేందర్, మానేపల్లి సుభాని, చీర మహేందర్, కొమ్ము భాస్కర్‌లతోపాటు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జేఏసి మండల నాయకులు రాపాక బుచ్చిరెడ్డి, జీడికంటి సురేష్ పాల్గొన్నారు.

వారం రోజుల్లో సంపదవనంలో మొక్కలు నాటాలి

- సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్

తొగుట, జూలై 25, మనం న్యూస్ః తెలంగాణ సంపద వనరుల అభివృద్ధిలో భాగంగా పది ఎకరాల విస్తీర్ణంలో దాదాపు ఏడు వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని వారం రోజుల్లో పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ అధికారులకు సూచించారు. తొగుట మండలం మల్లన్న సాగర్ కట్టకింద ఉన్న వేములఘాట్ శివారులో చందాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ సంపద వనరులను ఏర్పాటు చేయడానికి ఉన్న పది ఎకరాల భూమిలో మొక్కలు నాటే విధానాన్ని మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు కేవలం 1300 మొక్కలు మాత్రమే నాటినందున మిగతా మొక్కలు నాటడానికి కావాల్సిన స్థలం ఉన్నందున పది ఎకరాల స్థలంలో ఏడు వేల మొక్కలు నాటే లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని సూచించారు. గత జూన్ 19 నాటికే లక్ష్యాన్ని పూర్తి చేయాల్సి ఉండగా ఆలస్యం ఎందుకైందని అధికారులను ఆమె ప్రశ్నించారు. మొక్కలు నాటే ప్రాంతంలో పిచ్చిమొక్కలు, గడ్డి మొక్కలు వంటి వాటిని చదును చేసిన అనంతరం కందకాలు తీసి మొక్కలు నాటాలన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి.డి. చంద్రమోహన్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీధర్, పిఆర్ఏఈ రామకృష్ణారెడ్డి, ఇరిగేషన్ ఏఈ మంజుల, సర్పంచ్ బొడ్డు నర్సింలు, ఏపిఓ కిషన్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఆధైర్యపడకండి... అండగా నేనున్నా

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్
- నీట మునిగిన కాలనీల్లో ఎమ్మెల్యే పర్యటన

గోదావరిఖని,జులై 25, (మనం న్యూస్): ప్రజలేవ్వరు ఆధైర్య పడవద్దని అండగా తామున్నామని... ఆపదలో ఉన్నవారికి అన్ని తామై అదుకుంటామని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రజలకు భరోసా కల్పించారు.గత నాలుగు రోజులగా కురుస్తున్న వర్షాల కారణంగా మంగళవారం రామగుండం జెన్ కో యాష్ ప్లాంట్ కట్ట తెగడంతో సమీప కాలనీలైన సుభాష్ నగర్,మొయిన్ నగర్ లోని ఇండ్లలోకి నీరు చేరుకున్నాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చందర్ నీట మునిగిన ఇండ్లను పరిశీలించారు. వెంటనే మున్సిపల్ సిబ్బందిని,రెవెన్యూ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఇబ్బందుల్లో ఉన్న కాలనీ ప్రజలకు ఎలాంటి భయం వద్దని ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం జెన్‌కో ప్లాంట్ వారు యాష్ కట్టను సరిగా నిర్మించకపోవడం మూలంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కట్ట తెగిపోయి ఇండ్ల లోకి నీరు రావడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా యాష్ కట్ట తెగకుండా పకడ్బందీగా నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇండ్లలోకి నీరు వచ్చిన వారికి తక్షణ సాయంగా పది కిలోల బియ్యం అందించారు. అలాగే మద్యాహ్నం, సాయంత్రం భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నీట మునిగి పూర్తిగా దెబ్బతిన్న ఇండ్ల దారులకు గృహాలక్ష్మి పథకం కింద మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. ఎమ్మెల్యే వెంట రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి

- మండల స్పెషల్ ఆఫీసర్ సాయినాథ్

రామగిరి,జూలై 25 మనం న్యూస్ : సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగిరి మండల స్పెషల్ ఆఫీసర్,పెద్దపల్లి జిల్లా మైనింగ్ ఏడీ రావు రి సాయినాథ్ అన్నారు. మంగళవారం రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఎంపిడిఓ ఇనుముల రమేష్,ఎంపిఓ కాటం భాస్కర్‌తో కలిసి పరిశీలించారు. వర్షాల మూలంగా డెంగ్యూ, మలేరియా ఇతర వ్యాధులు ప్రబలుతయన్నారు. ముఖ్యంగా ఇంటి చుట్టూ మీరు నిల్వ ఉండకుండా చూడాలని కోరారు. ఖాళీ డబ్బాలు, కుండలలో నీరు నిలువ ఉండకుండా చూడాలని కోరారు. కూలర్లలో నీటిని బయటకు పారవేయాలని సూచించారు. కాసి వడపోసిన నీరు త్రాగాలన్నారు. రోడ్లమీద ఈగలు, దోమలు వాలిన ఆహారం తీసుకోవద్దని కోరారు.పలు గృహాలను తనిఖీ చేసి డబ్బాలలో నీరు నిలువ ఉండగా పారబోసారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పెండ్లి రయ్య, ఎంటొహెచ్ పి కర్రావుల నవ్య, ఏఎన్ఎం మన్నాల రాణి,ఆశ వర్కర్లు మెడ స్వరూప, పంజా శాంత, అంగూరి విజయలక్ష్మీ,గడ్డం సునీతలు పాల్గొన్నారు.

వాగు దాటేది ఎట్లా.. కష్టాలు తీరేది ఎన్నడు..?

శంకరపట్నం, జులై 25, (మనం న్యూస్)శంకరపట్నం మండలంలోని అర్కన్ల వాగు గత నాలుగు రోజుల కురుస్తున్న భారీ వర్షాలతో పొంగి పొర్లడంతో అర్కండ్ల గ్రామస్తులు కన్నాపూర్ గ్రామస్తులు ఇబ్బందులు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపడితే ఇరు గ్రామాల ప్రజల ఇబ్బందులు తీరుతాయని ప్రజలు కోరు తున్నారు. ఆర్కండ్ల సర్పంచ్ చర్ల అనిత శ్రీనివాస్ ప్రభుత్వా నికి ఎన్నో వినితులు అందజేసిన స్పందన లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పాలకులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపడితే వారికి ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నారు. పాల కులు మారిన బ్రిడ్జి నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా ఉందని ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని నిర్మాణం చేపడితే ప్రజల ఇబ్బందులు తొలగి పోతాయని సర్పంచ్ చెర్ల అనిత శ్రీనివాస్ గ్రామ పాలకవర్గం గ్రామస్తులు వేడుకుంటున్నారు.

గాయత్రి విద్యానికేతన్‌లో విద్యార్థుల ఎగ్జిబిషన్

- విద్యార్థులను అభినందించిన గాయత్రి చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్

పెద్దపల్లి, జులై 25, (మనం ప్రతినిధి)నిత్య జీవితంలో మనం ఉపయోగించకుండా వ్యర్థంగా పడేసే వస్తువులతో ఇలా ఉపయోగకరంగా తయారుచేయడం అభినందనీయమనిగాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యానికేతన్‌కి చెందిన 8వ,9వ తరగతి విద్యార్థులు సాంఘీక శాస్త్ర ప్రాజెక్టులో భాగంగా పనికిరాని వస్తువులను ఉపయోగించి పనికి వచ్చే వస్తువులుగా తయారీ (బెస్ట్ ఫ్రమ్ బాటిల్స్)అట్ట ముక్కలతో తయారు చేసి పలు వస్తువులు తయారు చేయడం అందరినీ అబ్బురపరిచాయని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ కొనియాడారు. మంచి అలోచనచేసి పలు ఉపయోగకరమైన వస్తువులను తయారు చేసిన విద్యార్థీని, విద్యార్థులను, ప్రోత్సహించిన సోషల్ టీచర్ సునితను అభినందించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన పెన్ స్టాండ్స్, ఫ్లవర్ వాజ్‌లు, పేపర్ బ్యాగులు, అందరిని ఆకర్షించాయి. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, పిఇటీ నవీన్, విద్యార్థీనీ, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షాలు, వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అధికారులు అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి
- ముంపు ప్రాంతాల ప్రజలను ముందుగానే హెచ్చరించాలి
- లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- పునరావాస కేంద్రాలను సంసిద్ధం చేయాలి
- రెస్క్యూ టీమ్స్‌ని సిద్ధం చేసుకోవాలి
- వరద బాధితుల కోసం అన్ని జిల్లాల్లో టోల్ ఫ్రీ నంబర్లను పెట్టండి
- శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో వున్న ప్రజలను వెంటనే ఖాళీ చేయించండి
- ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో గల ఆరు జిల్లాల కలెక్టర్లతో, సిపి, ఎస్పీలతో టెలి కాన్ఫరెన్స్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దిశానిర్దేశం

వరంగల్, జులై 25, మనం బ్యూరో : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం రెడ్ అలెర్ట్ ప్రకటించిన తరుణంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో నమోదవుతున్న వర్షపాతం, వరదలు, లోతట్టు ప్రాంతాల జలమయం, వరద బాధితు లను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, అత్యవసర పరిస్థితుల్లో, రెస్క్యూ టీమ్స్, టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు తదితర అంశాలపై ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో గల ఆరు జిల్లాల కలెక్టర్లతో, సిపి, ఎస్పీ, ఇతర అధికారులతో రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల పరిస్థితిని, వాళ్ళు తీసుకున్న ముందు జాగ్రత్త చార్యలను ఆ జిల్లాల కలెక్టర్లు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో గల జిల్లాల్లో రెడ్ అలెర్ట్ వుందని ప్రజలకి ఏ సమస్య ఉన్నా అధికారులకు తెలియచేయాలని, ఏ సమయంలో ఏ సమస్య వచ్చినా వెంటనే అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అలాగే జిల్లా కలెక్టరేట్లలో టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో వున్న ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు లేదా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి అక్కడికి చేర్చాలని, అలాగే పునరావాస కేంద్రాల్లో వారికి భోజన సదుపాయం కల్పించాలని అధికారులను ఆదేశించారు. గత 2 రోజులుగా కురుస్తున్న వర్షాలపై ఆరా తీసిన మంత్రి, అధికారులు అందుబాటులో ఉండాలని చెప్పారు. ఇదే సందర్భంలో తాను కూడా సహాయక చర్యలలో పాల్గొంటున్నానని, ప్రజా ప్రతినిధులు, యువత కూడా అధికారులకు సహకరించాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన వరంగల్ పోలీస్ కమిషనర్

వరంగల్, జులై 25, మనం న్యూస్ : గత 3 రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నగరంలోని లోతట్టు ప్రాంతాలను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ పోలీస్ అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వరంగల్ హంటర్‌రోడ్‌లోని ఎన్‌టిఆర్, కాలనీ, సాయినగర్ కాలనీ, సంతోషమాత కాలనీ బందావన్ లలో పూర్తిగా వరద నీరు రావడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ స్థానిక పోలీస్ అధికారులతో కలిసి ట్రాక్టర్‌లో ప్రయాణించి ప్రస్తుత పరిస్థితులను పరిశీలించారు. కాలనీల్లో వరద నీరు చేరుకోవడంతో ఈ కాలనీల్లో నివాసం వుంటున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలను తరలింపు తీరుపై పోలీస్ కమిషనర్ వరంగల్ ఏసిపి బోనాల కిషన్, మట్టెవాడ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకుడు గందే నవీన్‌ను అడిగి తెలుసుకున్నారు.

ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన పోలీసులు

హంటర్ రోడ్డులోని ఎన్‌టిఆర్ కాలనీ, సాయినగర్ కాలనీ, సంతోషమాత కాలనీ బందావన్ లలో పెద్ద స్థాయిలో వరద నీరు చేరుకోవడంతో పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మట్టెవాడ పోలీసులు వరంగల్ ఏసిపి కిషన్, ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు, గ్రేటర్ వరంగల్ మన్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది సంయుక్తంగా కలిసి లోతట్టులోని ప్రాంతాల్లోని ప్రజలను బోట్లు ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

మణిపూర్‌ను రక్షించాలని ఐపిసి చర్చిలో ప్రార్థనలు

భీమారం, జులై 25, మనం న్యూస్ : భీమారంలోని ఐపిసి చర్చ్ లో మణిపూర్ రాష్ట్రాన్ని దేవుడు రక్షించాలని సంఘం ప్రెసిడెంట్ పాస్టర్ టిబి నగర్, సెక్రటరీ పెండ్యాల వీనస్ రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మణుగూరు ప్రభుత్వం పక్షపాతం లేకుండా అందర్నీ సమానంగా పాలించాలని, ప్రజలకు కనీస అవసరాలు తీర్చి ఇబ్బందులు పడుతున్న బాధితులకు సహాయం చేయాలని, నష్టపోయిన వాటికి రెట్టింపుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించి అల్లర్లు గొడవలు ఆపి వేసే విధంగా ప్రభుత్వా లు కషి చేయాలని ప్రార్థనలు జరిపినట్లు పేర్కొన్నారు. ఈ ప్రార్థనలో సంఘం కోశాధికారి సంగాల పాల్, జాయింట్ సెక్రెటరీ సంగాల క్రాంతి, ఉపాధ్యక్షులు మోసే, యాత్ సభ్యులు ఆరురి అభిషేక్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

బచ్చన్నపేట, జులై 25, మనం న్యూస్ : కేసీఆర్ పాలన దేశానికే రోల్ మోడల్ అని పోచన్నపేట లో సిసి రోడ్ పనులు ప్రారంభించిన జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పోచన్నపేట గ్రామంలో సుమారు నలభై రెండు లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను ప్రారంభించారు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదిరెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చెంద్రశేఖర్ రావు ప్రవేశ పెట్టి అన్ని వర్గాల వారికి వివిధ రూపంలో అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో అమలాయితున్నాయో చెప్పాలని ప్రతి పక్ష పార్టీలకు సవాలు విసిరారు. జనగామ నియోజకవర్గం రాష్ట్రం ఏర్పాటుకు పూర్వం వలసదారులు ఎక్కువై ఒక ఏడాది మాదిరిగా ఉండేదని నేడు కేసీఆర్ వచ్చిన వేళవిశేషం రాష్ట్రం ఎప్పుడు నిండు కుండల ఉందన్నారు. చట్టాలకు వ్యతిరేకంగా ఈ ప్రాంతానికి నీళ్లు మల్లించి సశ్యశ్యామలం చేసే అదష్టం నాకు దక్కింద న్నారు. కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం ప్రపంచ స్థాయిలో గుర్తుంచు కోగలుగుతామని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టి అధ్యక్షులు బొడిగం చెంద్రారెడ్డి, వైస్ ఎంపిపి కల్లూరి అనిల్ రెడ్డి, ఎంపిటిసి మామడి అరుణ ఐలయ్య, సర్పంచి గట్టు మంజుల మల్లేశం,

మాజి ఎంపిటిసి గూడ సిద్ధారెడ్డి, నాయకులు కాంసాని మహేందరెడ్డి, తుప్పతి భాస్కర్, జూకంటి కిష్టయ్య, చింతపండు బాలకిషన్, ఏలూరి భాస్కర్ రెడ్డి, పిఆర్ఏఈ శ్రీనివాస్, వార్డు మెంబర్లు మల్లేశం గ్రామస్తులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే అరూరి

వరంగల్, జులై 25, మనం ప్రతినిధి : లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అధికారులను ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ 14 వ డివిజన్ ఏనుమముల పరుధిలోని ఎస్ఆర్ నగర్లోని లోతట్టు ప్రాంతాలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే అరూరి రమేష్, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అప్రమత్తంగా ఉండి, ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షిస్తూ అప్రమతంగా ఉండాలని సూచించారు. ఎలాంటి సమస్య ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, డివిజన్ నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అత్యంత ప్రమాదకరంగా మారిన తాడిచెర్ల ఊర చెరువు

- ఏ క్షణమైనా చెరువుకు గండి పడే అవకాశం !
- తక్షణమే అధికారులు రక్షణ చర్యలు చేపట్టాలి
- ఎంపీపీ చింతలపల్లి మలహార్ రావు

మల్హార్, జులై 25, మనం న్యూస్ : గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మండల కేంద్రమైన తాడిచెర్ల ఊర చెరువులోకి అదనపు నీరు చేరడంతో ప్రమాదకరంగా మారిందని ఎంపీపీ చింతలపల్లి మలహార్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. చెరువును ఇరిగేషన్ డిఈ మధుసూదన్ రావు ఆయకట్టు రైతులతో కలిసి మంగళవారం ఎంపీపీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఏ క్షణంలోనైనా చెరువుకు గండి పడే అవకాశం ఉందని, దీంతో ఆయకట్టు రైతులు, గ్రామస్తులు బయాందోళనకు గురవుతున్నట్లుగా తెలిపారు. గతంలో ఉన్న తారు రోడ్డుతోపాటు

వరద నీరు వెళ్లే కల్వర్టులు తొలగించడంతో మానేరు వైపు వెళ్లే దాదాపు 500 ఎకరాలకు సరిపడా అదనపు నీటీని ఏఎమ్మార్ అధికారులు చెరువులోకి మల్లించడంతో ఈ ప్రమాదానికి దారి తీసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రంజిత్, వార్డు సభ్యుడు బండి స్వామి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

కాటారం - మేడారం రహదారి మూసివేత

కాటారం, జూలై 25, మనం న్యూస్:. కాటారం మండలంలోని పోతుల్వాయి గ్రామం వద్ద కల్వర్టు మంగళవారం ఉదతంగా ప్రవహిస్తుండగా కాటారం ప్రొహబిషన్ ఎస్సై ప్రసాద్, కానిస్టేబుల్స్ జంపన్న, వేణు కాటారం-మేడారం మధ్యనున్న పోతుల్వాయి వాగు మంగళవారం ఉదతంగా ప్రవహించడంతో ప్రజలు ప్రయాణిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంటకు కాటారం-మేడారం రహదారిని-మూసివేశారు. ఈ సందర్భంగా ప్రొఫెషన్ ఎస్ఐ ప్రసాద్ మాట్లాడుతూ మరో నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నందున, ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అత్యవసర సమయాలలో డయల్ 100 కు ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన దుద్దిల్ల శ్రీనుబాబు

కాటారం, జూలై 25, మనం న్యూస్ : కాటారం మండలంలోని ధర్మసాగర్, బోడపల్లి, ఒడిపిలవంచ గ్రామాలలో ఇటీవల మరణించిన మతుల కుటుంబాలను శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరులు, దుద్దిల్ల శ్రీనుబాబు మంగళవారం పరామర్శించారు. మతుల చిత్రపటాలకు పూలమాలవేసి, ప్రగాఢ సానుభూతిని తెలిపి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, వైస్ ఎంపీపీ చిర్ల తిరుమల తిరుపతి రెడ్డి, సర్పంచులు అంగజాల అశోక్ కుమార్, కోడి రవి కుమార్, మండల యాత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

20 రోజులకు చేరిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

లింగాల ఘనపురం, జులై 25, మనం న్యూస్ : తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారం రోజుకు 20 రోజులు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ చాలి చాలని జీతాలతో గ్రామంలో వెట్టి చాకిరీ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వంకు వ్యతిరేకంగా గ్రామపంచాయతీ కార్మికులు కండ్లు, మూతి మూసుకొని నిరసన వ్యక్తం చేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

- సర్పంచ్ ఆమెడపు కమలాకర్ రెడ్డి

నర్మె, జూలై 25, మనం న్యూస్ : మండల కేంద్రానికి చెందిన గడ్డం రామయ్య గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మతి చెందగా విషయాన్ని తెలుసుకున్న స్థానిక సర్పంచ్ ఆమెడపు కమలాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరచి మతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పేద కుటుంబంలో ఎవరు మరణించిన నా యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తీగుళ్ల అండాలు, భూపతి రెడ్డి, ఖాతా పవన్, కళ్యాణ్, అంబేద్కర్ యాత్ అధ్యక్షుడు పల్లె ప్రభుదాస్, నాయకులు గడ్డం సుధాకర్, పులి నరేష్, ఏనుగుల వేలంగిని, రాజు, గడ్డం మల్లయ్య, కొలపాక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే చేపట్టాలి

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ఎల్బీనగర్ జూలై 25, (మనం న్యూస్): మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం, సరూర్ నగర్ డివిజన్లో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులకు సూచించారు. సెక్రటేరియట్‌లోని మంత్రి చాంబర్లో డివిజన్‌ల నాయకులు, జిహెచ్ఎంసి అధికారులతో జరుగుతున్న అభివృద్ధి పనులను జరగబోయే అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షించారు. మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి కోసం మంజూరైన పనులు త్వరగా పూర్తి చేయాలి అన్నారు. మంజూరైన పనుల పట్ల అధికారులు అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదని ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని అన్నారు. కాంట్రాక్టర్లను సమన్వయం చేసుకొని పనులు వేగవంతంగా నడిచే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎల్బీ నగర్ జోనల్ కమిషనర్ పంకజ, జోనల్ సూపర్నెంట్ ఇంజనీర్ అశోక్ రెడ్డి జోనల్ సీపీ ప్రసాద్ రావు జోనల్ ఏసీపీ దేవేందర్ తహసిల్దార్ జ యశ్రీ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిలు అరవింద్ శర్మ, బేర బాల కి షన్,ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజకవర్గ మా జీ యూత్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, అంకిరెడ్డి, దయాకర్ రెడ్డి, న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, సాజీద్, కొంద్ర శ్రీనివాస్, శ్రీమన్నారాయణ పెం బర్తి శ్రీనివాస్, కంచర్ల శేఖర్ సుదర్శన్ ముదిరాజ్ తాటికొండ రాఘవేం దర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఖబర్దార్ రమేష్ మహరాజ్

- కాకమ్మ కథలు బంద్ చెయ్...
- మాజీ మంత్రి మహేందర్ రెడ్డిపై అనుచిత్త వాఖ్యలు చేయడం సరి కాదు
- బిఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకులు బిర్కట్ రఘు

తాండూరు జూలై 25 మనం న్యూస్; మాజీ మంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పై అనుచిత్త వాఖ్యలు చేయడం సరి కాదు కాంగ్రెస్ పిసిసి ఉపాధ్యక్షుడు రమేష్ మహారాజ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను రాష్ట్ర టిఆర్ఎస్ యువ నాయకులు బిర్కట్ రఘు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బీర్కట్ రఘు మీడియా కు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఉన్న రమేష్ మహారాజ్ మీడియా సమావేశంలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి పై క్రిమినల్ అంటూ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రమేష్ మహారాజ్ తాండూరుకు చేసింది ఏమి లేదని అన్నారు మహారాజుల కుటుంబానికి మచ్చ అని తీవ్రంగా మారాజ్ ను విమర్శించారు. గత ఎన్నికల్లో టిక్కెట్టు అమ్ముకొని పార్టీ కార్యకర్తలకు ప్రజలకు మోసం చేసిన ఘనత నీదని అన్నారు నీకు ఉన్న క్రిమినల్ మైండ్ తో నీ బేరాల కోసం పార్టీ టికెట్టును వేరే వాళ్లకు అమ్ముకున్న సంగతి తాండూరు ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. నీ మాయ మాటలు ఎవరు నమ్మరని నీ రాజకీయం ఏమిటో మీ కార్యకర్తలతో పాటు ప్రజలందరికీ తెలుసు అని హెచ్చరించారు. పెద్దల హోదాలో ఉండి మీరు మాట్లాడే ముందు ఆచితూచి మాట్లాడాలని అన్నారు. నూటికి వచ్చినట్లు మహేందర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రుణపడి ఉంటాం

- కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన
- బషీరాబాద్ మండల్ వీఆర్ఏలు

బషీరాబాద్ జూలై 25 మనం న్యూస్ అరకోరి వేతనలతో వీఆర్ఏ లుగా సుమారుగా ఎన్నో ఏండ్ల నుంచి తాత ముత్తాతల వారసత్వంతో వీఆర్ఏలుగా కొనసాగడం జరిగింది ఎన్నో ప్రభుత్వాలు వచ్చినాయి కానీ వీఆర్ఏ వ్యవస్థను ఎవరు పట్టించుకోలేదు తెలంగాణ ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాటిచ్చారు మాట ప్రకారం మాకు రెగ్యురేషన్ చేయడం చాలా సంతోషకరమని బషీరాబాద్ మండల్ వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు అంజిలప్ప ఉపాధ్యక్షులు నర్సింలు కార్యదర్శి శ్రీశైలం వీఆర్ఏలు ఏకంబ్రి, రమేష్, అశోక్, నరేష్ ,చంద్రయ్య, బిచ్చప్ప గోపాల్ ముని యప్ప నరసయ్య కలిసి మంగళవారం రోజు తహసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ వెంకటస్వామి తో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది, మరియు స్వీట్లు పంచుకొని సంతోష వ్యక్తం చేశారు,ఈ సందర్భంలో వీఆర్ఏలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కు వీఆర్ఏ కుటుంబాలు రుణపడి ఉంటామని రెగ్యులరేషన్ చేస్తూ పే స్కేలు ఇస్తూ జీవో నెంబర్ 81 విడుదల చేసినందుకు సుమారుగా తెలంగాణ రాష్ట్రంలో 21,000మంది వీఆర్ఏలను క్రమబద్ధీకరించినందుకు మా కుటుంబాలు ఎంతో బాగుపడతాయని వారికి బషీరాబాద్ మండల వీఆర్ఏ సంఘం సభ్యులమంతా మేము ఎల్లప్పుడూ కెసిఆర్ గారికి రుణపడి ఉంటామని ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కు మేమెంతో రుణపడి ఉంటామని ఎన్ని రోజుల నుంచి చాలీచాలని జీతాలతో బ్రతుకులు నెట్టుకొచ్చాం ఇప్పటికీ మా మీద దయ ఉంచి మమ్ములను రెగ్యులర్ చేసినందుకు మా వీఆర్ఏల తరపునుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాం

అన్వేషణ గ్రంథం ఆవిష్కరణ

- చిన్నప్పుడు తాను చదువుకున్న ప్రాంతం కోడంగల్
- అన్వేషణ గ్రంథం కోడంగల్‌లో ఆవిష్కరించుకోవడం గొప్ప అనుభూతి
- గ్రంథ రచయిత తూర్పు మల్లారెడ్డి

కొడంగల్ జులై 25 మనం న్యూస్కోడంగల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం రోజు జరిగిన కవిసమ్మేళనం, అష్టావధానం కార్యక్రమంలో పలువురు కవులు రచయితలు రాసిన పుస్తకాలు ఆవిష్కరించారు. ఇందులో భాగంగా ప్రముఖ సాహితీ వేత్త, రచయిత డా' తూర్పు మల్లారెడ్డి రాసిన 'అన్వేషణ' సాహిత్య వ్యాస సంపుటి గ్రంథం,ప్రముఖ కవి రచయిత జి.చెన్నకేశవ రెడ్డి, చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ గ్రంథాన్ని ప్రముఖ వక్త హరీష్ కుమార్ శర్మ చక్కగా సమీక్షించారు.సాహిత్య వ్యాసాలతో కూడిన అన్వేషణ గ్రంథంను తాను చిన్నప్పుడు చదివిన కోడంగల్ ప్రాంతంలో ఆవిష్కరించుకోవడం చక్కటి అనుభూతిని కలిగించిందని ఆయన అభిప్రాయ పడ్డారు.తెలంగాణ పోరాటానికి సంబంధించిన మరియు తెలంగాణ రచయితలకు సంబంధించిన 28 పరిశోధనాత్మక వ్యాసాలతో 'అన్వేషణ'గ్రంథాన్ని రూపొందించినట్లు గ్రంథ రచయిత డా' తూర్పు మల్లారెడ్డి వివరించారు.

బిజెపి సర్కార్ ప్రోద్బలంతోనే మహిళల నగ్న ఊరేగింపు

- ప్రజాస్వామ్యాన్నికి రక్షణ లేదు
- పశువులకు ఉన్న రక్షణ మనుషులకు లేదా...?
- బిజెపి కి హటావో దేశ్ కి బచావో

వికారాబాద్ జూలై 25 మనం న్యూస్: దేశంలో మణిపూర్ లో మరియు కేంద్రంలో బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ ప్రోద్బలం వల్లే ఆదివాసి మహిళలను నగ్న ఊరేగింపు జరిగిందని,ఇది ప్రపంచ దేశాల ముందు భారత్ తలదించుకునేలా చేసిందని సీపీఎం వికారాబాద్ జిల్లా కార్యదర్శి పి,మల్లేశం, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్,మహిపాల్ అన్నారు. మంగళవారం నాడు వికారాబాద్ జిల్లా కేంద్రంలోనీ ఎన్టీఆర్ చౌరస్తాలో సీపీఎం అధ్వర్యంలో దేశ ప్రధాని మోడీ దిష్టిబొమ్మ బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా సిపిఎం కార్యదర్శి మల్లేశం, మాట్లాడుతూ... మనువాద సిద్ధాంతంతో భారత దేశంలో విద్వేషాలు ఉధృక్తతలు రెచ్చగొట్టడం ద్వారా బీజేపీ రాజకీయపబ్బం గడుపుతుందన్నారు, బిజెపి సర్కార్ వల్ల మానవ మారణ హోమం సృష్టించబడుతుందన్నారు, మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి మహిళలని నగ్నంగా ఊరేగించడం మనువాద సంస్కృతికి నిదర్శనమని చెప్పారు మహిళల పట్ల అక్కడి బిజెపి ప్రభుత్వ దుష్ట చర్యకు ఇది నిదర్శనమన్నారు, తక్షణమే మణిపూర్ బిజెపి సీఎం రాజీనామా చేయా లని ఆయన డిమాండ్ చేశారు. కులం మతం వల్ల దేశం అభివృద్ధిలో ఎంత వెనుకబాటు తనంతో ఉందో నాడే మహనీయులు చెప్పడం జరిగిందని దేశంలో మతోన్మాద బిజెపి శక్తులకు కట్టడి చెయ్యక పోతే దేశం ఉగ్రవాద దేశంగా మారుతుందని అందుకు రాబోయే కాలంలో ఉన్మాద బిజెపికి అడ్డుకట్ట వేయడానికి అన్ని పక్షాలు ఒక్కటి కావాల న్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సుదర్శన్, లలాయ్యా, శ్రీను నాయక్, రాజు, రాములు, గోపాల్. చంద్రయ్య, రాజు, నర్సిం హులు వెంకట్ ప్రభు, జగన్, మాణిక్యం కార్యకర్తలు పాల్గొన్నారు.

నిలిచిపోయిన రాకపోకలు

వికారాబాద్ జూలై 25, మనం న్యూస్: ఉధృతంగా ప్రవహిస్తున్న కోట్ పల్లి ప్రాజెక్ట్,దోర్నాల వాగు కొట్టుకపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్చానికి ఉధృతంగా ప్రవహిస్తుంది. రాత్రి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్గానికి పెద్ద ఎత్తున వరద నీరు చేరుతుండడంతో దోర్నాల వాగుకు ప్రక్కన వేసిన మట్టి రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయింది.అలాగే కోటిపల్లి ప్రాజెక్ట్ అలుగు ఉధృత్వంగా ప్రవహిస్తుంది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఇక్కడ బ్రిజ్జి పనులు నిలిచిపోయాయని, తక్షణమే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని దోర్నాల గ్రామ ప్రజలు కోరుతున్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వీఆర్ఏలు

పెద్దేముల్ జులై 25, (మనం న్యూస్)పెద్దేముల్ మండల కేంద్రంలో మండల తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో మంగళవా రం వీఆర్ఏల మండల అధ్యక్షుడు రమేష్. జిల్లా కో కన్వీనర్ జనార్ధన్ ఆధ్వర్యంలో సీఎ కేసీఆర్ స్థానిక ఎమ్మెల్యే పంజుగుల రోహిత్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం ముఖ్యమంత్రి కెసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.అదే విధంగా వీఆర్ఏ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం పట్ల ఉద్యోగులందరు హర్షం వ్యక్తం చేసారు.అనంతరం టపాకాయలు పేల్చి,స్వీట్లు పంచుకొని ఆనంద ఉత్సవాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మండల ఉపాధ్యక్షుడు వెంకటయ్య. కార్యదర్శి శ్రీనివాస్. కోశాధికారి. సమీర్, అమీరుద్దీన్, బాలప్ప, రాధా.అనిత. లక్ష్మి. నరేష్. నర్సింలు. ప్రజాబంధు సభ్యులు వెంకటేష్.నగేష్ మారేపల్లి తండా సర్పంచ్ పాండు. ఏపీఎం బాలయ్య. తదితరులు పాల్గొన్నారు

డిప్యూటీ కమిషనర్‌కు సన్మానం

ఎల్బీనగర్ జూలై 25, (మనం న్యూస్) : సరూర్ నగర్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ గా నూతనంగా నియమితులైన అరుణ కుమారి ని సరూర్నగర్ మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనిత దయాకర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బేర బాలకిషన్, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఇంటూరి అంకిరెడ్డిలు సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరూర్నగర్ డివిజన్లో వివిధ కాలనీలలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కృషితో మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని అన్నారు. సరూర్నగర్ డివిజన్లో ప్రధాన సమస్య అయిన పాత సిరీస్ కంపెనీ ఆవరణలో జరుగుతున్న వాసవి ప్రాజెక్టు వాళ్ళు నిర్మిస్తున వందలాది అపార్ట్మెంట్ ల వల్ల సరూర్నగర్ డివిజన్లోని భగత్ సింగ్ నగర్ ఫేస్ వన్, ఫేస్ టు, శంకర్ నగర్ బస్తీలు పూర్తిగా మునిపోయే ప్రమాదం ఉందని వెంటనే మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి భగత్ సింగ్ నగర్, శంకర్ నగర్ లు మునిగిపోకుండా కాపాడాలని కమిషనర్ అరుణకుమారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ ముదిరాజ్, రాఘవేంద్ర గుప్తా, కందుల రాము, లక్ష్మయ్య, మల్లేష్, భాగ్యలక్ష్మి, ఎడ్లమహేందర్ , మల్లేష్ పాల్గొన్నారు.

జోరువానతో వాగులలో భారీగా చేపలు... ఎగబడిన జనం

పెద్దేముల్ జులై 25(మనం న్యూస్) :గత పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పెద్దేముల్ మండల కేంద్రంలోని పలు చెరువులనీ నిండిపోయి అలుగు వెళ్లడంతో వాగుల లో భారీగా చాపలు రావడంతో జరిగింది. పెద్దేముల్ పెద్ద చెరువు నీడి అలుగు పారాడంతో తింసాన్ పల్లి. పెద్దేముల్ గోపాల్ పూర్ యువకులు వాగుల వెంబడి చెక్ డ్యాం వద్ద చేపల వేట సాగిస్తున్నారు. చెరువు నుంచి బయటకు వస్తున్న వరదలో సుమారు రెండు మూడు కిలోలకు వరకు చేపలు దొరుకుతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చేపలు పట్టిన ప్రతి వ్యక్తి ఆనందంగా చేపలతో ఫోటోలు దిగుతూ ఎంజాయ్ చేస్తున్నారు. వీటిని చూసేందుకు స్థానికులు అధిక సంఖ్యలో చెరువుల వాగుల దగ్గరికి వస్తున్నారు.

బైకుపై వెళ్తూ ప్లాస్టిక్ సంచిలో సారా బాటిల్ తీసుకువెళ్తున్న వ్యక్తిపై కేసు నమోదు

బషీరాబాద్ జూలై, 25 మనం న్యూస్: బషీరాబాద్ మండలంలో నీళ్లపల్లి చౌరస్తా వద్ద కానిస్టేబుల్స్ వెహికల్ చెకింగ్ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి తన బైక్ పై నెంబర్ టిఎస్ 11 ఈ వై 3933 గలదానిపై అక్కడికి రాగా అతని చెక్ చేయగా ప్లాస్టిక్ సంచులు మూడు సారా లీటర్ బాటిల్స్ దొరకడం జరిగింది ఇట్టి విషయంపై ఎస్సై వేణుగోపాల్ గౌడ్ తెలిపిన వివరాలు ప్రకారం 24వ తేదీ సాయంత్రం అందాజ ఐదు గంటల సమయంలో కే శ్రీనివాస్ హెచ్ సి 2457 ఎం శ్రీనివాస్ పిసి 6774 శివరాం హెచ్ జి 284 ముగ్గురు కానిస్టేబుల్స్ కలిసి నీళ్లపల్లి చౌరస్తా వద్ద వెహికల్ చెకింగ్ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి తన బైక్ పై నంబర్ టిఎస్ 11 ఈ వై 3933 అక్కడికి రాగా అతనిని ఆపి చెక్ చేయగా అతని వద్ద ఒక ప్లాస్టిక్ సెంచలో మూడు సార లీటర్ల బాటిల్స్ లభ్యమైనవి అట్టి వ్యక్తిని వివరాలు అడగగా తన పేరు రేగొండి అనంతప్ప తండ్రి నాగప్ప నివాసం తిమ్మాయపల్లి గ్రామం యలల్ మండలని తెలిపాడు అట్టి వ్యక్తిని సారా ఎక్కడి నుంచి తీసుకు వచ్చావని అడగగా కర్ణాటక రాష్ట్రం నుండి తక్కువ ధరకు కొనుక్కొచ్చి మా గ్రామంలో ఎక్కువ డబ్బులకు అమ్ముకుంటానని తెలిపినాడు అట్టి వ్యక్తి వద్దగల మూడు లీటర్ల సారను మరియు అట్టి సారను తరలించిన బైకును పంచుల సమక్షంలో స్వాధీన పరుచుకొని బషీరాబాద్ పోలీస్ స్టేషన్ తీసుకొని రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనదని ఎస్సై వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

కోట్‌పల్లి ప్రాజెక్ట్, దోర్నాల వాగును పరిశీలించిన డిఎస్పి

వికారాబాద్ జూలై 25 మనం న్యూస్: కోట్ పల్లి ప్రాజెక్ట్ కి కొత్త జలకల సందర్శకులకు అనుమతి లేనందున ప్రమాదాలు అరికట్టే కట్టుదిట్టమైన చర్యలలో భాగంగా ప్రాజెక్టు సందర్శించిన వికారాబాద్ డీఎస్పీ కోణం నర్సింలు, హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉన్నటువంటి అత్యంత సుందరమైన అతి పెద్ద ప్రాజెక్టు కోట్‌పల్లి సందర్శకులను ఎంతగానో ఆకర్షిస్తున్నది, ప్రస్తుతానికి కురుస్తున్న వర్షాల వల్ల కోట్‌పల్లి ప్రాజెక్టు కొత్త శోభను సంతరించుకున్నది.ఆ అందాలను ఆస్వాదించడానికి వస్తున్న సందర్శకుల సంరక్షణార్థం చర్యలు చేపట్టడానికి పోలీస్ శాఖ వారు తగు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టు చెరువు నిండి నిండుకుండల ప్రవహిస్తున్నది ఇలాంటి తరుణంలో సందర్శకులకు ఎలాంటి అనుమతులు లేవని సందర్శించే ప్రయత్నం చేయొద్దని జాలర్లు చేపలు పట్టడానికి ప్రయత్నం చేయవద్దని నీరు భారీగా ప్రవహిస్తున్న సందర్భంలో ప్రమాదం పొంచి ఉందని చెరువులో ఈతకు దిగడం ఇలాంటివి చేయరా దని ఇంత ముందు జరిగిన ప్రమాదలని దృష్టిలో ఉంచుకొని ముందు చూపుగా కట్టదిట్టమైన రక్షణ చర్యలు తీసుకోవాలని మండల పోలీసు బృందానికి సూచించారు,వాగులు వంకలు, చెరువులు ప్రవహిస్తున్నప్పుడు ప్రజలు దాటే ప్రయత్నం చేయవద్దని ప్రాజెక్టుల వల్ల చెరువుల వద్ద ప్రమాద సూచిక బో ర్డులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామాల ప్రజలు సహకరించాలని పోలీసువారి సూచనలను పాటించాలని అన్నారు, డీఎస్పీ వెంబడి ధారూర్ సీఐ రామకృష్ణ,ఎస్సై సంతోష్ కుమార్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే

బషీరాబాద్ జూలై 25 మనం న్యూస్ : బషీరాబాద్ మండల కేంద్రంలో పాత పోలీస్ స్టేషన్ ముందు నుంచి పశువుల దవాఖాన వరకు చినుకు పడితే చిత్తడిగా తయారవుతుంది రోజు నిత్యం ఆ ప్రాంతంలో టూ వీలర్ ఫోర్ వీలర్ జీవన్గి క్యాద్గిర గంగ్వార్ ప్రతిరోజు బస్సు గనుల లారీల లోడ్ ఈ రోడ్డుపైనే తిరుగుతూ ఉంటాయి మొత్తం వర్షం పడితే రోడ్డుపై గుంతల్లో వర్షపు నీరు నిలవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా ఆర్అండ్బి అధికారులు లేదా గ్రామపంచాయతీ తరపునుండి అన్న నీరు నిలవకుండా చూడాలని మరియు ప్రజా ప్రతినిధులు దీనిపై శ్రద్ధ తీసుకొని నిత్యం తిరిగే ఉద్యోగస్తులు వ్యాపారస్తులు ప్రజలు ఇట్టి రోడ్డును బాగు చేయాలని కోరుచున్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి

సూర్యాపేట జూలై 25 మనం ప్రతినిధిః ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపాలిటీలోని 27వ వార్డు ఆర్‌కె గార్డెన్, మునగాల, నడిగుడెం, అనంతగిరి మండలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జిల్లాలో అధికంగా వర్షాలు కురుస్తున్నందున వాగులు, కుంటలు వర్షపునీటితో నిండు కుండలా ఉన్నందున పశువుల కాపరులు అటుగా వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో మూసి ఉధృతంగా ప్రవహిస్తుందని మూసి పరివాహాక ప్రాంతాల ప్రజలను సురక్షితంగా ఉండేలా చూడాలన్నారు. వర్షాలు అధికంగా కురుస్తున్నందున అంటువ్యాధులు ప్రభలకుండా చూసుకోవాలని, వైద్యాధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని ఆదేశించారు. కార్పోరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.

పాత విద్యాలయాలు కురవడాన్ని ముందే గ్రహించాలని, అందుకు తగిన చర్యలను చేపట్టాలని, మెరుగైన విద్యతో పాటు పిల్లలకు ఆటలలో తర్ఫీదు ఇవ్వాలన్నారు. నడిగుడెం ఎంపిడిఓ కార్యలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మిషన్ భగీరథ ట్యాంక్‌లను, అదేవిధంగా ఎస్సీ కార్యాలయాన్ని పరిశీలించి గుత్తేదారులు, అధికా రులకు పలు సూచనలు చేశారు. ఆయనతో మున్సి పాలిటీ కమీషనర్ రామాంజురెడ్డి, తహాసిల్దార్‌లు, ఎంపిడిఓలు, జిపిసె క్రటరీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

నడిగూడెం, జూలై, 25, (మనం న్యూస్): గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావుకు వినతి పత్రం అందజేశారు. మంగళవారం మండలంలోని జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రజాసంఘాల మండల కన్వీనర్ బెల్లకొండ సత్యనారాయణ గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లతో కూడిన వనతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు ఎన్నో ఏళ్లుగా వెట్టి చాకిరి చేస్తున్నారని చాలీచాలని వేతనంతో దుర్భరమైన జీవితం గడుపుతున్నారని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేస్తున్న సమ్మె 20వ రోజుకు చేరింది. వారి డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కలెక్టర్‌గా మీరు ప్రత్యేకమైన చొరవ తీసుకోవాలని ఈసందర్భంగా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చిమట నాగరాజ్, గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వీఆర్ఏలు

జాజిరెడ్డిగూడెం, జూలై 25(మనం న్యూస్): వీఆర్ఏలకు పే స్కేల్‌లో జీవో అమలు చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు చేడే అశోక్‌కుమార్, ఉపాధ్యక్షురాలు పి. సంధ్యారాణి, కార్యవర్గ సభ్యులు ఎన్. వీరేష్, విజయ్, బి. కవిత, జిల్లా కోకన్వీనర్ చింతల వీరయ్య, ఆర్.సందయ్య, శ్రీనివాస్, అనందం, సతీష్, సలీం పాష, నవ్య, ఫరీనా, పుల్లమ్మ, సుభద్ర, రామలుమ్మ, శోభ, సరిత, శివ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యువ నాయకుడు మల్లేష్‌యాదవ్ జన్మదిన వేడుకలు

జాజిరెడ్డిగూడెం, జూలై25(మనం న్యూస్): యువ నాయకులు నాగారంబంగ్లా బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలను నాగారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. యువకులు అందరు కలిసి కేక్‌కట్ చేసి బాణసంచా పేల్చి మిఠాయిలను పంచారు. ఈకార్యక్రమంలో ప్రవీణ్, సత్యం, శ్రావణ్, మహేష్, ప్రవీణ్, యాదగిరి, సురేష్, మురళి, బాను, శ్రీకాంత్, బన్ని, పండు, జమాల్ షరీప్, ప్రశాంత్, అజయ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గోడ గడియారాలు పంపిణీ

సూర్యాపేట టౌన్ జూలై 25 మనం న్యూస్ః గడపగడపకు జగదీష్నన్న గోడ గడియారాల పంపిణి కార్యక్రమాన్ని స్థానిక 34వ వార్డులో కౌన్సిలర్ మడిపెల్లి విక్రం మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధికి చిహ్నంగా ఎప్పటికి గుర్తుండిపోయేలా వార్డు ప్రజలకు గడియారాలను పంపిణి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాహేర్, షేక్ నయిమ్, ఉస్మాన్, సోమిరెడ్డి, మల్లారెడ్డి, అమర్, కిషన్, శ్రీకాంత్, జమీర్, రాజు, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నడిగుడెం, జూలై, 25, మనం న్యూస్: గ్రామాల్లో శానిటేషన్‌పై ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వెంకట్రావ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్ధార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల మండల అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయితీ కార్మికులు నిరవదిక సమ్మె చేస్తున్నందున పల్లెల్లో మంచినీటి సౌకర్యం, శానిటేషన్ వీధీలైట్ల ఏర్పాటు, పల్లె ప్రకృతి నిర్వాహణకు ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ధరణి పోర్టర్ ద్వారా రిజిస్ట్రేషన్ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ పోర్టర్ ద్వారా అన్ని రకాల మాడ్యూల్స్, టిడిపిలు ధరణి ట్రాన్‌జెక్షన్స్, భూసమస్యలు పెండింగ్‌లో ఉన్నట్లయితే వాటిని వెంటనే పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. అలాగే ఓటర్ నమోదు పై అవగాహన కల్పించాలని, ఎలక్షన్ పిర్యాధులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాల్సిందిగా సూచించారు. మనఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న తరగతి గదుల్లో విద్యార్థులను కుర్చోబెట్టకుండా జాగ్రత్తలను తీసుకోవాలని అన్నారు. వర్షాలు భారీగా కురుస్తున్న కారణంగా ఎప్పటికప్పుడు ప్రజలకు సంబంధిత అధికారులంతా అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం పాఠశాల తరగతి గదిలోకి వెళ్లి కలెక్టర్ ఉపాధ్యాయుడుగా విద్యార్థులకు అ

భ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతకుల జ్యోతి, సర్పంచ్ నాగలక్ష్మీ, ఎమ్మార్వో నాగేశ్వర్రావ్, ఎంపిడిఓ ఎర్రయ్య, ఎపిఓ లింగారెడ్డి, ఎంఈఓ సలీం, ఉపాధ్యాయులు శోభన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

మూడు పంటలు పండించే బీఆర్ఎస్‌ను మూడోసారి గెలిపించాలి

నడిగూడెం, జూలై, 25, (మనం న్యూస్): మూడు పంటలు పండించే బీఆర్ఎస్‌ను మూడోసారి గెలిపించాలని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యాయాదవ్ అన్నారు. సోమవారం రైతులకు ఉచిత కరెంట్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మండలంలోని రత్నవరం గ్రామంలోని రైతు వేధిక వద్ద రైతులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో పేలిపోయే ట్రాన్సాఫార్మర్స్, కాలిపోయే మోటార్లు అని వ్యవసాయం చేయాలంటే రైతులు ఎంతో ఇబ్బందులు పడేవారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు 3గంటల కరెంట్ సరిపోతంటున్నారని రైతులు ఆలోచించాలన్నారు. 3గంటల కరెంటు అందించే పార్టీ కావాలా 3పంటలకు 24గంటల ఉచిత కరెంట్ అందించే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలో ఆలోచన చేయండని కోరారు. కాంగ్రెస్ నేతలు అసత్యాలు ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, సొసైటి ఛైర్మన్ గోసుల రాజేష్, పుట్టా రమేష్, ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, పాలడుగు ప్రసాద్, సురేష్, ప్రసాద్, ఆంజనేయులు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ రాష్ట్రంలో శాంతి నెలకొల్పడంలో పూర్తిగా విఫలం

సూర్యాపేటటౌన్, జూలై, 25, మనం న్యూస్: మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య జరిగిన ఆదిపత్య పోరులో మహిళలను వివస్త్రలను చేసి అత్యాచారం చేయడం దేశం మొత్తం సిగ్గుతో తలదించుకోవడమేనని, రాష్ట్రంలో శాంతి నెలకొల్పడంలో పూర్తిగా విఫలమైందని సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు మల్లు నాగార్జునరెడ్డి, బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఆయా పార్టీల రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలను వ్యతిరేకిస్తు శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేస్తు పట్టణంలోని రాఘవప్లాజా నుండి వాణిజ్యభవన్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రధాని మోడీ దిష్టబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... మణిపూర్‌లో పోలీసులు, సైన్యం కళ్లముందే ఇంతటి దారుణాలు జరుగుతంటే అరికట్టలేని రాష్ట్ర బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండే వీలులేదని, సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో కమిటీని వేసి విచారణ జరిపించాలని, మహిళలపై సామూహిక అత్యాచారలకు పాల్పడిన గుండాలను కఠినంగా శిక్షించా

లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు కొలిశెట్టి యాదగిరి, మట్టిపెల్లి సైదులు, ధనుంజయ్‌నాయుడు, వెంకన్న, రజిత, సైదమ్మ,మల్లేశ్వరి, రవి, శేఖర్, శ్రీకాంత్, రాములు, ప్రభాకర్, సాయికూమార్, వెంకటేశ్వర్లు, లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల పని వేళలను ఉపసంహరించుకోవాలి

సూర్యాపేటటౌన్, జూలై, 25, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక, ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల పని వేళలను మారుస్తు విద్యాశాఖకు ఉత్తర్వులను జారి చేసిందని, ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని టిఎస్‌యూటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులు చాలావరకు గ్రామీణ ప్రాంతాలనుండి వస్తుంటారని, వారి తల్లిదండ్రులు త్వరగా పిల్లలను తయారు చేసి పాఠశాలలకు పంపించి, రోజువారి పనులకు వెళతారని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన పాఠశాలకు విద్యార్థుల సంఖ్య తగ్గే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకునేముందు ఉపాధ్యా సంఘాలు, తల్లిదండ్రులతో, మేధావులతో, పాఠశాల యాజమాన్యలతో విస్తృతంగా చర్చలు జరిపి, తద్వారా వచ్చే సారంశంతో పనివేళలలను మార్పు చేయాలని, అదేదికాకుండా హడావుడిగా ఇలాంటి ఉత్తర్వులు జారీ చేయడం సరైనం దికాదన్నారు.

మెస్ చార్జీలను పెంచిన సిఎం కేసిఆర్‌కు కృతజ్ఞతలు

సూర్యాపేటటౌన్, జూలై, 25, మనం న్యూస్: ప్రభుత్వ గురుకులాలలో మెస్ చార్జీలను 26 శాతం పెంచినందుకు సిఎం కేసిఆర్‌కు జడ్పీ 6 స్థాయి సంఘ సమావేశం(సాంఘిక సంక్షేమం) చైర్మన్ బాణాల కవిత కతజ్ఞతలను తెలిజేశారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో గురుకులాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందుకు తగినట్లుగా జిల్లాలోని అన్ని గురుకులాలలోని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యతోపాటు మంచి ఆహారం, శుద్ధమైన నీరు, అందించాలని, అదే విధంగా విద్యార్థుల వసతి గృహాల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని, శానిటేషన్ చేయాలని, వర్షకాలంలో విష జ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సురేష్‌కూమార్, జడ్పీటిసి జీడి బిక్షం, ఎస్సీ కా

ర్పోరేషన్ అధికారి శిరిష, గురుకులాల ప్రధానోపాధ్యాయులు, పలు శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 31వరకు అడ్మిషన్లు

సూర్యాపేటటౌన్, జూలై, 25, మనం న్యూస్: ఓపెన్ ఇంటర్ అడ్మిష న్‌లు 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఆగస్టు 31 వరకు విద్యా ర్థులు ధరఖాస్తును ఆన్‌లైన్‌లో చేసుకోవచ్చునని ప్రభుత్వ జూనియర్ కళా శాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. ధరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఆధార్ కార్డు, పదవ తరగతి మె మో, టిసి, క్యాస్ట్ సర్టిఫికెట్, ఫోటోతో కళాశాలను సంప్రదిం చాలన్నారు.

ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జాజిరెడ్డిగూడెం, జూలై, 25, (మనం న్యూస్): ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశభ్రంగా ఉంచుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారది జిల్లా టీంలీడర్ మేడిపల్లి వేణు అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం మండలం ఉయ్యాలవాడ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై హరితహారం, సీజనల్ వ్యాధులపై ప్రజలకు కళాబృందంచే కళా ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డ ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష, వంటిపాక ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

సంగెం బిడ్జి నిర్మాణం చేపట్టాలి

తుంగతుర్తి, జూలై, 26, మనం న్యూస్: మండల పరిధిలోని సంగెం గ్రామం నుండి సూర్యాపేటకు వెళ్లే రోడ్డుపైనున్న బిడ్జీని వెంటనే నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. మంగళవారం వరద నీరు ప్రవహిస్తున్న బిడ్జీని పరిశీలించి మాట్లాడుతూ. గతంలో బిడ్జీని దాటే ప్రయత్నంలో ఎంతో మంది ప్రజలు కొట్టుకోని పోవడం, మృతి చెందడం వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయని, గత సంవత్సరంలో అన్నారం గ్రామవాసి సత్తె యాదవ్‌కూడా బిడ్జీ వలన మృతి చెందడం జరిగిందని, రెండు చక్రాల వాహనం, కారు, ట్రాక్టర్ వంటివి ఈ వాగు నీటి దాటికి కొట్టుకోని పోవడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు వెంటనే బిడ్జీని నిర్మించి ప్రజల ప్రాణాలను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సురేష్, సిద్దిరామ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన దుండగులు

పెన్‌పహాడ్, జూలై, 25, మనం, న్యూస్: మండల పరిధిలోని పోట్లపాడు గ్రామంలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు ముఖానికి మసి, రంగు, బుడిదను పూసి అవమానించారని టిఎమ్మార్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు పుట్టల శ్రవణ్‌కూమార్ తెలిపారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. అజ్ఞానంతో కూరుకుపోయినవారే ఇలాంటి పనులను చేస్తారని, అంబేద్కర్ ఎ ఒక్క సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాదని తెలుసుకోవాలని, భవిష్యత్‌లో ఇలాంటి అవమాన సంఘటనలు జరుగకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, సీతరాములు, హీమకార్‌రెడ్డి, సైదులు, నాగార్జున, రాకేష్, రాంబాబు, ఆసీఫ్, శంకర్, శరత్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల సమస్యలపై ప్రత్యేక దృష్టిని సారించాలి

సూర్యాపేట, జూలై, 25, మనం ప్రతినిధి: ఓటర్ నమోదు ప్రక్రియలో మార్పులు చేర్పులలో వచ్చే ధరఖాస్తు సమస్యలపై ప్రత్యేక దృష్టిని సారించాలని చీఫ్ ఎలక్ట్రోలర్ అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఎన్నికల నిర్వాహణ లో భాగంగా రెండో విడుత స్పెషల్ సమ్మరి రివిజన్‌పై ఉన్నత ఎన్నికల అధికారులతో కలిసి విడియో కన్ఫిరేన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జిల్లాల వారిగా ఫామ్ 6 ద్వారా కొత్త ఓటర్ నమోదు ధరఖాస్తులు, ఫామ్ 7 ద్వారా వచ్చిన అభ్యంతరాల ధరఖాస్తులు, ఫామ్ 8 ద్వారా మార్పులు, చేర్పులు ధరఖాస్తుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ నెల 27 వరకు అన్ని క్లెమ్‌లను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ వెంకట్రావ్ మాట్లాడుతూ. ఫామ్ 6 ద్వారా కొత్త ఓటర్ నమోదు ధరఖాస్తులు 19825, వీటిలో 13346 ధరఖాస్తులను పరిశీలించామని, మిగిలిన 1479 ధరఖాస్తులను, ఫామ్ 7 ద్వారా 619 ధరఖాస్తులు, ఫామ్ 8 ద్వారా 3575 ధరఖాస్తులను ఈ నెల 27 వరకు పూర్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఆర్‌డిఓలు సూర్యనారాయణ, జగదీష్‌రెడ్డి, ఎఓ శ్రీదేవి, తహసిల్దార్‌లు వెంకన్న, శ్రీనివాస్ శర్మ, జయశ్రీ, రామ్ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- హోంగార్డులను అభినందించిన ఎస్పీ

సిరిసిల్ల టౌన్, జులై, 25, (మనం న్యూస్) : రాజన్న సిరిసిల్ల జిల్లా లో హోంగార్డు గా విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన యస్ కే.సుబాని హోంగార్డు కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా 1 లక్ష 48వేల రూపాయల చెక్కును మంగళవారం అందజేశారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన హోంగార్డులను ఎస్పీ అఖిల్ మహా జన్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడు తూ పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా ని లుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావా ల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చే స్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆర్.ఐ యాదగిరి, హోమ్ గార్డ్ ఇంచార్జి హెడ్ కానిస్టేబుల్ రవిందర్, దేవరాజ్,రవీందర్,పౌర్ణమి ఇక్బ ల్, సుబాని కుటుంబ స భ్యులు పాల్గొన్నారు.

కూచిపూడి నృత్యంలో సత్తా చాటిన విద్యార్థినులు

- అభినందించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి

మెట్‌పల్లి, జూలై, 25, (మనం న్యూస్): పట్టణంలోని మీనాక్షి నృత్య కళ నిలయం వారి ఆధ్వర్యంలో మెట్ పల్లి మండలం కోన రావుపేట గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థినిలు మ్యాడపు శిదీక్ష రెడ్డి, మ్యాడపు ఆహానారెడ్డి ఆర పేట గ్రామానికి చెందిన ఆరాధ్యలు తిరుపతిలో జరిగిన రెండు రోజుల సాంస్కృతిక నృత్య పోటీల్లో కూ చిపూడి నృత్య ప్రదర్శన చేసి తమ సత్తా చాటారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి అన్నారు. విద్యార్థినిలు చదు వుతోపాటు నృత్యకళలో నైపుణ్యం పొందడం అభినందనీయమన్నా రు. తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

రేకొండ ప్రజలకు తిప్పలు తప్పవా..?

- బ్రిడ్జి లేకపోవడంతో జలమవుతున్న రహదారి

చిగురుమామిడి, జులై, 25, (మనం న్యూస్): వర్షాకాలం వచ్చిం దంటేచాలు. చిగురుమామిడి మండలం రేకొండ నుంచి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారి నీటిమయంగా మారి రాకపోకలకు తీవ్ర ఇ బ్బందులు ఏర్పడుతున్నాయి. కరీంనగర్‌కు వెళ్లే రహదారిలో ఉన్న రోడ్ డ్యాం ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం చేయకపోవడంతో ప్రతి ఏటా ప్రజలు ప్రమాదకర పరిస్థితుల్లో ఈ రోడ్డు వెంట ప్రయాణం సాగిం చాల్సిన దుస్థితి నెలకొంది. జిల్లా కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వెళ్లే వారు, విద్యాసంస్థలకు వెళ్లే వారు ఇదే రోడ్డు గుండా ప్రయా ణించాల్సి వస్తోంది. వర్షపు నీటితో నిండి ఉన్న ఈ ప్రాంతాన్ని దాటే సమయంలో గతంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఇక్క డ ఎదురవుతోన్న ఇబ్బందులను ఎమ్మెల్యేతో పాటు సంబంధిత అధి కారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పో యింది. ప్రతి ఏటా వర్షాకాలంలో ఇక్కడి ప్రజలకు అవస్థలు మాత్రం తప్పడం లేదు.

తక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోయిని నరేష్

రేకొండ నుంచి జిల్లా కేంద్రమైన కరీంనగర్‌కు వెళ్లే రహదారిలో రోడ్డుడ్యాం ప్రమాదకరంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు, ప్ర జాప్రతినిధులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఎదు రవుతోన్న ఇబ్బందులను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం. చివరకు సోషల్ మీడియాలోనూ మా బాధలను వ్యక్తపరిచాం. ప్రతి ఏటా వ ర్షాకాలంలో ఈ ప్రాంతంలో నిండిపోతోన్న నీటి నుంచి ప్రయా ణిసో న్న అనేక మంది ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా ఎ మ్మెల్యే సతీష్‌కుమార్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల దృష్టి సారించి, ఈ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం చేసే దిశగా చర్యలు చేపట్టాలి.

ఈవీఎం, వీవీప్యాట్‌లపై అవగాహన

రామగిరి, జూలై, 25, మనం న్యూస్ : రామగిరి మండలం ర త్నాపూర్, బేగంపేట గ్రామంలో మంగళవారం ఓటు వేయడంపై వ్య వసాయాధికారి గుడికందుల అరవింద్ ఆధ్వర్యంలో అవగాహన క ల్పించారు. ఈవీఎం,వీవీ ప్యాట్‌లపై ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు,బుర్ర పద్మ శంకర్,ఉపాధ్యాయులు గోపు రవీందర్‌రెడ్డి,విఆర్‌ఏ కొవ్వూరి ర మేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ బస్టాండ్‌ను బాగు చేయరా..?

- వర్షం వచ్చిందంటే చెరువును తలపిస్తోన్న కేశవపట్నం బస్టాండ్

శంకరపట్నం, జులై, 25, (మనం న్యూస్): చిన్న వర్షం పడిందంటేనే ఈ బస్టాండ్ చెరువును తలపిస్తోంది.. అలాంటిది గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న వర్షాల కారణంగా కరీంనగర్ జిల్లా శంకరపట్నం బస్టాండ్ నీటిమయమైంది. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో నీరు నిలిచి పోవడంతో ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇందులోకి బస్సుల రాకపోకల మాటలా ఉంచి, కనీసం ఈ ప్రాంతంలో నడిచి వెళ్లలేని దుస్థితి దాపురిస్తోంది. ప్రతి ఏటా వర్షాకాలంలో ఇదే పరిస్థితి చోటుచేసుకుంటున్నా సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. నిత్యం వందలాది బస్సులు రాకపోకలు సాగించే ఈ బస్టాండ్ నుంచి వందలాది మంది ప్రయాణీకులు బస్సులను ఆశయి స్తుంటారు. ఈ నేపథ్యంలో బస్టాండ్ చుట్టు వర్షపు నీరు నిలవడంతో ప్రజ లు తీవ్ర ఇబ్బందులనెదుర్కొనాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఆరీ ్టసి అధికారులు సమస్య పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- జనగామ రవికుమార్

రామగిరి,జూలై, 25, మనం న్యూస్ : రామగిరి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు నేటికి 20 రోజులుగా చేస్తున్న సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు మొట్టమొదటిసా రిగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కు మార్ మద్దతు ప్రకటించడంతో పాటు బహుజన్ సమాజ్ పార్టీ ప్రభుత్వం ఏర్పడితే కార్మికులందరికీ ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తామని చెప్పడం జరి గిందని వారు అన్నారు. సఫాయి కార్మికులు అందరికంటే ముందే లేచి గ్రా మాన్ని శుభ్రపరము చేసేటి కార్మికులు సమ్మె చేసేటువంటి పరిస్థితి వచ్చిం దంటే దానికి కారణం ఈ తెలంగాణ ప్రభుత్వము మాత్రమే అన్నారు. గ్రా మపంచాయతీ కార్మికుల ప్రధానమైన 14 డిమాండ్ల న్యాయమైనవేనని వా టిని వెంటనే ప్రభుత్వం పరిశీలించి అమలు చేయాలనీ వారు డిమాండ్ చే సారు. జీవో నెంబర్ 51 రద్దు చేసి జీవో నంబరు 60 ప్రకారం వేతనాలు 19000 చెల్లించాలన్నారు. కార్మికులందరిని పర్మనెంట్ చేయడంతో పాటు కారో బర్లుగా బిలహ్ కలెక్టర్లుగా ఉన్న వారందరినీ సహాయ కార్యదర్శిగా గుర్తించాలి. కార్మికుల సిబ్బంది ఏదైనా పరిస్థితిలో మరణిస్తే 10 లక్షల రూ పాయల ఎక్స్గ్రేషియా అందించి కుటుంబములో ఒకరికి ప్రభుత్వ ఉద్యో గం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ కరీంనగర్ జోన ల్ మహిళ కన్వీనర్ కుమ్మరి సవిత,పెద్దపల్లి జిల్లా సంఘటన మంత్రి నక్క తిరుపతి, బీఎస్పీ మంథని నియోజకవర్గ అధ్యక్షులు రామిల్ల రాకేష్, మం థని నియోజకవర్గ కోశాధికారి పులిపాక బొంద్యలు,బివిఎఫ్ మంథని ని యోజకవర్గ కన్వీనర్ కొమ్ము రాజేష్,కల్వచర్ల సెక్టార్ అధ్యక్షులు బొంకురి అజయ్, జల్లరం సెక్టార్ అధ్యక్షులు రేణుకుంట్ల మల్లేష్,బూత్ అధ్యక్షులు అసం బానయ్య,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఓసిపి-1లో భద్రత సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా వరుస దొంగతనాలు

- చోరికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలి
- ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న

రామగిరి,జూలై 25 మనం న్యూస్ ః డీజీఎం నిర్లక్ష్యం భద్రత సిబ్బం ది వైఫల్యం మూలంగా ఓసిపి-1 స్టోర్స్‌లో సుమారు 15 లక్షల కేబుల్ చోరీ పూర్తిస్థాయిలో విచారణ జరిపి సంబంధిత అధికారిపై శాఖ పరమైన చర్య లు తీసుకోవాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న డి మాండ్ చేశారు. గత వారం రోజుల క్రితం అర్జీ-3 ఓసిపి-1 స్టోర్లో కేబుల్ చోరీ గురైందని గత జనవరి 13 వ తేదీన జరిగిన ఆయిల్ డ్రమ్ముల దొం గతనం మర్చిపోకముందే మరో దొంగతనం వెలుగు చూడడం జరిగిందని ప్రధానంగా దీనికి బాధ్యులుగా ఉన్నటువంటి డిజిఎం ఉదయ భాస్కర్ స రియైన విధులు నిర్వహించినట్లయితే ఇలా జరిగేది కాదని,గతంలో కూడా కాంట్రాక్టు కార్మికునికి పనులు అప్పజెప్పి ఆ కార్మికుని బలి చేయడం జరి గిందని,అదేవిధంగా నేటి దొంగతనంలో ప్రహరీ గోడ కూలిపోయినప్పటికీ ఒకకీ పాయింట్ అయినటువంటి స్టోర్ దాని కావాల్సిన మరమ్మతులు చే యించకపోవడం మూలంగా ఇది జరిగి ఉన్నదని,అదేవిధంగా స్టోర్లో గత ఎన్నోసార్లు జరుగుతున్న దొంగతనాల ను కూడా వెలుగు చూశాయన్నారు. భ ద్రత సిబ్బంది మాస్టర్లు పడకుండా డ్యూటీ చేసి దొరికిపోవడం మాస్టర్లు ప డ్డ భద్రత సిబ్బంది డ్యూటీలో నిర్లక్ష్యం ఉండడం వీటన్నింటి పరిశీలించినట్ల యితే స్టోర్ బాధ్యత చూస్తున్నటువంటి అధికారి బాధ్యుడిగా భావించక తప్ప దని నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. వీళ్ళు రోజువారి స్టాక్ బుక్ వెరిఫి కేషన్ అనేది కూడా చూడకుండానే సంతకాలు చేస్తున్నారనేది సమాచారం, కాబట్టి ఇప్పటికైనా విజిలెన్స్ అధికారులు పారదర్శకతతో విచారణ నిర్వ హించి చో రికి బాధ్యులను శాఖ పరమైన ఉండే విధంగా చూడాలని ఐఎ ఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న కోరారు.

ఉత్పత్తి లక్ష్యాలపై డైరెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

రామగిరి,జూలై 25, మనం న్యూస్ : అన్ని ఏరియాలో జిఎంలతో మంగళవారం డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్ వి కే శ్రీనివాస్,అడ్వైజర్ మైనింగ్ డి ఎన్ ప్రసాద్,ఈడికోల్ మూమెంట్ జె.ఆల్విన్,జిఎం సిడిఎన్ ఎం.సురేష్, జిఎం మార్కెటింగ్ కే.సూర్యనారాయణ బొగ్గు ఉత్పత్తి,ఓబి(మట్టి వెలి కితీత), వర్షాకాలం తీసుకోవలసిన జాగ్రత్తలు,భారీ వర్షాల కారణంగా ఉ త్పత్తికి అంతరాయం మొదలగు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స మీక్ష సమావేశం నిర్వహించారు. ఏపిఏ ఏరియాకు సంబంధించిన వివ రాలను ఏపిఏ జిఎం కె.వెంకటేశ్వర్లు,ఆర్జీ-3 ఏరియా వివరాలను ఆర్జీ-3 ఏరియా ఇన్చార్జి జిఎం ఎన్.రాధాకృష్ణ తెలియపరిచారు. ఉన్నత అధికా రులు మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తి, ఓబి (మట్టి) తొలగింపు లక్ష్యాలు చాలావరకు తగ్గాయని,వర్షపు నీరును ని లవకుండా ఉపరితల గనుల్లో తగు జాగ్రత్త చర్యలను చేపట్టాలని,ఉత్పత్తి లక్ష్యాలను పెంచే విధంగా తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలని, బొగ్గు రవాణాకు అంతరాయం జరగకుండా చర్యలు చేపట్టాలని నిర్దేశిం చిన లక్ష్యాలను రక్షణతో సాధించుకోవాలని పలు సలహాలు,సూచనలు ఇ చ్చారు. ఈ కార్యక్రమంలో ఐఈ డి డిజిఎం కే.చంద్రశేఖర్,సిహెచ్ పి డిజి ఎం కాశీ విశ్వేశ్వరరావు,మేనేజర్ ఓసి-1 ఉదయ్ హరిజన్ పాల్గొన్నారు.

గ్రామాలు సస్యశ్యామలం అయ్యేలా చూడాలి

- కార్యదర్శులు అందుబాటులో ఉండి సేవలు అందించాలి
- అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక

సుల్తానాబాద్,జూలై 25, మనం న్యూస్ ః సుల్తానాబాద్ మండలం లోని నారాయణపల్లి, గొల్లపల్లి,సాంబయ్యపల్లి గ్రామాల్లో నిర్మాణం చేపట్టిన వైకుంఠ దామం చెత్త సేకరణ షెడ్లు నర్సరీలు పాఠశాలలను అలాగే జూనియర్ కార్యదర్శిల పనితీరును మంగళవారం అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇస్తుందని ప్రతి గ్రామంలో వైకుంఠ దామాలు చెత్త సేకరణ షెడ్లు నర్సరీలు ఏర్పాటు చేసి ప్రజల సైకర్యార్థం అందుబాటులోకి తీసుకువచ్చాయని, గ్రామాలు సస్యశ్యామలం అయ్యేలా చూడాలని అన్నారు. కార్యదర్శులు అందుబాటులో ఉండి సేవలు అందిం చాలని వర్షాకాలం దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మొలుగూరి వెంకటలక్ష్మి, అంజయ్యగౌడ్, చలుకుల బాపురెడ్డి,బండారి రమేష్‌లతో పాటు డిపిఓ డిఎఫ్ఓ ఎంపీడీవో శశికళతో పాటు పలువురు పాల్గొన్నారు.

వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కాల్వశ్రీరాంపూర్, జూలై 25 మనం న్యూస్ ః కాల్వశ్రీరాంపూర్ ప్రజలు వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ సంపత్‌కుమార్ తహసీల్దార్ బిట్ల సుధాకర్ ప్రజలకు సూచించారు.కాల్వశ్రీరాంపూర్ మండ లంలోని జాఫర్ ఖాన్‌పేట్, వెన్నంపల్లి గ్రామాల్లో తరచు కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను వరదను వారు మంగళవారం రోజున పరిశీ లించారు. ఈ సందర్భంగా ప్రజలు అప్రమత్తతో ఉండి, జాగ్రత్తగా ఉండా లని అన్నారు. ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్న సమాచారం అందిం చాలని సూచించారు. వీరి వెంట సర్పంచ్ దోమటి శ్రీనివాస్,గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

రక్తదానం చేయండి... ప్రాణదాతలు కండి

- పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మేగా రక్తదాన శిబిరం
- పెద్దపల్లి ఎస్సై మహేష్‌యాదవ్

పెద్దపల్లి, జులై, 25, (మనం ప్రతినిధి): రక్తదా నంచేయండి ప్రాణదా తలు కావాలని పెద్దపల్లి ఎస్సై మ హేష్‌యాదవ్ అన్నారు. వ చ్చేనెల స్వాతంత్ర్య దినో త్స వం సందర్భంగా పోలీస్ శా ఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి జి ల్లా కేంద్రంలో ఆగష్టు 11 నుండి 14వ తేది మధ్యలో మేగా రక్తదాన శిబిరాన్ని ని ర్వహిస్తున్నట్లు ఎస్సై మహే ష్‌యా దవ్ తెలిపారు. ఈకా ర్యక్రమానికి రామగుండం కమీష నర్ రెమా రాజేశ్వరీతో పాటు పలువురు పోలీస్ అధికారులు పా ల్గొం టున్నట్లు ఎస్సై వివరిం చారు. జిల్లా కేంద్రానికి చెందిన యువ త స్వచ్ఛందంగా యు వత అధిక సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయాలని, మీరిచ్చే రక్తం ఆపదలో ఉన్నవారికి ప్రా ణం పోస్తుందని, ప్రతి ఆరు నెలల ఒకసారి రక్తదానం చేయా లని అలా చేయడం వలన ఆరోగ్యపరంగా కూడ మనకు మం చిదని ఎస్సై మహేష్ యాదవ్ పేర్కొన్నారు.

ముస్లింలకు హరీష్‌రావు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

- ఖుత్‌బొద్దిన్ పాషా

మెట్‌పల్లి, జులై, 25, (మనం న్యూస్): ముస్లీంలను ఫ కీరులంటూ సంభోదించి అవమానించిన రాష్ట్ర వైద్య ఆరో గ్యశాఖ మంత్రి హరీష్ రావు వెంటనే భేషరతుగా క్షమాపణలు చెప్పాలని మెట్‌పల్లి మర్కజ్ ఇంతేజామీ కమిటీ మిల్లతే-ఎ-ఇస్లామియ అధ్యక్షుడు మహమ్మద్ ఖుత్‌బొద్దిన్ పాషా డి మాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపి స్తుం డటంతో బిఆర్ఎస్ నాయకులు ముస్లీంలను మభ్యపె ట్టేందుకు కొత్త పథకాలు తెస్తున్నారని వ్యాఖ్యానించారు. 12 శాతం రి జర్వేషన్లు ఇస్తామని చెప్పి తొమ్మిదేళ్ళు గడిచినా ముస్లీంల రిజ ర్వేషన్ల పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వం అంటిముట్టనట్లు వ్యవ హరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మైనార్టీలకు కుట్టుమిషన్ల ఆశ చూపి మరోసారి మోసం చేయాలని చూస్తుం దన్నారు. పట్టణంలో షాదీఖాన పనులు నత్తనడకగా సాగుతు న్నాయని, పలు కార్యక్రమాల్లో మైనారిటీ నాయకులకు సరైన గుర్తింపు ఇవ్వకుండా వారి రాజకీయ ఎదుగుదలను అడ్డుకుం టున్నారని ఆయన విమర్శించారు. ముస్లీంలను ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నారని వారి సంక్షేమం పట్ల ప్రభుత్వం చి న్నచూపు చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లీంల పట్ల సవతి తల్లిప్రేమ చూపుతున్న బీఆర్ఎస్ పార్టీకి రాబోయే ఎన్ని కల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమా వేశంలో మర్కజ్ ఇంతేజామీ కమిటీ మిల్లతే-ఎ-ఇస్లామియ ఉ పాధ్యక్షులు షేక్ సాదక్ హుస్సేన్, మహమ్మద్ సమియుద్దిన్, మైనారిటీ నాయకులు రహీముద్దీన్, మహమ్మద్ ఫెరోజ్, తది తరులు పాల్గొన్నారు.

విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల, జులై, 25, (మనం న్యూస్): రాష్ట్రంలో ఉపా. ధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ జగిత్యాల కార్యాలయాల ముందు మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భం గా తప స్ నాయకులు మాట్లాడుతూ తక్షణమే పిఆర్సి కమిటీ వేయ డంతో పాటు ఐఆర్ వర్తింపజేయాలని, సిపిఎస్ విధానా న్ని ర ద్దు పరచాలని, ఉపాధ్యాయుల బదిలీల ప్రమోషన్ల ప్రక్రి య వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. పట్టణ, మం డల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శనిగరపు రాజేందర్, నాగ మల్ల రమేష్, కొండూరి రజినీకాంత్, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నరేందర్ రా వు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, జిల్లా అధ్యక్షుడు బోన గిరి దేవయ్య, జిల్లా నాయకులు తీగల శ్రీనివాస్, రాచర్ల శ్రీని వాస్, మునీందర్ తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా జైపాల్‌రెడ్డి నియామకం

వీణవంక, జూలై, 25, (మనంన్యూస్) :మండల కాం గ్రెస్ కిసాన్ మోర్చా అధ్యక్షులుగా మండలంలోని బొంతుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు చదువు జైపాల్‌రెడ్డిని మంగళవారం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి నియమించారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ త న నియామకానికి సహకరించిన జిల్లా మాజీ పార్లమెంట్ స భ్యులు పొన్నం ప్రభాకర్ ,జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్య నా రాణ, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ కు ప్ర త్యేక కృతజ్ఞతలు తెలిపారు. జైపాల్‌రెడ్డి నియామకం పట్ల మం డల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

తిరుపతిలో చేపట్టిన పనులపై స్మార్ట్ సిటీ బోర్డ్ సమావేశం

తిరుపతి కార్పొరేషన్, జూలై 25, మనం న్యూస్ : తిరుపతి స్మార్ట్ సిటీ తరుపున చేపట్టిన అభివృద్ధి పనులపై తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ 31వ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం మంగళవారం జరిగిందని స్మార్ట్ సిటీ సి.ఇ.ఓ, మేనేజింగ్ డైరెక్టర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత తెలిపారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులపై డైరెక్టర్లతో ప్రత్యక్షంగాను, వర్చువల్ మీటింగు ద్వారా మంగళవారం తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సమావేశం జరిగింది. వర్చువల్ మీటింగ్ ద్వారా తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మెన్, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి అధ్యక్షత వహించారు. తిరుపతి సి.ఇ.ఓ ఎం.డి హరిత ఐఏఎస్ ఈ సందర్భంగా తిరుపతిలో జరుగుతున్న ప్రాజెక్టుల వివరాలను వివరించారు. సిటిసి భవన నిర్మాణము వేగవంతంగా జరుగుతున్నదని, అదే విధంగా మల్టి లెవల్ కార్ పార్కింగ్ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్యంగా శ్రీనివాససేతు తుది దశ పనుల గురించి వివరిస్తూ ఈ నెలఖారు కంతా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు మంజూరు అయిన పనులలో 181 కోట్లు విలువ చేసే 60 పనులు పూర్తి చేయడం జరిగిందని, 1431 కోట్లు విలువ చేసే మరో 37 పనులు వివిధ దశల్లో వున్నాయని హరిత ఐఏఎస్ వివరించారు. ఈ సమావేశంలో వర్చువల్ మీటింగ్ ద్వారా స్మార్ట్ సిటీ డైరెక్టర్స్ తిరుపతి జిల్లా పోలీస్ ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, టిటిడి జెఈఓ సదా భార్గవి, డిల్లీ నుండి భారత ప్రభుత్వ నామినీ డైరెక్టర్ విజయకుమార్, తుడా వీసి హరికృష్ణ, ఇండిపెండెంట్ డైరెక్టర్స్ డాక్టర్ రామచంద్రా రెడ్డి, డాక్టర్ రమాశ్రీ, జి.ఎం చంద్రమౌళీ, ఎంఈ చంద్రశేఖర్, ఏయి కామ్ ప్రతినిధి భాలాజీ పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమం ఒక అద్భుతమైన పథకం

- ఎయంసి ఛైర్మెన్ కమలాకర్ రెడ్డి

పెనుమూరు, జూలై 25, మనం న్యూస్ :జగనన్న సురక్ష కార్యక్రమం ఒక అద్భుమైన పథకమని పెనుమురు మార్కెట్ కమిటీ చైర్మన్ బండి కమలాకర్ రెడ్డి అన్నారు.పెనుమూరు మండలం పెనుమూరు సచివాలయం వద్ద మంగళవారం నాడుజగనన్న సురక్ష పథకం మండల అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై . ఎస్.ఆర్.సి పి. మండల కన్వీనర్ కామసాని విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా వాలంటీర్లు గడపగడపకు వద్దకు వెళ్లి ప్రజలకు ఎటువంటి సౌకర్యాలు కావాలో అడిగి తెలుసుకుంటూ వారికి కావలసిన 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందజేసే కార్యక్రమమని దీని ద్వారా అనేకమంది పేద ప్రజలకు ఉచితంగా సర్టిఫికేట్లు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కళావతి, సంబంధిత అధికారు లు,ప్రజాప్రతినిధులు సచివాలయ కన్వీనర్లు, జగనన్న సురక్ష నోడల్ అధికారులు, సెక్రటరీలు సచివాలయం సిబ్బంది,సచివాలయం కన్వీన ర్లు,వాలంటీర్లు, గృహ సారధులు,, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 1 నుండి 31వ తేదీ వరకు శ్రీవారి పుష్కరిణి మూత

తిరుమల, జూలై 25, మనం న్యూస్: తిరుమలలోశ్రీవారిఆలయం వద్ద గలపుష్కరిణిలో నీటిని పూర్తిగా తొలగించి పైపులైన్ల మరమ్మతులు, సివిల్ పనులు చేపట్టేందుకు గాను ఆగస్టు 1 నుండి 31వ తేదీ వరకుపుష్కరిణిని మూసివేస్తారు. ఈ కారణంగా నెల రోజుల పాటు పుష్కరిణి హారతి ఉండదు. సాధారణంగా స్వామి పుష్కరిణిలో నీరు నిల్వ ఉండే అవకాశం లేదు. పుష్కరిణిలోని నీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించేందుకు అత్యుత్తమ రీసైక్లింగ్ వ్యవస్థ అందుబాటులో ఉంది. నిరంతరాయంగా కొంత శాతం చొప్పున నీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగిస్తారు. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఒక నెల రోజుల పాటు పుష్కరిణిలో నీటిని తొలగించి చిన్న చిన్న మరమ్మతులను పూర్తి చేస్తారు. పుష్కరిణి మరమ్మతుల కోసం మొదటి పది రోజుల పాటు నీటిని తొలగిస్తారు. ఆ తరువాత పది రోజులు మరమ్మతులు ఏవైనా ఉంటే పూర్తి చేస్తారు. చివరి పది రోజులు పుష్కరిణిలో నీటిని నింపి పూర్తిగా సిద్ధం చేస్తారు. పుష్కరిణిలోని నీటి పిహెచ్ విలువ 7 ఉండేలా చూస్తారు. టీటీడీ వాటర్ వరక్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ పనులు చేపడతారు.

వనమా ఎన్నిక చెల్లదు

- హైకోర్టు సంచలన తీర్పు
- ఎన్నికల అఫిడవిట్ లో తప్పుడు సమాచారం ఇచ్చారని అభియోగం
- వనమా ఎన్నికపై తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన మాజీ ఎంఎల్ఏ జలగం వెంకటరావు
- తీర్పు ఇచ్చిన సమయం నుండి వనమాను ఎంఎల్ఏగా పరిగణించరాదు
- 2018 నుండి జలగంను ఎంఎల్ఏగా పరిగణించాలని హైకోర్టు తీర్పు

భద్రాద్రి కొత్తగూడెం, జూలై 25 (మనం ప్రతినిధి)ః కొత్తగూడెం నియోజకవర్గ ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావుపై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేసింది. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన వనమా వెంకటేశ్వరరావు తాను ఎన్నికల కమీషన్‌కు సమర్పించిన అఫిడవిట్ లో తప్పుడు సమాచారం సమర్పించారని, ఈ కారణంగా వనమాను అనర్హుడిగా ప్రకటించాలని, 2018 ఎన్నికల్లో వనమాపై టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసి రెండవ స్థానంలో నిలిచి స్వల్ప తేడాతో ఓడిపోయిన మాజీ ఎంఎల్ఏ జలగం వెంకటరావు 2019లో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రెండేళ్ళ పాటు కరోనా ప్రభావంతో కోర్టులు పాక్షికంగా పనిచేసిన సందర్భం, ఇతరత్రా కారణాలతో ఈ కేసు సుదీర్ఘకాలంగా నడిచి చివరకు మంగళవారం వనమాను అనర్హుడిగా ప్రకటిస్తూ, 5 లక్షల రూపాయల జరిమానా విధిస్తూ హైకోర్టు తన తీర్పు వెలువరించింది. కాగా కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించిన వనమా టిఆర్ఎస్‌లో చేరి ప్రస్తుతం బిఆర్ఎస్ ఎంఎల్ఏగా కొనసాగుతున్నారు. ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ లో తప్పుడు వివరాలు సమర్పించారని, తనపై వేసిన పిటిషన్ ను డిస్మిస్ చేయాలని వనమా హైకోర్టును ఆశ్రయించారు. కానీ అప్పటి న్యాయమూర్తి జస్టిస్ అభిషేక్ రెడ్డి వనమా అభ్యర్థినతో ఏకీభవించలేదు. దీంతో ఈ వ్యవహారం సుప్రీం వరకు వెళ్ళింది. సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ 2021 నవంబర్ లో కేసును విచారించి, ఈ కేసు విషయమై తెలంగాణా హైకోర్టునే ఆశ్రయించాలని ఆదేశించారు. తిరిగి ఈ కేసు తెలంగాణ హైకోర్టులో విచారణకు వచ్చింది. చివరకు మంగళవారం వెలువరించిన తీర్పులో 2018 ఎన్నికలలో వనమా చేతిలో ఓటమి చవిచూసి రెండవ స్థానంలో నిలిచిన కొత్తగూడెం మాజీ ఎంఎల్ఏ జలగం వెంకటరావును 2018 నుండి ఎంఎల్ఏగా పరిగణించాలని, తీర్పు వెలువడిన సమయం నుండి వనమా ఎంఎల్ఏ గా అనర్హుడని స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కేవలం 4 నెలల సమయమే ఉన్న ఈ తరుణంలో హైకోర్టు తీర్పు తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. ఇదిలా ఉండగా 2018 నుండి ఎంఎల్ఏ హోదా అనుభవించిన వనమా ప్రభుత్వం నుండి పొందిన లబ్ది రికవరీ జరిగే అవకాశం ఉందని, ఇదే సమయంలో ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చినందుకు మరో ఐదేళ్ల పాటు ఏ ఎన్నికల్లో కూడా పాల్గొనే అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

అప్పీలుకు వెళ్తాం....

హైకోర్టు తీర్పు వెలువడిన వెంటనే వనమా అభిమానులు పాతపాల్వంచలోని ఆయన స్వగృహంలో అత్యవసరంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన అనర్హత తీర్పును గౌరవిస్తున్నామని, అదే సమయంలో తీర్పుపై అప్పీలుకు వెళతామని వనమా వర్గీయులు మీడియాకు వివరించారు. వనమా ప్రజాబలంతో గెలిచిన ప్రజాదరణ ఉన్న నాయకుడని, సాంకేతికంగా జరిగిన పొరపాటుపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, వనమా అభిమానులు అధైర్యపడవద్దని సూచించారు.

సంబురాలు చేసుకుంటున్న జలగం అభిమానులు...

ఎంఎల్ఏ వనమాపై అనర్హత పిటీషన్ వేసి విజయం సాధించి హైకోర్టు తీర్పుతో 2018 నుండి ఎంఎల్ఏగా పరిగణించబడిన జలగం వెంకటరావు అభిమానులు కొత్తగూడెం నియోజకవర్గంలో జోరువానను సైతం లెక్క చేయకుండా రోడ్లపైకి వచ్చి సంబురాలు జరుపుకున్నారు. ఆలస్యం కావచ్చు కానీ ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని జలగం హయాంలో కొత్తగూడెం వేగంగా అభివృద్ధి చెందిందని ఇకముందు కూడా కొత్తగూడెం నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుంటుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కేసు విషయమై రాష్ట్రంలో చిత్రమైన పరిస్థితి నెలకొందని చెప్పుకోవచ్చు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వనమాపై, అప్పటి వరకు టిఆర్ఎస్ ఎంఎల్ఏగా కొనసాగుతున్న జలగం వెంకటరావు, టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి చవిచూసారు. జలగంపై గెలిచిన వనమా గెలిచిన వెంటనే టిఆర్ఎస్ లో చేరి బిఆర్ఎస్ ఎంఎల్ఏగా కొనసాగుతున్నారు. ఇప్పుడు ఇద్దరికీ పార్టీ పెద్ద సిఎం కెసిఆరే కావడం విశేషం. ఏదిఏమైనా తెలంగాణ చరిత్రలో ఇదో ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోతుందని చెప్పుకోవచ్చు.

ఫీవర్ సర్వేలో ఏవైనా లక్షణాలు వుంటే వెంటనే వైద్య పరీక్షలు చేయాలి

- జిల్లా కలెక్టర్

తిరుపతిటౌన్, జూలై 25, మనం న్యూస్: జిల్లాలో డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయి, ప్రస్తుతం జరుగుతున్న ఫీవర్ సర్వే లో జ్వరం లక్షణాలు వుంటే వెంటనే వైద్య పరీక్షలు చేపట్టి చికిత్స అందించా లని జిల్లా కలెక్టర్ కె వెంకట రమణా రెడ్డి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించగా, డివిజన్ , మండల స్థాయి అధికారులు వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డెంగ్యూ , మలేరియా కేసులు నమోదు అవుతున్నాయి, ఫీవర్ సర్వే గత మూడు రోజులుగా వాలింటర్ , ఆశా , ఏ ఎన్ ఎం లు చేపడుతున్నారు, పుత్తూరు , అలాగే అర్బన్ ప్రాంతాల్లో సర్వే చాలా నిదానంగా జరుగుతున్నది, ఎంపిడిఓ లు పూర్తి మానిటర్ చేయడం జరగాలి అన్నారు. సర్వే లో లక్షణాలు వుంటే ఇప్పటికే మీకు కిట్లు ఇవ్వడం జరిగింది వెంటనే పరీక్షలు చేపట్టి వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. ఐసిడిఎస్ అధికారులు రక్త హీనత గల గర్భిణీలు, చిన్నపిల్లల పై దృష్టి పెట్టి పౌష్టికాహారం, ఐఎఫ్ఏ మందులు అందించాలని అన్నారు. ఎక్కువ అనీమియా వున్న అంగన్ వాడి కేంద్రాల పర్యటన తరచూ చేపట్టాలని అన్నారు. ఉపాధి హామీ పనులు జాబ్ కార్డులు వున్నవారికి ఉపాధి కల్పించాలి, ఇప్పటివరకు ప్లాంటేషన్ 2085 ఎకరాలకు మంజూరు ఇచ్చిన వాటి పిట్టింగ్ ఈ వారం లో పూర్తి చేయాలి అన్నారు. ఉద్యాన పంటలు ప్రోత్సాహం పై నిర్దేశించిన లక్ష్యాలకు అంచనాలు పూర్తిచేయాలి అన్నారు. స్పందన లో అందిన వినతులు అర్థవంతం గా పరిష్కారం చూపనవి ఆడిట్ లో ఓపెన్ అవుతున్నాయి, ఓపెన్ అయినవి సంబంధిత పిర్యాదు దారు వద్దకు అధికారులు వెళ్ళి పరిష్కరించాలని అన్నారు. జిల్లా జగనన్న సురక్ష క్యాంపులు మరో రెండు రోజుల్లో పూర్తి కానున్నాయి అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు సచివాలయా లు, ఆర్ బికేలు, విలేజ్ హెల్త్ సెంటర్లు పూర్తి అయినవి ఎప్పటికప్పుడు సంబంధిత శాఖలకు అప్పగించాలి అన్నారు. పూర్తి కావస్తున్నవి ఈ నెలకు ఆఖరు నాటికి పూర్తి చేసి అప్పంగించాలని అన్నారు. పనులు జరిగిన బిల్లులు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం అందిన వినతులుకు మంజూరు అయిన పనులు వేగవంతం చేయాలని సూచించారు. కలెక్టరేట్ నుండి డి ఎల్ డి వో లు సుశీల దేవి, ఆదిశేష రెడ్డి, పంచాయితీ రాజ్ ఇంజనీర్ శంకర నారాయణ, పిడి లు డ్వామా శ్రీనివాస ప్రసాద్, హౌసింగ్ వెంకటేశ్వర రావు, ఐసిడిఎస్ జయలక్ష్మి, డిఎంహెచ్ఓ శ్రీహరి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్ రావు , జిల్లా అధికారులు పాల్గొనగా వర్చువల్ లో డివిజన్ ,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో 3 ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లను ప్రారంభించిన సీఎం

- బైరెడ్డిపల్లి, గంగవరం, సోమలలో ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్ ల ఏర్పాటు జిల్లాలో పండించిన ఉద్యాన పంటలకు బెంగళూరులో మంచి డిమాండ్
- రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా 19 కలెక్షన్ సెంటర్లు
- జిల్లా కలెక్టర్
- కోట మండలానికి అదనంగా ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేయండి
- పలమనేరు ఎంఎల్ఏ

చిత్తూరు, జూలై 25, మనం న్యూస్ : ఉద్యాన రైతులను ప్రోత్సహించడంలో భాగంగా జిల్లాలో బైరెడ్డిపల్లి, గంగవరం, సోమలలో ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్ లను ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం రూ.110 కోట్లతో 20 ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్ లను తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుండి ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. జిల్లా సచివాలయం నుండి ఈ కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటుపలమనేరు శాసన సభ్యులు వెంకటగౌడ్, రాష్ట్ర విదేశీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు జ్ఞానేంద్ర రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, తదితరులు, ఎఫ్ పి ఓ లు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరిస్తూ జిల్లాలో ఉద్యాన పంట సాగుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నవని, ఉద్యాన రైతులు పండించిన పంటకు జిల్లాకు అతి సమీపంలో గల బెంగళూరులో మార్కెటింగ్ కు మంచి డిమాండ్ ఉన్నదని, గంగవరం, బైరెడ్డిపల్లి, సోమలలో ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్ (పిహెచ్‌సి)లను ప్రారంభించుకున్నామని, ఒక్కొక్క ద్వారా వెయ్యి మంది ఉద్యాన రైతులు లబ్ధి పొందనున్నారని, గంగ వరం,బైరెడ్డిపల్లి, సోమలలో గల ఒక్కొక్క ఎఫ్ పిఓల ద్వారా ప్రస్తుతం దాదాపు 500 మంది రైతులు రిజిస్టర్ అయి ఉన్నారని, రానున్న కాలంలో ఇంకా అధిక సంఖ్య లో రైతులు లబ్ధి పొందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు పంట పండించిన అనంతరం వాటిని నిల్వ చేసుకునేందుకు, మార్కెటింగ్‌కు వీలుగా జిల్లాలో 64 ఆర్ బి కె లకు అనుసంధానంగా ఒక్కొక్క కలెక్షన్ సెంటర్ రూ.15 లక్షలతో మొత్తం 17 కలెక్షన్ సెంటర్లను రూ.2.55 కోట్లతో నిర్మించడం జరిగిందని, వీటి ద్వారా పండ్లు, కూరగాయలు పండించే 6,827 మంది రైతులు లబ్ధి పొందడం జరుగుతుందని, రిలయన్స్, మోర్ వంటి వ్యాపార సంస్థల ద్వారా మార్కెటింగ్‌కు అవకాశం కల్పించ డం జరుగుతున్నదని, మరో 2 కలెక్షన్ సెంటర్ల నిర్మాణం త్వరలో పూర్తి అవుతుందని తెలిపారు. పలమనేరు ఎంఎల్ ఏ మాట్లాడుతూ పలమనేరు నియోజకవర్గంలోని బైరెడ్డిపల్లి, గంగవరం మండలాలలో ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, దీని ద్వారా దాదాపు 2 వేల మంది ఉద్యాన రైతులు ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధి పొందనున్నారని తెలిపారు. ప్రతి రోజూ దాదాపు 225 టన్నుల పండ్లు, కూరగాయలు పలమనేరు నుండి పక్క రాష్ట్రాలకు ఎగుమతి అవుతుందని తెలిపారు. నియోజకవర్గంలో బీన్స్, టమోటా, బంగాళాదుంప, వంకాయ, టమోటా, బెండకాయ, బీరకాయ, ముల్లంగి వంటి 20 రకాల పంటలు పండితున్నాయని, వి.కోటలో అదనంగా ఒక ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని మండల రైతుల తరపున ఎం ఎల్ ఏ ముఖ్యమంత్రిని కోరారు.

వేటగాళ్ళ ఉచ్చులో పడి చిరుత మృతి



రామకుప్పం, జూలై 25, మనం న్యూస్ : రామకుప్పం మండలం పెద్దురు గ్రామ పంచాయితీ అటవీ ప్రాంతంలో చిరుతపులి వేటగాళ్లు ఉచ్చులో పడి మృతి చెందినట్లు మంగళవారం స్థానికులు తెలిపారు రామకుప్పం వానీయంబాడీ డబల్ రోడ్డులోని కర్నాలు పట్టు తాండా మలుపు నుండి పెద్దురు గ్రామానికి మధ్య అటవీప్రాంతంలో ఈ సంఘటన జరిగింది పశువులు కాపర్లు గుర్తించి అటవీ ఆదికార్లకు తెలియ జేయడంతో హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకొని స్థానికులతో విచారణ జరిపి కేసు నమోదు చేసి మరణించిన చిరుతను పరీక్షలు నిమిత్తం కుప్పం తరలించారు ఈ అటవీప్రాంతంలో వేటగాళ్లు దుప్పేలు కుందేళ్లు కోసం ఉచ్చు ఏర్పాటు చేయడంతో చిరుత ఉచ్చులో పడి మరణించి ఉండవచ్చని స్థానుకులు తెలియజేశారు అటవీ ఆదికార్లు అటవీప్రాంతంలో వన్యమృగా లను వేటాడడం చట్టరీత్యానేరమని నేరగాళ్లని పట్టుకొని కేసునమోదు చేస్తామని స్థానికులతో హెచ్చరించినట్లు తెలిసింది

తిరుపతిలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

- టీఎన్ఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్, పిఆర్ఎస్ఎఫ్
- స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు ఇచ్చిన ఎస్వి యూనివర్సిటీ విద్యార్థులు

తిరుపతి, జూలై 25, మనం న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ తిరుపలో విజయవంత అయిందని విద్యార్థి సంఘాల నాయకులు తెలియచేసారు.తిరుపతి లోని ప్రయివేట్ స్కూల్, కాలేజ్,విద్యాసంస్థల వారు స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు తెలపడంతో తిరుపతి జిల్లా వ్యాప్తంగా శాంతి యుతంగా బంద్ వజయవంతం అయింది అన్నారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బండి చలపతి, పిఆర్ ఎస్ఎఫ్ నాయకులు సుంకు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రములో ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయడానికి, విద్యార్థుల సమస్యలను పరిస్కారం కోసం బంద్‌కి పిలుపునిస్తే రాష్ట్రములో కొన్ని చోట్ల అక్రమ అరెస్టులు చేయడం జగన్ ప్రభుత్వానికి బుద్ధిలేదన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను తక్షణమే పంపిణీ చేయాలిప్ర భుత్వ పాఠశాలల విలీనాన్ని విరమించుకోవాలి .ఏకోపాధ్యాయ పాఠశాలలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలి. ఇంటర్మీడి యట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగిం చాలి, హాస్టల్ విద్యార్థులకు పెరిగిన నిత్యవసర ధరలకు అనుగునంగా మెస్ ,కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి. కార్పొరేట్ కళాశాలలో, పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి, పెండింగ్‌లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల నిధులను తక్షణమే విడుద చేయాలి, డిగ్రీ విద్యా విధానంలో ప్రవేశ పెడుతున్న మేజర్, మైనర్ సబ్జెక్టు విధానాన్ని విరమించుకో వాలి, విశ్వ విద్యాలయాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి. ప్రతి విశ్వవిద్యాలయాల అభివృద్ధికి 200 కోట్లు నిధులు కేటాయించాలి. రాజకీయ జోక్యా న్ని నివారించి యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడాలి, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకి మెగా డీఎస్సీ నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రామ కృష్ణ,నగర అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, యూనివర్సిటీ ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు సుందర్, జిల్లా నాయకు లు ప్రవీణ్, నవీన్, చంద్ర నాయక్, వేణు, సురేంద్ర, తేజ, హరి, ప్రసాద్, శంకర్, సురేష్ నాయక్, ప్రీతి, నాగేంద్ర పిఆర్ఎస్ఎఫ్ నాయకులు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి

- పరిశుభ్రత, డ్రై డే గురించి అవగాహన కల్పించాలి
- జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

ఖమ్మం, జూలై 25 (మనం బ్యూరో): విద్యా, వైద్యం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి, కోట్లాది రూపాయలు వెచ్చించి, అన్ని విధాలా అభివృద్ధి చేస్తుందని జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్ అన్నారు. మంగళవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజాపరిషత్ ప్రత్యేక సాధారణ సర్వసభ్య సమావేశాన్ని చైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం వైద్య, విద్య పరంగా ఎంతో అభివృద్ధి చెందినదని అన్నారు. సబ్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పించి, పేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. పరిశుభ్రత, డ్రై డే గురించి ప్రజల్లో ప్రజాప్రతినిధులు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రకృతి కరుణించిందని, వర్షాలు పడుతుండడంతో చెరువులు, కుంటలు నిండు కుండల్లా మారాయని అన్నారు. త్రాగు నీటి సమస్య ఎదురయ్యేది లేదని ఆయన తెలిపారు. మన ఊరు-మన బడి కార్యక్రమంతో కార్పోరేట్ పాఠశాలల కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలు మారాయని అన్నారు. అన్ని మౌళిక వసతులు, నిష్ణాతులైన ఉపాధ్యాయులతో పిల్లలకు ఉచిత, నాణ్యమైన విద్య లభిస్తున్నదని ఆయన తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని చైర్మన్ అన్నారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం చేపట్టే డ్రైడే కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలన్నారు. డ్రైడే అంటే కేవలం పరిశుభ్రంగా వుండడం, మొక్కలు నాటడమే కాదని, ఇల్లు, పరిసరాల్లో పరిశుభ్రత, నీటి నిల్వలు లేకుండా చూడడం, దోమలు అభివృద్ధి చెందకుండా చూడడం అన్నారు. డెంగ్యూ పై అధికారులు అందరు అవగాహన కల్గి వుండాలని, ప్రజల్లో దోమల నియంత్రణపై అవగాహన కల్పించడం చేయాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు డ్రైడే పాలొగని, ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. ఫాగింగ్ యంత్రాల ఆవశ్యకతపై ప్రతిపాదనలు సమర్పిస్తే, సమకూర్చుటకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని అన్ని సబ్ సెంటర్లకు ప్రభుత్వ భవనాలు మంజూరు అయినట్లు, 30 సబ్ సెంటర్ల నిర్మాణాలు పూర్తికాగా, 56 భవనాల నిర్మాణం ప్రగతిలో వుందని తెలిపారు. జిల్లాలో మన ఉరు-మన బడి క్రింద 426 పాఠశాలలు మెదటి విడతగా ఎంపిక చేసి, 177 పాఠశాలల పనులు పూర్తి అయినట్లు తెలిపారు. 101 పాఠశాలల్లో పెయింటింగ్ పనులు కావాల్సివుందని, 76 పాఠశాలల్లో పెయింటింగ్ పనులతో సహా పూర్తికాగా, 57 పాఠశాలలు పునః ప్రారంభం చేసినట్లు, 209 పాఠశాలల్లో సివిల్ పనులు పూర్తికాగా, ఇప్పటివరకు రూ. 32 కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన అన్నారు. పనులు పూర్తయితే, డ్యూయల్ డేస్కులు వస్తాయని, త్వరితగతిన పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం గడిచిన 9 సంవత్సరాల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గణనీయమైన ప్రగతి సాధించామని, రాబోయో రోజుల్లో సైతం అదే ఒరవడితో ముందుకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల, రెవెన్యూ అదనపు కలెక్టర్లు బదిలీపై వెళ్లిన వారి సేవలను కొనియాడుతూ, జిల్లాకు కేటాయించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో కార్పోరేటు స్థాయిలో సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయం నిర్మించుకోవడం, మంచి పరిపాలన సౌలభ్యం అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో వైద్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధకనబర్చి అత్యాధునికమైన వైద్య పరికరాలను సమకూర్చి రూపాయి ఖర్చు లేకుండా అన్ని రకాల వైద్య సేవలందించడం జరుగుతుందన్నారు. వైద్య చికిత్సకు ఇతర జిల్లాల నుండి మన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రావడం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జిల్లాకు వైద్య కళాశాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండే 100 వైద్య విద్యార్థుల అడ్మిషన్లు జరుగుతాయన్నారు. సమావేశంలో పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల స్థాయి పెంచి అన్ని వసతుల కల్పన చేస్తున్నట్లు తెలిపారు. వైద్య విధాన ఆసుపత్రులకు నూతన భవనాలు మంజూరుచేసి, నిర్మాణాలు చేపట్టినట్లు ఆయన అన్నారు. లక్షణాలు లేకుండా డెంగ్యూ వస్తున్నట్లు, ఈ దిశగా వైద్య ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసి, సర్పంచ్, పంచాయితి కార్యదర్శులను అప్రమత్తం చేయాలన్నారు. ఫాగింగ్, ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన కిట్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో వుంచాలన్నారు. ప్రభుత్వ చర్యలతో సీజనల్ వ్యాధులు నియంత్రణలో వున్నాయని ఆయన తెలిపారు. ఇప్పుడిప్పుడే వర్షాలు ప్రారంభం అయ్యాయని, వైద్య ఆరోగ్య, పంచాయితీరాజ్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఎమ్మెల్యే అన్నారు. సమావేశంలో ఖమ్మం జిల్లా పది సంవత్సరాల అభివృద్ధిపై రూపొందించిన బుక్ లెట్, డెంగ్యూ పై అవగాహన, నియంత్రణ చర్యల గురించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, శిక్షణ సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జెడ్పి సీఇఓ వి.వి. అప్పారావు, జిల్లా అధికారులు, ఎంపిపిలు, జడ్పీటిసిలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐబిఐటిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ఖమ్మం, జూలై 25 (మనం న్యూస్) : ఖమ్మం నగరంలోని యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల లో 2019-2023 సంవత్సరపు విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్స్ సురభి, కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ బ్రాంచ్ ఏదైనా చేరవలసిన లక్ష్యాన్ని మరువకూడదు. జీవితమే ఒక పోరాటమని, ప్రతి రోజు ఏదో ఒక సమస్యతో పోరాడుతుంటామని, క్రియాశీలక వ్యక్తిత్వాన్ని అలవర్చుకొని అవరోధాలను అధికమించాలని తెలిపారు. సమాజంలో ఉన్నతంగా ఉండాలంటే శాస్త్ర సాంకేతిక రంగంలో రాబోయే మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షితులై ఉండాలని అన్నారు. ఒకప్పుడు సి.ఎ.సిలో ఒక గ్రూప్ మాత్రమే కలదు. కాని ఇప్పుడు బి.టెక్.,లో సి.యస్.సి.. ఎ.ఐ, యమ్.యల్., డాటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ ఇలా సి.యస్.సి లోనే మరెన్నో గ్రూపులు చేరాయన్నారు. విద్యార్థులు వాటికి అనుగుణంగా తమను మార్చుకోవాలన్నారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్స్ సురభి మాట్లాడుతూ విద్యార్థులు డబ్బు వెనుక పరుగెత్తకుండా నూతన ఆవిష్కరణలపై దృష్టి పెడితే అవే డబ్బును తెచ్చి పెడతాయన్నారు. లక్ష్యాన్ని పెద్దదిగా పెట్టుకొని దానిని సాధించేందుకు భౌతికంగా దృఢంగా ఉంటే మానసికంగా కూడా అభివృద్ధి చెందుతామని, జీవితంలో ప్రణాళికలను ఏర్పర్చుకొని దానిని పొందే వరకు శ్రమించాలని తెలియచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రత్యేకమైన నైపుణ్యాలను పెంపొందించుకొని దేశ భవిష్యత్తుకు తోడ్పడతారని ప్రతిజ్ఞ చేశారు. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు కోరిక మన్నించి ఈ గ్రాడ్యుయేషన్‌డేకి అనుమతించడం జరిగింది. విద్యార్థులు నైపుణ్యంతో కూడిన విద్య నేర్చుకున్నపుడే ఆ విద్యకు సార్థకత నెరవేరుతుందన్నారు. మా కళాశాల విద్యార్థులు అందరూ చదువుతో పాటు యమ్.ఎన్.సి.కంపెనీలలో ఉద్యోగం సాధించాలి అన్నది మా లక్ష్యమని అన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి మాట్లాడుతూ మా విద్యార్థులు 293+ ప్లేస్మెంట్లు సాధించి కళాశాల గర్వపడే స్థాయికి తెచ్చినందుకు వారికి అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కనీసం ఒక ఉద్యోగంతో కళాశాలను వీడాలన్నదే లక్ష్యమని ఆ దిశగా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్లేస్మెంటుకు తగిన శిక్షణ అందించడం మా ప్రత్యేకత అన్నారు. ఇప్పటి వరకు 293+ ప్లేస్మెంట్స్ సాధించి కళాశాల చరిత్రలో అధిక ప్లేస్మెంట్స్ సాధించినందుకు టి.పి.ఒ. సభ్యులకు, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ గంధం శ్రీనివాసరావు, ఎకడమిక్ డైరెక్టర్స్, డ్రా ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డ్రా జి. సుభాష్ చందర్, డ్రా జి. రవీంద్రబాబు, మరియు వివిధ విభాగాల హెచ్.ఒ.డిలు తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి జలదిగ్బంధనమైన గృహాలు

- రోడ్డుకు సైడ్ కాలువలు లేకపోవడమే కారణం అంటున్న గ్రామస్తులు

తిరుమలాయపాలెం, జూలై 25 (మనం న్యూస్): పైన కనిపించేది గోదావరి ముప్పు పరివాహక ప్రాంతం అనుకుంటున్నారా... కాదండోయ్ అది మన పాలేరు నియోజకవర్గంలోని ఒక గ్రామం. ఇప్పటివరకు అతి తక్కువ వర్షాలు కురిసినటువంటి గ్రామం ఏదైనా ఉందంటే ఆ గ్రామమే. ఈ తేలికపాటి వర్షానికి గృహాలు జలదిగ్బంధనమై ఓ వీధి మొత్తం పడుకోలేక ఇంట్లో నుంచి బయటికి వెళ్లలేక బిక్కుబిక్కుమంటున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమో లేక అధికారులు నిర్లక్ష్యమో కాని సైడ్ కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని కాకరవాయి గ్రామంలో ఆరు నెలల క్రితం 4వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణం చేశారు. సైడ్ కాలవ నిర్మాణం మర్చిపోయారో ఏమో కానీ ఆ వీధిలోని వర్షపు నీరంతా ఇండ్లలోకి చేరి నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్ల నుంచి బయటికి వెళ్లలేక, ఇంట్లో ఉండలేక బిక్కు బిక్కు మంటున్నారు. విష సర్పాలు సైతం ఇండ్లలోకి చేరుతున్నాయని భయభ్రాంతులకు గురవుతున్నారు. వెంటనే ఖమ్మం జిల్లా కలెక్టర్ వీ.పి గౌతమ్, ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, సంబంధిత నాయకులు, అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం అందించాలని కోరుతున్నారు.

అభివృద్ధి సంక్షేమాన్ని చూసే బిఆర్ఎస్‌లో చేరికలు

బూర్గంపహాడ్, జూలై 25 (మనం న్యూస్): బూర్గంపహాడ్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ 10 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరాయి. వారికి కప్పి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు గులాబీ కండువా స్వాగతించారు. మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ యాకూబ్ పాషాతోపాటు మరికొంతమంది రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన 10 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా కాంతారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి నాయకులు బిఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని అన్నారు.

నా దిష్టిబొమ్మ దహనం చేయటమంటే భద్రాచలం ప్రాంత ప్రజాభివృద్ధిని దహనం చేయటమే

- అబద్ధపు హామీలతో పచ్చిగా మోసం చేసింది బీఆర్ఎస్ నాయకులే
- భద్రాచలం ఎంఎల్ఏ పొదెం వీరయ్య

భద్రాచలం, జూలై 25 (మనం న్యూస్) : తన దిష్టిబొమ్మనుదహనం చేయడమంటే భద్రాచలం అభివృద్ధిని దహనం చేయడమేనని భద్రాచలం ఎంఎల్ఏ పొదెం వీరయ్య పేర్కొన్నారు. జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ తెల్లం వెంకట్రావుతో కలిసి ఎంఎల్ఏ భద్రాచలం పట్టణ గోదారి కరకట్ట ప్రాంతానికి వెళ్లి, గోదావరి వరద పరిశీలించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు ఊర్లోని వరద నీటిని స్లూయిస్ నుండి మోటార్ల ద్వారా గోదావరి నదిలోకి లిఫ్ట్ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఊర్లోనే డ్రైన్ వాటర్ స్లూయిస్ నుండి మోటార్ల ద్వారా గోదావరి నదిలోకి మోటార్ల సాయంతో పంపించాలని, ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఎగువ ప్రాంతాల్లో పడుతున్న వర్షాలు పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వల్ల భద్రాచలం ప్రాంతానికి ఎంత మేరా నీరు రావచ్చని అధికారులు అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి గోదావరి వరద బాధితుల కోసం నన్నపనేని మోహన్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు సందర్శించి, అక్కడ ప్రజలకు అందుతున్న వసతుల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి పత్రికా ప్రతినిధులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలం ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించిందని, 100 కోట్లు, 1000 కోట్లు అంటూ అబద్ధపు హామీలతో ఇక్కడి ప్రాంత ప్రజలను గోదావరి వరదల్లో ముంచారని విమర్శించారు. భద్రాచలం బిఆర్ఎస్ నాయకులు ప్రతిపక్ష ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేస్తున్నారంటే, ప్రజల సమస్యల గురించి కెసిఆర్ ని అడిగే దమ్ము ధైర్యం లేక వారు ఇలాంటి పిచ్చి పనులు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. భద్రాచలం పట్టణం ఈరోజు 40 అడుగులకే మునిగిపోయే పరిస్థితి వచ్చిందంటే, అది టిఆర్ఎస్ ప్రభుత్వ ఘనత అని. బిఆర్ఎస్ నాయకులకు, బిఆర్ఎస్ మంత్రులకు భద్రాచలం ప్రాంతంపైన గాని ఇక్కడ ప్రజలపైన గాని బాధ్యత లేదని, కేవలం కల్లబొల్లి మాటలు చెబుతూ షో రాజకీయాలు చేసేందుకే ఈ ప్రాంతానికి వస్తున్నారని అన్నారు. జిల్లా మంత్రిగా ఉన్న పువ్వాడ అజయ్ కుమార్ ఇక్కడే పుట్టా ,ఇక్కడే పెరిగాని చెప్పుకోవడం, వరదల టైంలో వచ్చి షో చేయటం తప్ప ఇక్కడ ప్రజలు పడుతున్న సమస్యల గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన విఫలమయ్యారు. భద్రాచలం ప్రాంత సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ఇచ్చిన హామీల గురించి సీఎంతో మాట్లాడేందుకు నేను సిద్ధంగా ఉన్నా, నాతోపాటుగా బాధ్యత తీసుకునేందుకు జిల్లా మంత్రి వస్తారా లేదా ఎంపీ గారు వస్తారా లేదా ఇక్కడ బిఆర్ఎస్ నాయకులు వస్తారా? ధైర్యం చేసుకొని చెప్పండి. భద్రాచలం నియోజకవర్గం ప్రజలు బిఆర్ఎస్ పార్టీ చెప్పే కల్లిబొల్లి మాటలు,కపట నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సరెళ్ళ నరేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతరేల రవికుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగల శ్రీనివాస్ రెడ్డి,బంధం శ్రీనివాస్ గౌడ్, సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, గౌరీ తదితరులు పాల్గొన్నారు

సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ నేతలకే

- బిసి రుణాలపై స్పష్టత లేదు
- మళ్ళీ మైనార్టీ రుణాలు అంటూ నయా మోసం
- అధికారుల బదిలీల్లోనూ అవకతవకలు
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ఆరోపణ

ఖమ్మం, జూలై 25 (మనం న్యూస్) : బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆపార్టీ ముఖ్య అనుచరులకే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని మధ్యతరగతి సామాన్య పేదలకు ఏమాత్రం లబ్ది చెందడం లేదని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ఆరోపించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. ఎన్నికలప్పుడే కేసిఆర్‌కు ప్రజలు గుర్తు వస్తారని 9 ఏళ్ల నుండి ఇచ్చిన హామీ ఏ ఒక్కటి అమలు చేయలేదని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భృతి, మూడు ఎకరాల భూ పంపిణీ హామీలు అమలు చేయకుండా కొత్త హామీలతో ప్రజలను మోసం చేసేందుకు తయారు అవుతున్నాడని ఎద్దేవా చేశారు. బిసి రుణాల పంపిణీలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయని రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తు దారుల నుండి దాదాపు 350కోట్ల రూపాయలు వచ్చాయని నియోజక వర్గానికి 300 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 607 మండలాల్లో ఇంచు మించు రెండు లక్షల మందిని ఎంపిక చేసిందని ఇందులో 70 శాతం మంది బీఆర్ఎస్ గులాబీ నేతల అనుచరులే ఉన్నారని స్పష్టం చేశారు. అధికారుల బదిలీలోనూ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉన్న అధికారిని తమకు కావాల్సిన స్థానంలో స్థాన చలనం చేస్తుందని అవసరం లేని పోస్ట్ ని కూడా కల్పించి ఆ పోస్ట్‌లోకి పార్టీకి అనుకూలంగా ఉన్న అధికారిని నియమించుకుంటున్న సంఘటనలు జిల్లాల్లో కోకొల్లలుగా ఉన్నాయని తెలిపారు. కచ్చితంగా బీఆర్ఎస్‌కు ఓటమి తప్పదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు సిద్ధంగా ఉందని అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చు కుంటామని తెలిపారు. అనంతరం బిసి సెల్ అధ్యక్షులు బానాల లక్ష్మణ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు మోజాహిద్ సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ ఎన్నికల వేళ బిఆర్ఎస్ మయ మాటలకు ప్రజలులొంగిపోవద్దని తొమ్మిది ఇంత వరకు ఇచ్చిన ఏ హామీని అమలు చేయాలేదని స్పష్టం చేశారు. బిసి రుణాలు పంపిణీ చేయకుండానే మైనార్టీ రుణాల పేరుతో నయా మోసం చేయాలని చూస్తున్నారని ఈ మోసాలను ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షులు మూజహిద్ హుస్సేన్, ఖమ్మం నగర మైనారిటీ సెల్ అధ్యక్షులు అబ్బాస్ బెగ్, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, బీసి సెల్ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్ ,23 డివిజన్ అధ్యక్షులు సయ్యద్ మహమూద్, 20 డివిజన్ అధ్యక్షులు మూజహిద్, తది తరులు పాల్గొన్నారు.

భారీ వర్షంలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్

- వర్షాల వల్ల ఏ సమస్య వచ్చినా హెల్ప్ లైన్ కాల్ చేయండి
- 24 గంటలు అందుబాటులో రెస్క్యూటీమ్

ఇల్లందు, జూలై 25 (మనం న్యూస్): ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్ములపాటి వెంకటేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ అంకుషావలి మంగళవారం ఇల్లందు పట్టణంలో భారీ వర్షంలో నూ పర్యటించారు. లోతట్టు ప్రాంతాలు పరిశీలించారు. శిథిలావస్థలో ఉన్న గృహాలను సందర్శించి వారిని వెంటనే ఖాళీ చేయవలసిందిగా ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాదులు వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో పట్టణ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. రెండు మూడు రోజులలో అలుగు పడబోతుందన్న నేపథ్యంలో అలుగు ప్రాంతాన్ని సుందరీకరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు వల్ల ఏ సమస్య వచ్చినా ఇల్లందు మున్సిపల్ హెల్ప్ లైన్ 905 9359694 నెంబర్‌కు కాల్ చేసి మీ సమస్యను తెలపాలని కోరారు. రెస్క్యూటివ్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి, మాజీ కౌన్సిలర్ ఎలమందల వాసు, ఫిల్టర్ బెడ్ ఇంచార్జ్ రాజేష్, బారాస నాయకులు వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పలకరిస్తూ సమస్యలు వింటూ

- ఆరికాయలపాడులో వాడ వాడకు విజయభాయి

ఏన్కూరు, జూలై 25 (మనం న్యూస్): ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ.. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు పొంగులేటి వర్గ వైరా ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ విజయభాయి. మంగళవారం మండల పరిధిలోని ఆరికాయలపాడు గ్రామంలో వాడ వాడకు విజయభాయి కార్యక్రమంలో భాగంగా మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో ఉదయాన్నే వీధి వీధికి కలియ తిరుగుతూ వృద్ధులను ఆత్మీయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో మమేకమై ముచ్చటించారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య, మండల నాయకులు నల్లమల శివ కుమార్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, స్వర్ణ ప్రహ్లాదరావు, గిద్దగిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల నిర్వహణపై ఎమ్మెల్సీ కవిత సమీక్ష

- ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతో సమావేశం

నిజామాబాద్ ప్రతినిధి, జులై 25 (మనం న్యూస్) : నియోజక వర్గాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మంగళవారం ఎమ్మెల్యేలతో పాటు బిఆర్ఎస్ సీనియర్ నేత ఎమ్మెల్సీ మధుసూదన చారి నేతృత్వంలో విశ్వ బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన పెద్దలతో మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బోధన్ నియోజకవర్గంలోని మండలంలో పలు అభివృద్ధి పనులు, నిధుల మంజూరు వంటి అంశాలపై కవితతో ఎమ్మెల్యే షకీల్ చర్చించారు. ముఖ్యంగా రోడ్లు, సాగునీటి కాలువల అభివృద్ధి పై ప్రభుత్వానికి అందించాల్సిన ప్రతిపాదనలపై మంతనాలు జరిపారు. సింగరేణి ప్రాంత నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో కవిత మర్యాద సమావేశమ య్యారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు కవితను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కవిత మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో అభివృద్ధి పనులు పూర్తి అయినందుకు శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని ఐటి మంత్రి కెటిఆర్ నిజామాబాద్ పర్యటన ఏర్పాట్లపై ఎమ్మెల్యేలు షకీల్, బీగాల గణేష్ గుప్తాతో సమావేశం నిర్వహించి, ఎక్కడ కూడా ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తాతో పాటు బోధన్ ఎమ్మెల్యే షకీల్ కు సూచించారు.

ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

- జిల్లా బిసి అభివృద్ధి అధికారి భీరం సుబ్బారెడ్డి

వనపర్తి ప్రతినిధి, జులై 25 (మనం న్యూస్) : ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండే ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జిల్లా బిసి అభివృద్ధి అధికారి భీరం సుబ్బారెడ్డి సూచించారు. పెద్దమందడి మండల కేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలోని పరిసర ప్రాంతాలు, వంటగదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని, ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ వసతి గృహంలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు మెనూ ప్రకారం నాణ్యమైన, వేడివేడిగా భోజనాన్ని అందించాలని వసతి సంక్షేమ అధికారిని ఆదేశించారు. వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకొస్తే వాటిని ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ప్రతి విద్యార్థి తన భావ జీవితం పట్ల ఉన్నతమైన కలలు కని వాటిని సాకారం చేసుకోవాలని సూచించారు. ఆయనతోపాటు వసతి గృహ సంక్షేమ అధికారి, సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

ఓపెన్ క్యాటగిరి విధానాన్ని రద్దు చేయాలి

అచ్చంపేట, జులై 25 (మనం న్యూస్) : ఏజెన్సీ ఆశ్రమ పాఠశాలల్లో ఖాళీ పోస్టులను ఏజెన్సీ గిరిజనులచే భర్తీ చేయాలని, ఓపెన్ క్యాటగిరి విధానాన్ని రద్దు చేయాలని, గిరిజనులకు అన్యాయం జరిగితే సహించేది లేదని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఇచ్చిన నోటిఫికేషన్లు ఓపెన్ రోస్టర్ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మన్ననూర్ మాడ కార్యాలయం ముందు ఏజెన్సీ గిరిజన నిరుద్యోగులచే మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 15 ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయని, అందులో 9 ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నాయని, 6 మైదాన ప్రాంతంలో ఉన్నాయని తెలిపారు. ఈ ఆశ్రమ పాఠశాలల్లో గిరిజనులకు అవకాశం కల్పించకుండా ఓపెన్ రోస్టర్ విధానాన్ని తీసుకొస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ నోటిఫికేషన్ పట్ల స్పందించి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న 9 ఆశ్రమ పాఠశాలల్లో ఏజెన్సీ గిరిజనులచే భర్తీ చేయాలని కోరారు. ఓపెన్ క్యాటగిరిలో భర్తీ చేయడం అంటే ఏజెన్సీ ప్రాంత గిరిజనుల హక్కులు కాలరాయడమే అన్నారు. గతంలో గిరిజనులకే అవకాశం కల్పించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం ఉట్నూరు ఐటిడిఏ పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాలల్లో 100శాతం గిరిజనులచే భర్తీ చేశారని తెలిపారు. ఆశ్రమ పాఠశాలల్లో ఖాళీ పోస్టుల భర్తీ కోసం మాడ కార్యాలయంలో చేస్తున్న సర్టిఫికేట్ల వెరిఫికేషన్‌ను ఆపాలని నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఆంజనేయులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గిరిజన మండల కార్యదర్శి రాజగోపాల్, నాయకులు గణేష్ పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కొమురంభీం అసిఫాబాద్, జులై 25 (మనం న్యూస్) : జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడే వరద పరిస్థితులపై లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎగువ ప్రాంతాలతో పాటు జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరద పరిస్థితులు ఏర్పడనున్నాయని, ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అత్యవసర సేవల నిమిత్తం ప్రజల సౌకర్యార్థం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ నం.9490534721, 9640378917 ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని ప్రాణహిత నదితో పాటు పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున అధికార యంత్రాంగం ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతుందని, ప్రజలు ఎవరు వెళ్లకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలని కోరారు.

వరద ప్రాంతాలను పరిశీలించిన మంత్రి వేముల

భీంగల్, జులై 25 (మనం న్యూస్): ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలతో వరద తాకిడికి గురైన ప్రాంతాలను మంగళవారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతులు సందర్శించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితి తీవ్రతను పరిశీలించారు. బాల్కొండ నియోజకవర్గంలోని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి స్వస్థలమైన వేల్పూర్‌లో సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు ఎడతెరపి లేకుండా కుండపోత వర్షం కురిసింది. రాష్ట్ర చరిత్రలోనే రికార్డు స్థాయిలో కేవలం ఆరు గంటల వ్యవధిలోనే 46.3 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ నేపథ్యంలో వర్ష తాకిడికి లోనై కట్టలు తెగి గండ్లు పడిన మర్సుకుంట చెరువు, కాడి చెరువులను, తెగిపోయిన ప్రధాన రహదారులు, జలమయంగా మారిన వేల్పూర్ పోలీస్ స్టేషన్, నివాస ప్రాంతాలను ప్రశాంత్ రెడ్డి, కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేల్పూర్ మండలం జానకంపేట్ చెరువు,పచ్చలనడకూడ లోనూ తెగిన చెరువు, కొట్టుకుపోయిన బీ.టీ రోడ్డును పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక మేటలు వేసిన పంటలను పరిశీలించి, అధైర్య పడవద్దు... అన్ని విధాలుగా ఆదుకుంటామని రైతులకు భరోసా కల్పించారు. లోతట్టు ప్రాంత ప్రజలను తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించి, భోజన వసతి కల్పించాలని, శిథిలావస్థకు చేరిన భవనాల్లో నివసిస్తున్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ, రాష్ట్రంలో మొత్తం ఎనిమిది చోట్ల అత్యధిక వర్షం కురిసి రెడ్ జోన్ ప్రాంతాలుగా ప్రకటించగా, వాటిలో నిజామాబాద్ జిల్లాలోనే ఐదు ప్రాంతాలు పెర్కిట్, వేల్పూర్, భీంగల్, కోనసముందర్, జక్రాన్పల్లి ఉన్నాయని తెలిపారు. వీటిలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న బాల్కొండ సెగ్మెంట్ లోని మూడు ప్రాంతాలు వరద తాకిడికి లోనయ్యాయని, అత్యధికంగా రాష్ట్ర చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా ఆరు గంటల వ్యవధిలోనే రికార్డు స్థాయిలో వేల్పూర్ లో 46.3 సెంటిమీటర్ల వర్షపాతం నమోదయ్యిందని అన్నారు. కుండపోత వర్షం వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగనప్పటికీ, అక్కడక్కడ ఇసుకమేటలు వేసి పంటలు దెబ్బతినడం బాధ కలిగించిందన్నారు. తెగిన రోడ్లు, గండ్లు పడిన చెరువులను ప్రభుత్వపరంగా పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం యావత్తు అప్రమత్తంగా ఉండి, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తోందని, ప్రజలెవరూ భయాందోళనకు గురి కావద్దని, ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా ఎదుర్కొనేలా అన్ని శాఖల అధికారులను, సిబ్బందిని సమాయత్తం చేశామన్నారు.

గ్రామాభివృద్ధి కమిటీలు కూడా వర్ష పరిస్థితిని గమనిస్తూ, ఎక్కడైనా చెరువులు, కుంటలు తెగి, రోడ్లు కొట్టుకుపోతే తక్షణ చర్యలు చేపట్టాలని, అధికారులకు సమాచారం అందించాలని మంత్రి కోరారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు కురు స్తాయని వాతావరణం శాఖ హెచ్చరికలు చేసినందున రైతులు, ప్రజలె వరూ చెరువులు, కుంటలు, వాగుల వద్దకు వెళ్లవద్దని హితవు పలికారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాల్లో వరద ఉధృతి తగ్గిన వెంటనే సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టేలా అధికారులను సన్నద్ధం చేశామన్నారు. ఇరిగేషన్, ట్రాన్స్‌కో, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉన్నారన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజ లను పునరావాస కేంద్రాలకు తరలించి వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. శిథిలావస్థ భవనాల్లో ఉంటున్న వారిని సుర క్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని, ఎక్కడ కూడా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ వినోద్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్.ఈ రాజేశ్వర్, ట్రాన్స్‌కో ఎస్ఇ రవీందర్, డీపీఓ జయసుధ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పొంగులేటిని విమర్శించే నైతిక హక్కు సండ్రకు లేదు

- బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో సత్తుపల్లిలో దళితుల అభివృద్ధి నిల్
- రాజకీయ స్వార్థం కోసం గెపిలిపించిన టిడిపి, కాంగ్రెస్‌ను వదిలేసి బిఆర్ఎస్‌లో చేరారు
- కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్

సత్తుపల్లి టౌన్, జూలై 25 (మనం న్యూస్) : పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ అన్నారు. సత్తుపల్లి పట్టణలో సిద్ధారం రోడ్డు నందుగల క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సత్తుపల్లిలో 2009 నుంచి వరుసగా మూడుసార్లు గెలిచిన స్థానిక శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య దళితుల అభివృద్ధి కోసం ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో టిడిపి పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీ ఓట్లతో గెలిసి రెండు పార్టీలను సంప్రదించకుండా మీ రాజకీయ లబ్ధి కోసం టిఆర్ఎస్ పార్టీలో చేరారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాల్లో ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలు ఎందుకు అమలు చేయడం లేదన్నారు. దళితులకు మూడు ఎకరాలు భూమి ఏది, డబుల్ బెడ్ రూమ్ , లక్ష ఉద్యోగాలు, నిరుద్యోగుల భృతి, పథకాలు ఏమైనాయి, తాత్కాలిక పథకాలతో బీఆర్ఎస్ పార్టీ ప్రజలను మభ్యపెడుతుందని, సత్తుపల్లి లో సింగరేణి సంస్థ నిధులతో అభివృద్ధి పనులు ఎక్కడ ,ఎక్కడ జరిగాయి చెప్పాలన్నారు, దళితుల ఎదుగుదలను ఓర్వలేక పొంగులేటి విమర్శిస్తున్నారు మీరు నియోజకవర్గంలో దళితులకు దళిత బంధు ఎంత ఇచ్చారు అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో దళితులకు సుముఖత స్థానం కల్పిస్తుందన్నారు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కిందిస్థాయి నుంచి అంచలంచెలుగా ఎదుగుతూ రాజకీయాల్లోకి వచ్చారు. మీరు రాజకీయాల్లోకి వచ్చి తర్వాత దాన్ని వ్యాపారంగా మారుస్తున్నారు, సత్తుపల్లి కాంగ్రెస్ లో నాలుగు ఆఫీసులు నలుగురు అభ్యర్థులు ఉన్నారని అన్నారు, నలుగురు కాదు 40 మంది అభ్యర్థులు ఉన్నా కాంగ్రెస్ పార్టీ అధి ష్టానం ఏ అభ్యర్థిని ప్రకటించినా అందరం కలిసి మెలిసి పని చేసే ఈసారి నిన్ను ఇంటికి పంపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజల రాణి గణేష్, వార్డ్ కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, మందపాటి పద్మజ్యోతి రవీందర్ రెడ్డి, సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉడతనేని అప్పారావు, పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు,మలి రెడ్డి పూర్ణచంద్రారెడ్డి, గాది రెడ్డి రాంబాబు రెడ్డి, నాగళ్ళ ప్రసాద్, కొండూరు రత్నకుమారి అడ్వకేట్, కొత్తూరు కోటేశ్వరరావు, ఇరపా కృష్ణారావు, దారెల్లి రఘు, మానస నాని, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుందుభి వాగుపై వంతెన నిర్మాణానికి రూ.35కోట్లు

- వెంకటేశ్వర స్వామి గుడికి భూమి పూజ
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అచ్చంపేట, జులై 25 (మనం న్యూస్) : ఉల్పర-మొల్గర మధ్య దుందుంభి వాగుపై వంతెన నిర్మాణానికి రూ. 35కోట్లు మంజూరు అయ్యాయని త్వరలోనే టెండర్లు వేసి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని వంగూరు మండల పరిధిలో ఎల్లమ్మ రంగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులతో ఆయన మంగళవారం భూమి పూజ చేశారు. ఆలయ కాంప్లెక్స్ నిర్మాణం, కాంపౌండ్ వాలు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తానని, గ్రామంలోని యువత కోసం గ్రౌండ్‌కి కావాల్సిన సదుపాయాలు కల్పిస్తానని, గ్రామాన్ని ఐక్యమత్యంతో అభివృద్ధి చేసుకొని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఉల్పర-మొల్గర మధ్య దుందుభి వాగుపై వంతెన నిర్మాణం కోసం దశాబ్దాల నుండి వేచి చేస్తున్న వాహనదారులు, ప్రజల చిరకాల కోరిక తీర్చిన ప్రజా నాయకుడు సిఎం కేసిఆర్ అని అన్నారు. గ్రామానికి చెందిన నాగార్జున ఎస్.ఐగా విధులు నిర్వర్తిస్తూ సర్కిల్ ఇన్ స్పెక్టర్‌గా పదోన్నతి పొందడంతో శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఎంపిపి భీమమ్మ లాలు యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, జెడ్పీ కో-ఆప్షన్ హమీద్, వైస్ ఎంపిపి సంధ్యా నర్సింహరెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మందా రాజేందర్ రెడ్డి, మండల కో-ఆప్షన్ సాదిక్, మండల నాయకులు ప్రవీణ్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

పొంగిన రేపల్లె వాడ వాగు

- రాకపోకలకు అంతరాయం

ఏన్కూరు, జూలై 25 (మనం న్యూస్): ఏన్కూరు మండలంలో గత మూడు రోజులు నుండి కురుస్తున్న వర్షాలతో పలుచోట్ల వాగులు వంకలు పొంగి పొర్లగా, మరికొన్ని చోట్ల వాగుల్లోకి నీరు గణనీయంగా చేరింది. మంగళవారం నాచారం.. రేపల్లెవాడ, మేడేపల్లి గ్రామాల మధ్యనున్న వాగు పొంగటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ ఎండి ముజాహిద్ రేపల్లెవాడ వాగును పరిశీలించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది సహకారంతో వాహనాలు వెళ్ళకుండా వాగుకు ఇరువైపులా రోడ్డుపై ట్రాక్టర్లను అడ్డుగా పెట్టారు. భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ కోరారు.

ఆర్మూర్‌లో జల ప్రళయం

- నిలిచిన రాకపోకలు

ఆర్మూర్ జూలై 25 (మనం న్యూస్) : ఆర్మూర్ పట్టణంలోని సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమలమయ్యాయి. యోగేశ్వర్ కాలనీ నుంచి భారీ వరద నీరు ఎల్లమ్మ గుడి సమీపంలోని రోడ్డుపై ప్రవహించింది. వాహనదారులు నానా ఇబ్బందులు ఎదుర్కున్నారు. భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మంతిని నుంచి పిప్పిరి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. రాత్రి కురిసిన వర్షానికి రోడ్ల నుంచి నీళ్లు భారీగా దిగువకు ప్రవహిస్తున్నాయి. సమీపంలోని పంట పొలాలు చెరువులను తలపించేలా వరద నీరు భారీగా నిలిచాయి. దీంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. ఆర్మూర్ శివారులోని ఆలూరు బైపాస్ వద్ద నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి వరద నీళ్ళు రోడ్డుపై ప్రవహించింది. నీటి ప్రవాహం ఉన్నచోట ఎవరు వెళ్ళవద్దని ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని అధికారులు, తాసిల్దార్ సూచించారు.

నిజామాబాద్ ఆర్డీఓగా రాజేంద్రకుమార్ బాధ్యతల స్వీకరణ

నిజామాబాద్, జులై 25 (మనం న్యూస్)ః నిజామాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా కె.రాజేంద్రకుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఆర్డీఓకు స్వాగతం పలికారు. నిజామాబాద్ ఆర్డీఓగా కొనసాగిన రవికుమార్‌ను బదిలీ చేస్తూ, ఆయన స్థానంలో సూర్యాపేట ఆర్డీఓగా పనిచేసిన రాజేంద్రకుమార్‌ను ఇక్కడకు బదిలీ చేశారు.

ఎమ్మెల్సీ కవితను కలిసి ఆటో యూనియన్ నాయకులు

నిజామాబాద్, జులై 25 (మనం న్యూస్): తెలంగాణ ఆటో డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ప్రతినిధులు మంగళవారం ఎమ్మెల్సీ కవితను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆమెను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కవిత నిజామాబాద్‌లోని ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుక కృషి చేస్తానని హామీనిచ్చారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- విలీన విద్య ఉపాధ్యాయుల సమావేశంలో ఎంఇఓలు

వనపర్తి ప్రతినిధి, జులై 25 (మనం న్యూస్) : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఇఓలు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లాలోని అన్నీ మండలాలకు సంబంధించిన విలీన విద్యా ఉపాధ్యాయుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఇ కోఆర్డినేటర్ యుగంధర్ మాట్లాడుతూ.. భవిత కేంద్రాల్లో నిర్వహించాల్సిన కార్యక్రమాల గురించి తెలియజేశారు. ప్రత్యేక అవసరాలు గల ప్రతి విద్యార్థిని గుర్తించి వారు విద్యలో రాణించేటట్లుగా చూడాలని, ఎక్కువ పిల్లలు ఉన్న పాఠశాలలో భవిత కేంద్రాలను ఏర్పాటు చేసుకొని బోధించాలని తెలిపారు. అనంతరం ఎంఇఓలు శ్రీనివాస్ గౌడ్, కృష్ణయ్య, జయశంకర్, లక్ష్మణ్ నాయక్‌లు మాట్లాడారు. ప్రత్యేక అవసారాలు కలిగిన విద్యార్థులందరికీ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు అందేలా చూడాలన్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మినహాయింపులు ఇవ్వడం జరిగిందని, విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఫిజియోథెరఫీ సర్వీసులను అర్హులైన ప్రతి విద్యార్థి ఉపయోగించుకునేలా చూడాలన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు సేవ చేయడం గొప్ప విషయమన్నారు. ఎస్కార్ట్, ట్రావెలింగ్ అలవెన్స్, గర్ల్స్ స్టైపెండ్‌ను అర్హులైన పిల్లలకు అందించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి శేఖర్ మాట్లాడుతూ.. భవిత కేంద్రాల్లో అన్నీ రకాల రిజిస్టర్‌లు ఉండేలా చూసుకోవాలని, వీరికి ప్రభుత్వం అనేక రకాల పథకాలను ప్రవేశపెడుతుందని వాటిని వినియోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో విలీన విద్యా ఉపాధ్యాయులు, భవిత కేంద్రాలు నిర్వహిస్తున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సవరించిన వాల్టా చట్టం నిబంధనలు అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశం

నాగర్ కర్నూల్ ప్రతినిధి, జులై 25 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర వాల్టా చట్టం-2023 సవరించిన నిబంధనలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులను ఆదేశించారు. కేంద్ర భూగర్భ జల మండలి మార్గనిర్దేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్రం వాల్టా చట్టంలో మార్పులు, చేర్పులు చేసి భూగర్భ జలలాల వెలికితీతను క్రమబద్ధీకరించేందుకు, నియంత్రించడానికి నూతన మార్గ నిర్దేశాలు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పటిష్టంగా అమలు చేసేందుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలు, వాణిజ్య పరంగా మంచినీరు సరఫరా చేసే వారు, వాటర్ ప్లాంట్, మైనింగ్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు వంటివి బోర్లు వేసుకోడానికి తప్పని సరిగా గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. పీజో మీటర్లు సైతం ఏర్పాటు చేయించుకోవాలని తెలిపారు. వీటిని నిబంధనల ప్రకారం రెన్యువల్ చేయిస్తూ ఉండాలని సూచించారు. మున్సిపాల్టీల్లో అపార్ట్‌మెంట్లు, హౌసింగ్ సొసైటీలు, ప్రభుత్వ వాటర్ సప్లై యూనిట్లు ఏదైతే నెలకు రూ. 20 వేల లీటర్ల కన్నా ఎక్కువ నీటిని తోడేస్తారో అలాంటి వారు మురుగు నీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అవి భూగర్భ జలాల

సంగ్రణ నిర్మాణాలకు ట్యాంపర్ ప్రూఫ్ డిజిటల్ వాటర్ ప్లో మీటర్లు బిగించాల్సి ఉంటుందన్నారు. నోఅబ్జెక్షన్ సర్టిఫికేట్ తీసుకోవాల్సి ఉంటుందని, ఇంకుడు గుంతలు తప్పని సరిగా పెట్టుకోవడం, మురుగు శుద్ధిప్లాంట్‌ల ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. నిబంధనల మేకు భూగర్భ జలాల సంగ్రహణ చార్జీలు సైతం కట్టాల్సి ఉంటుందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వ్యక్తిగత గృహ వినియోగదారుల తాగునీరు, గృహావసరాలు, గ్రామీణ తాగునీటి సరఫరా పథకాలు, సాయుధ దళాల స్థాపన, కేంద్ర సాయుధ పోలీస్ బలగాల స్థాపనలు, వ్యవసాయ కార్యకలాపాలకు ఛార్జీలు, ముందస్తు అనుమతి నుండి మినహాయింపు ఇవ్వడం జరిగిందన్నారు. నిబంధనలు పాటించని వారిపై విజిలెన్స్ కమిటీ ద్వారా జరిమానా విధించడం జరుగుతుందన్నారు. కెమికల్, ఫార్మాకం పెనీలు, రంగుల ఫ్యాక్టరీలు, చర్మశుద్ధి, టెక్స్‌టైల్స్, పెస్టిసైడ్, స్లాటర్ హౌజ్ వంటివి భూగర్భ జలాలు కలుషితం గాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపాల్టీలో గృహనిర్మాణ అనుమతులు ఇచ్చేటప్పుడు నీటి రీచార్జ్ నిర్మాణానికి రుసుము వేయడం జరుగుతుందని, వసూళ్లు చేసిన డబ్బులతో మున్సిపల్ శాఖ ద్వారానే రీఛార్జీ నిర్మాణాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. అన్నీ మున్సిపాల్టీల్లో మురుగు నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నవీకరించిన వాల్టా చట్టాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేసేందుకు విజిలెన్స్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కమిటీలో అదనపు కలెక్టర్ రెవెన్యూ, సంబంధిత తహసీల్దార్, సబ్ డివిజనల్ పోలీసు ఆఫీసర్, స్టేషన్ హౌజ్ ఆఫీసర్, డిఆర్‌డిఓ జిల్లా భూగర్భ జల అధికారి, విద్యుత్ శాఖ నుండి ఒక అధికారి సభ్యులుగా ఉంటారని తెలిపారు. సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, జిఎం ఇండస్ట్రీస్ రవి కిరణ్, డిపిఓ కృష్ణ, జిల్లా భూగర్భ జల అధికారి రమాదేవి, డిఆర్‌డిఓ పీడీ నర్సింగ్ రావు, వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సిపిఓ భూపాల్ రెడ్డి, ఎ.డి మైన్స్ అధికారి నగేష్, ఇరిగేషన్ ఇఇ పార్థ సారథి, విద్యుత్ శాఖ డిఇ రవి కుమార్, భూగర్భ జల శాఖ నుండి మాధ్యూస్, లింగస్వామి, అచ్చంపేట మున్సిపల్ కమిషనర్, కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను రేపటిలోగా పరిష్కరిస్తాం

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి, జులై 25 (మనం న్యూస్) : ఎన్నికల ఓటరు జాబితా రూపొందించడంలో భాగంగా వచ్చిన ఫారం 6, 7, 8లను ఈ నెల 27లోగా పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. ఓటరు జాబితా రూపొందించడంలో భాగంగా వచ్చిన అన్నీ రకాల దరఖాస్తులను 27లోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అదికారి గడువు విధించిన నేపథ్యంలో హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పెండింగ్ దరఖాస్తుల్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా ఓటరు నమోదు కోసం ఫారం-6,పేర్లుతొలగించడానికి ఫారం-7, మార్పులు, చేర్పుల కోసం ఫారం-8 ద్వారా 12,483 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 11,151 దరఖాస్తులు పరిష్కరించినట్లు తెలిపారు. మిగిలిన 1332 దరఖాస్తులు బిఎల్‌ఓల ద్వారా ఇంటింటి సర్వే పూర్తి అయ్యిందని, ఆపరేటర్ లాగిన్ పోర్ట్‌లో ఉన్న దరఖాస్తులు అన్నీ ఈ నెల 27లోగా పూర్తి చేస్తామని తెలిపారు. తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు బిఎల్‌ఓలకు శిక్షణ ఇవ్వడం పూర్తి అయ్యిందన్నారు. వీడియోకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి

- భవన నిర్మాణానికి రూ. 15లక్షలు మంజూరు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు

అచ్చంపేట, జులై 25 (మనం న్యూస్) : ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు పేర్కొన్నారు. అచ్చంపేట తాలూకా ఫొటో, వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ భవనానికి ఆయన మంగళవారం భూమి పూజ చేసి రూ. 15లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటో గ్రాఫర్ల కోసం ప్రవేశపెట్టిన 'కుటుంబ భరోసా పథకం' చాలా అద్భుతమని, కుటుంబ భరోసా పథకానికి నావంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఫొటో గ్రాఫర్ల కమిటీకి ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని చెప్పారు. అంతకు ముందు ఫొటోగ్రఫీ సృష్టికర్త లూయిస్ రాకరే చిత్ర పటానికి ఫొటో యూనియన్ సభ్యులతో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, ఫొటో యూనిట్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ రెడ్డి, చంద్రమౌళి, భీమాచారి, గురుస్వామి, షఫీ, నారాయణ గౌడ్, శ్రీను యాదవ్, కృష్ణ, గిరి, రమేష్, ఫొటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

నది పరివాహక ప్రజలను అప్రమత్తం చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశం

వనపర్తి ప్రతినిధి, జులై 25 (మనం న్యూస్) : వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాల వల్ల నదులు, ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్నీ మండలాల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో వెబెక్స్ ద్వారా మంగళవారం సమీక్ష నిర్వహించి సూచనలు ఇచ్చారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల పాత మిద్దెలు, గోడలు కుండిపోయే ప్రమాదం ఉంటుందని, అలాంటి ఇళ్లను గుర్తించి వాళ్లను సురక్షిత ప్రాంతానికి తరలించాలన్నారు. జూరాల ప్రాజెక్టు నుండి దిగువకు నీరు విడుదల కారణంగా కృష్ణా పరివాహక ప్రాంతాల్లో వరదముప్పు వాటిల్లే గ్రామాలను ముందే గుర్తించాలని, వాగులు, కాల్వల్లో పశువుల కాపరులు, ఇతరులు వెళ్లకుండా తగు హెచ్చరికలు చేయాలన్నారు. బండరాయిపాకుల, కొంకలపల్లి, కానాయపల్లి, నాగరాల వంటి గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ తిరుపతిరావు, నీటి పారుదల సూపరింటెండెంట్ ఇంజనీర్ సత్య శిలారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్, మధు సూదన్‌తోపాటు పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పిఆర్ఎల్ఐఎస్ ఇంజనీర్లు సంబంధిత తహసీల్దార్లు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయండి

నాగర్ కర్నూల్ ప్రతినిధి, జులై 25 (మనం న్యూస్) : ఈ నెల 30న కొల్లాపూర్ నియోజకవర్గంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి వంశీకృష్ణ కోరారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డితోపాటు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి అనుచరులతో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. బహిరంగ సభకు ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతారని అన్నారు. ఈ సభలో మహిళా డిక్లరేషన్ ప్రవేశపెడతారని, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి సుమారు మూడు లక్షల మంది ప్రజలు హాజరవుతున్నట్లు తెలిపారు.సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ నాగం శశీధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, నాయకులు పర్వతాలు, శ్రీనివాసులు, పాండు, శ్రీకాంతరావు, భీముడు, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ దుష్ప్రచార ఫలితమే మణిపూర్ చిచ్చు

- మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలి
- రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి
- అంబేద్కర్ చౌక్‌లో సిపిఐ, సిపిఎం నిరసన

నాగర్ కర్నూల్ ప్రతినిధి, జులై 25 (మనం న్యూస్) : ఆర్ఎస్ఎస్ దుష్ప్రచార ఫలితమే మణిపూర్ రాష్ట్రంలో నేటికీ చిచ్చు రగులుతూనే ఉందని, ఆ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని సిపిఐ, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అరాచకాలు నిరసనిస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం. బాల నరసింహ, సిపిఎం జిల్లా కార్యదర్శి వి. పర్వతాలు మాట్లాడారు. మణిపూర్‌లో సంఘ్ పరివార్ ఏమి విత్తుతుందో అదే పంట వస్తోందని, ఇక్కడ ఆర్ఎస్ఎస్ మద్దతుగల ద్వేషపూరిత ప్రచారంతో విస్తృతంగా ఉపయోగించే రెండు అంశాలు కొండ ప్రాంతంలో గసగసాలసాగు, అటవీ నిర్మూలన అన్నారు. ఈ రెండు సమస్యలకు కుకీలే కారనమని కొన్నాళ్లుగా మైతేయిల మెదళ్లల్లోకి ఆర్ఎస్ఎస్ బలంగా ఎక్కించిందన్నారు. ఇందు కోసం ఆన్‌లైన్ మీడియాను పెద్ద ఎత్తున దుర్వినియోగం చేసిందన్నారు. అన్నదమ్ములాంటి కుకీ, మైతేయిల మధ్య చిచ్చుకు దీన్నే ఆయుధంగా చేసుకుందన్నారు.

మైతేయిలకు షెడ్యుల్డ్ తెగ హోదా ఇవ్వడంతో చెలరేగిని చిచ్చు...

మణిపూర్ హైకోర్టు మైతేయిలకు షెడ్యుల్డ్ తెగ హోదాను ఇవ్వడాన్ని పరిగణలోకి తీసుకున్న తర్వాత రాష్ట్రంలో అల్లర్లు దాదాపు 82 రోజుల నుండి అల్లర్లు చేలరేగుతూనే ఉన్నాయని అన్నారు. అటవీ సంపదను కొల్లగొట్టడంలో మైతేయి తెగకు సంబంధించిన వాళ్లే ముందుంటారని, నరికిన చెట్లను మైతేయి అధినేతలు కొనుగోలు చేస్తారని, కుకీలు దీని నుండి చిన్న మొత్తాన్ని పొందుతారని గుర్తు చేశారు. ఈ అడవిని మైతేయి వ్యాపారులు స్వాధీనం చేసుకోవాలని కుట్ర పన్నుతున్నారని, మాఫియా గ్రూపులను అణచి వేసేందుకు చర్యలు తీసుకోకపోగా కుకీ వ్యతిరేక ప్రచారానికి సంఘ్ పరివార్, బిజెపి ప్రభుత్వం నాయకత్వం వహిస్తుందని విమర్శించారు. లోయలో కుకీలు, పర్వత ప్రాంతాల్లో మైతేయిలు నివసించడం అసాధ్యమని, కుకీలు ఎక్కువగా క్రైస్తవులు కావడంతో సంఘ్ పరివార్ కుకీ వ్యతిరేక ప్రచారం ముసుగులో క్రైస్తవ వ్యతిరేకతను చాట గలిగిందన్నారు. మణిపూర్ రాష్ట్రంలోని సీనియర్ నేతలకు కూడా భద్రత లేదని, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ఉద్యోగుల ఇళ్లపై దాడులు జరుగుతున్నాయన్నారు. మాజీ సైనికుని భార్యతో సహా మరో ఇద్దరిని వివస్త్రలను చేసి ఊరేగించడం, స్వాతంత్ర్య సమరయోధుని భార్యను సజీవ దహనం చేయడం భారత దేశానికే సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి, మణిపూర్ లోక్ సభ సభ్యులు రాజ్‌కుమార్ రంజన్‌సింగ్ ఆవేదన వ్యక్తం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా రాష్ట్ర సమితి సభ్యులు కే. కేశవ గౌడ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్, వి. వెంకటయ్య, సిపిఐఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు కందికొండ గీత, మండల కార్యదర్శి మర్యాద వెంకటయ్య, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కృష్ణాజీ, మారేడు శివశంకర్, బండి లక్ష్మీపతి, సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు జి అశోక్, సిపిఐఎం టౌన్ నాయకులు రామయ్య, నరేందర్ రెడ్డి, సత్యనారాయణ రాజు, రామయ్య, సిపిఐ టౌన్ కార్యదర్శి కపిలవాయి గోపిచారి, శేఖర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ గెలుపు కోసం పని చేయాలి

- మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి, జులై 25 (మనం న్యూస్) : ప్రతి గ్రామ కమిటీ కార్యకర్త పార్టీ గెలుపు కోసం పని చేయాలని మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి, రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ ఛైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి సూచించారు. నియోజకవర్గంలోని రేవెల్లి మండలంలో గ్రామ కమిటీల ఎంపిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇల్లు కట్టుకోడానికి రూ. 5లక్షల ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. అలాగే రైతులకు రూ. 2లక్షల వరకు రుణ మాఫీ చేస్తామన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసందానం చేస్తామని రైతు పంటకు గిట్టుబాటు ధరలను ముందే నిర్ణయిస్తామని తెలిపారు. బిఆర్ఎస్ కల్ల బొల్ల మాటలు నమ్మొద్దని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. మీ అమూల్యమైన

ఓటును కాంగ్రెస్ పార్టీకి వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

కాంగ్రెస్‌లో చేరిన రేవెల్లి మాజీ సర్పంచు అంకూర్‌కృష్ణ

మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి సమక్షంలో రేవెల్లి మాజీ సర్పంచు అంకూర్ కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు చిన్నారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రేవెల్లి మండల అధ్యక్షులు పర్వతాలు, మాజీ జెడ్పీటిసి రాజేశ్వర రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పర్వతాలు, రేవెల్లి మండల ప్రధాన కార్యదర్శి కేశంపేట సురేష్ గౌడ్, గ్రామ అధ్యక్షులు రాములు, రైతు సంఘం అధ్యక్షులు చిన్నారెడ్డి, కేశవులు, వాడల వెంకటయ్య, మధు, సురేష్, ప్రవీణ్‌కుమార్ రెడ్డి, ఏదుట్ల మెడికల్ రాజు, రాజేష్, వనపర్తి జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు రోహిత్, పెబ్బేరు మండలం ఎన్ఎస్‌యుఐ ఉపాధ్యక్షులు వెంకటేష్, అంకూర్ లక్ష్మయ్య, ఎండి సలీం, బంగారు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డ్స్ నామినేషన్‌పై అవగాహన

నాగర్ కర్నూల్ ప్రతినిధి, జులై 25 (మనం న్యూస్) : జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్‌లో ప్రభుత్వ, జిల్లా పరిషత్, కేజిబివి, రెసిడెన్షియల్, ప్రయివేటు పాఠశాలల్లో పని చేస్తున్న సైన్స్, గణితం ఉపాధ్యాయులకు ఇన్‌స్పైర్ అవార్డ్స్ ఆన్‌లైన్ నామినేషన్‌పై మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఇన్నోవేషన్ అనేది పాఠశాల స్థాయి నుండి అలవాటు పడాలని, ఇన్నోవేషన్ జీవితంలో ఒక భాగం కావాలని, వారికి ఎదురయ్యే సమస్యల నుండి ఇన్నోవేషన్ పడుతుందని, విద్యార్థుల్లో శాస్త్రీయతను వెలికి తీసి వారికి ఐడియా కాంపిటీషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. వినూత్నమైన ఐడియాలను ఇన్‌స్పైర్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఇన్‌స్పైర్ నామినేషన్ల చివరి తేదీ ఆగస్టు 31అని, విద్యార్థులు ఈ నెల 31లోపు నామినేషన్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నుండి ఐదు నామినేషన్లు తప్పక పూర్తి చేయాలన్నారు. ఎంపికైన విద్యార్థుల అకౌంట్లో రూ. 10వేల నగదు జమ అవుతుందన్నారు. ఇన్‌స్పైర్ నమోదులో మరిన్ని మెలకువల కోసం నేడు మధ్యాహ్నం 2గంటల నుండి ఎస్సీఇఆర్టీ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ సమావేశం ఉంటుందన్నారు. సమావేశంలో జిల్లాలోని అనీన యాజమాన్య పాఠశాలల్లో పని చేస్తున్న సైన్స్, గణిత ఉపాధ్యాయులు విధిగా పాల్గొనాలని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ షర్ఫుద్దీన్ తెలిపారు. కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, సైన్స్, గణితం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాల స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి

- 30వ రోజుకు చేరిన స్వీపర్ల సమ్మె
- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్

నాగర్ కర్నూల్ ప్రతినిధి, జులై 25 (మనం న్యూస్) : ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ దగ్గర స్వీపర్లు చేపట్టిన సమ్మె మంగళవారం 30వ. రోజుకు చేరింది. సమ్మెకు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ మద్దతు తెలిపి మాట్లాడారు. స్వీపర్లు 30 రోజుల నుండి సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని, జిల్లా, మండల పరిషత్ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులతో సంబంధం లేకుండా నెలకు రూ. 1623ల వేతనం చెల్లించుటకు ప్రభుత్వానికి సిగ్గు చేటన్నారు. జిఓ నెం. 180 ప్రకారం కొందరికి నెలకు రూ. 4వేలు ఇస్తున్నారని తెలిపారు. స్వీపర్ పని చేసుకుంటు మరణించిన వారి కుటుంబాల్లో వారసులకు కొలువు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర పాలకుల పాలనతో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ వచ్చే తమ జీవితాలు బాగుపడతాయని స్వీపర్లు సైతం రాష్ట్ర సాధనలో పాల్గొన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినా స్వీపర్ల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం స్పందించి వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఉన్నత న్యాయ స్థానాలు ఇచ్చిన తీర్పులను అనుసరించి రూ. 27వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి బండి లక్ష్మీపతి, బి. శ్రీనివాసులు, చిన్నపాగ శ్రీనివాసులు, స్వీపర్ల సంఘంజిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరిగౌడ్, వెంకటయ్యగౌడ్, స్కూల్ స్వీపర్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 200 మంది ఉపాధ్యాయుల సర్దుబాటు

- నాగర్ కర్నూల్ డిఇఓ గోవింద రాజులు

నాగర్ కర్నూల్ ప్రతినిధి, జులై 25 (మనం న్యూస్) : సరుబాటు చేసిన పాఠశాలల్లో విధుల్లో చేరకుంటే ఆ ఉపాధ్యాయు లపై సిసిఏ నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఇఓ గోవింద రాజులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యలు అనుగుణంగా అదనంగా ఉన్న ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు, ఆదేశాల మేరకు జిల్లాలో 200 మంది ఉపాధ్యాయులు అదనంగా ఉన్న ఉపాధ్యాయులను అవసరమైన పాఠశాలలకు సర్దుబాటు ఉత్తర్వుల ప్రకారం వెంటనే విధుల్లో చేరాలని డిఇఓ సూచించారు. ఉపాధ్యాయులు సర్దుబాటు చేపట్టినా కొత్త ప్రాంతానికి బుధవారం నాటికి ఆయా పాఠశాలల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. సర్దుబాటు చేసిన ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల నుండి విడుదల కాని పక్షంలో సీసీఏ నిబంధనల ప్రకారం క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామని డిఇఓ హెచ్చరించారు. సర్దుబాటు ఉత్తర్వులను అమలు చేయని పక్షంలో సంబంధిత మం డల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు పూర్తిగా బా ధ్యులు అవుతారని, సర్దుబాటు ఆదేశాల ప్రకారం విధుల్లో చేర ని పక్షంలో ఆ ఉపాధ్యాయుల జీతభత్యాలను నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేశారని డిఇఓ స్పష్టం చేశారు.

సిరీస్ ముగిసినా..

'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు ప్రకటించలేదు..?

భారత్ – వెస్టిండీస్ మధ్య క్వీన్స్ పార్క్ ఓవల్‌లో జరిగిన రెండో టెస్టు అనూహ్యంగా డ్రాగా ముగిసింది. వరుణుడు శాంతించకపోవడంతో సిరీస్ క్వీన్ స్వీప్ చేయాలనుకున్న టీమిండియా కల నెరవేరలేదు. అయినా కూడా తొలి టెస్టులో గెలవడంతో 1-0తో రోహిత్ శర్మ బృందం సిరీస్ సొంతం చేసుకుంది. తొలి ఇన్నింగ్స్లో 5 వికెట్లతో చెలరేగిన భారత పేసర్ సిరాజ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు ఇచ్చారు. ఆ తర్వాత ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు విజేతను ప్రకటిస్తారని అంతా అనుకున్నారు.

ఆశ్చర్యకరంగా.. 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు మాత్రం ఎవరికీ ప్రకటించలేదు. దాంతో, ఇరుజట్ల ఆటగాళ్లు ఒకింత షాక్ అయ్యారు. ఈ అవార్డు ఇవ్వకపోవడానికి కారణం ఏంటనేది కూడా ఇప్పటివరకూ తెలియలేదు. ఈ విషయంపై స్పందించేందుకు ఇరుజట్ల కెప్టెన్లు ఆసక్తి చూపకపోవడం విశేషం. అయితే.. మరికొన్ని గంటల్లో 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.

మొదట రోహిత్ సేన తొలి ఇన్నింగ్స్‌లో 438 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ(121) క్లాసిక్ సెంచరీతో మెరిశాడు. ఆ తర్వాత సిరాజ్ దెబ్బకు విండీస్ 255 పరుగులకు ఆలౌటైంది.రెండో ఇన్నింగ్స్లో టీమిండియా టీ20 తరహాలో దంచికొట్టడంతో మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. ఓపెనర్లు రోహిత్ శర్మ(57), ఇషాన్ కిషన్(52) అర్ధ శతకాలతో చెలరేగారు.

భారీ ఆధిక్యం రావడంతో 181/2 వద్ద రోహిత్ రెండో ఇన్నింగ్సును డిక్లేర్ చేశాడు. 365 పరుగుల లక్ష్య ఛేదనలో విండీస్ నాలుగోరోజు ఆట ముగిసే సమయానికి రెండు వికెట్ల నష్టానికి 76 పరుగులు చేసింది. ఐదో రోజు విండీస్ ఆట కట్టించాలనుకున్న భారత్ ఆశ ఫలించలేదు. వర్షం తగ్గకపోవడంతో ఒక్క బంతి కూడా పడలేదు. దాంతో, తొలి టెస్టు గెలిచిన భారత్ 1-0తో సిరీస్ సొంతం చేసుకుంది. ఇరుజట్ల మధ్య జూలై 27 నుంచి వన్డే సిరీస్ మొదలవ్వనుంది. ఇప్పటికే భారత్, వెస్టిండీస్ జట్లు 15మంది స్క్వాడ్‌ను ప్రకటించాయి.

హర్మన్‌ప్రీత్ దూకుడుతో జట్టుకు చేటు..

ఆసియా గేమ్స్ టైటిల్ ఆశలు గల్లంతేనా..!

బంగ్లాదేశ్‌తో 'టై'గా ముగిసిన మూడో వన్డేలో టీమిండియా స్కిప్పర్ హర్మన్‌ప్రీత్ కౌర్ వ్యవహరించిన తీరు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. భారత కెప్టెన్ తీరును తప్పుపట్టిన మ్యాచ్ రెఫరీ మ్యాచ్ ఫీజులో 75 శాతం జరిమానాతో పాటు నాలుగు డీమెరిట్ పాయింట్లు విధించారు. అయితే సారథిగా ఎన్నో విజయాలు అందించిన హర్మన్‌ప్రీత్ కారణంగా జట్టుకు నష్టం వాటిల్లనుంది. ఆమెకు డీమెరిట్ పాయింట్లు కేటాయిస్తే.. ఆసియా గేమ్స్‌లో భారత జట్టుపై ప్రభావం పడే అవకాశం ఉంది. అదెలాగంటే..?

హర్మన్‌ప్రీత్ ప్రవర్తన ఐసీసీ లెవల్-2 నింబంధనను ఉల్లంఘన కిందకు వస్తుంది. దాంతో.. ఆమెకు 4 డీమెరిట్ పాయింట్లు కేటాయించే అవకాశం ఉంది. ఒకవేళ ఐసీసీ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు డీమెరిట్ పాయింట్లు కేటాయిస్తే ఆసియా క్రీడల్లో భారత జట్టుకు భారీ ఎదురు దెబ్బ తగిలినట్టే. ఐసీసీ నిబంధనల ప్రకారం 24 నెలల్లో ఒక ప్లేయర్ నాలుగు డీమెరిట్ పాయింట్లు ఎదుర్కొంటే వాళ్లపై నిషేధం ఉంటుంది. టెస్టు అయితే ఒక మ్యాచ్కు, వన్డేలు, టీ20లు అయితే రెండు మ్యాచ్లకు దూరం కావాల్సి వస్తుంది.

కప్ ఆశలపై నీళ్లు

ఆసియా గేమ్స్‌లో భారత జట్టు ఇప్పటికే క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. టైటిలో పోరుకు ముందు భారత్ క్వార్టర్, సెమీ ఫైనల్స్‌లో ఆడాల్సి ఉంది. అయితే.. డీమెరిట్ పాయింట్లు కేటాయిస్తే ఈ రెండు మ్యాచ్లకు హర్మన్‌ప్రీత్ దూరమవుతుంది. ఒకవేళ టీమిండియా ఫైనల్కు అర్హత సాధిస్తే ఆ మ్యాచ్‌కు మాత్రం ఆమె అందుబాటులో ఉంటుంది. ఫామ్లో ఉన్న హర్మన్‌ప్రీత్ దూరమైతే ఆ ప్రభావం జట్టుపై భారీగానే ఉండే అవకాశం ఉంది. మూడో వన్డేలో హర్మన్‌ప్రీత్ దూకుడు ప్రవర్తన జట్టుకు శాపంగా మారడంపై మాజీ ప్లేయర్లు విరుచుకుపడుతున్నారు. అంజుమ్ చోప్రా, మదన్లాల్ వంటి వారు తీవ్రస్థాయిలో ఫైరయ్యారు.

తమకు అన్యాయం జరిగినప్పుడు దానిని వ్యక్తపరిచేందుకు బోల్డన్ని మార్గాలు ఉంటాయని, వాటిని కాదని ఇలా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని, ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు.

ప్రత్యర్థి జట్టు కెప్టెన్‌తోనూ..

అంపైర్ వివాదాస్పద నిర్ణయానికి హర్మన్ మైదానం వీడాల్సి వచ్చింది. తాను అవుట్ కాకున్నా అంపైర్ అవుటివ్వడాన్ని జీర్ణించుకోలేకపోయిన హర్మన్.. బ్యాట్‌తో స్టంప్సును ధ్వంసం చేసింది. పోస్ట్ మ్యాచ్ ప్రెజెంటేషన్ కార్యక్రమంలో అంపైర్లపై మాటల దాడితో విరుచుకుపడింది. ప్రత్యర్థి జట్టు కెప్టెన్ నిగర్ సుల్తానాతోనూ దురుసుగా ప్రవర్తించింది. అక్కడతో ఆగలేదు సరికదా.. సిరీస్ ముగిసే సందర్భంగా తీసుకున్న ఫొటోషూట్లోనూ అంపైర్ల తీరును తప్ప బట్టింది. ఇలా వరుసగా అంపైర్లపై దాడిని క్రికెట్ ప్రపంచం తీవ్రంగా పరిగణించింది. హర్మన్ ప్రవర్తనపై క్రికెట్ పండితులు, మాజీ ఆటగాళ్లు తీవ్రంగా స్పందించారు. తన ప్రవర్తనతో భారత క్రికెట్‌కు చెడ్డపేరు తీసుకొచ్చిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

పిల్లలకు అనుమతి లేదని..

ఆసియా గేమ్స్ నుంచి తప్పుకున్న పాక్ క్రికెటర్

పాకిస్థాన్ మహిళా జట్టు మాజీ కెప్టెన్ బిస్మాహ్ మరూఫ్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఆసియా గేమ్స్ నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించింది. అందుకు ఈ ఆల్‌రౌండర్ చెప్పిన కారణం ఏంటో తెలుసా..? టోర్నీ పిల్లలను అనుమతించకపోవడమే. అవును.. టోర్నమెంట్లో ఆడే క్రికెటర్లు తమ పిల్లల్ని వెంట తీసుకురావొద్దని ఆసియా గేమ్స్ నిర్వాహకులు ఓ నియమం పెట్టారు. దాంతో, రెండేళ్ల చంటిబిడ్డను వదిలివెళ్లడం ఇష్టం లేని మరూఫ్ టోర్నీ నుంచి తప్పుకుంది. 'దురదృష్టవశాత్తూ పాక్ జట్టు బిస్మాహ్ మరుఫే సేవల్ని కోల్పోనుంది. పిల్లల్ని వెంట తీసుకురావొద్దనే నియమం కారణంగా ఆమె తన చిన్న పాపతో చైనాకు రాలేని పరిస్థితి' అని మహిళల జట్టు హెడ్ తానియా మల్లిక్ తెలిపింది. ఈ ఏడాది ఆసియా గేమ్స్ సెప్టెంబర్ 19 నుంచి 26 వరకు జరగనున్నాయి.

అత్యధిక పరుగుల రికార్డు

బిస్మాహ్ పాక్ ప్రధాన బ్యాటర్లలో ఒకరు. ఎడమ చేతివాటం బ్యాటర్ అయిన ఆమె లెగ్ స్పిన్ కూడా వేయగలదు. బిడ్డకు జన్మనివ్వడం కోసం బిస్మాహ్ 2021 ఏప్రిల్లో బ్రేక్ తీసుకుంది. మళ్లీ అదే ఏడాది డిసెంబర్లో మైదానంలో అడుగుపెట్టింది. 2022లో బిస్మాహ్ పరుగుల వరద పారించింది. పాక్ మహిళల జట్టు తరఫున ఆ ఏడాది వన్డేలు, టీ20ల్లో అత్యధిక పరుగులు కొట్టి రికార్డు సృష్టించింది. అంతేకాదు ఒక్క సెంచరీ లేకుండానే వన్డేల్లో ఎక్కువ పరుగులు చేసిన రికార్డు ఆమె పేరు మీదే ఉంది. అవును.. బిస్మాహ్ 3,017 రన్స్ సాధించింది. ఆసియా గేమ్స్‌లో పాకిస్థాన్ జట్టుకు మంచి రికార్డు ఉంది. వరుసగా రెండు సార్లు పాక్ ఆసియా గేమ్స్‌లో స్వర్ణ పతకం సాధించింది. 2010లో చైనాలోని ఇంచెయాన్‌లో, 2014లో దక్షిణ కొరియాలో జరిగిన పోటీల్లో విజేతగా నిలిచింది.

హ్యాట్రిక్ కొట్టేనా..?

దాంతో ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని అనుకుంది. కానీ, స్టార్ ప్లేయర్ బిస్మాహ్ మరూఫ్ అనూహ్యంగా టోర్నీ నుంచి తప్పుకోవడం ఆ జట్టు అవకాశాలపై ప్రభావం చూపనుంది.

సాత్విక్ – చిరాగ్ జోడీకి కెరీర్ అత్యుత్తమ ర్యాంక్

భారత స్టార్ డబుల్స్ ద్వయం సాత్విక్ సాయిరాజ్ – చిరాగ్ శెట్టీ కెరీర్ అత్యుత్తమ ర్యాంక్ సాధించారు. బీడబ్ల్యూఎఫ్ విడుదల చేసిన పురుషుల డబుల్స్ ర్యాంకింగ్స్‌లో రెండో స్థానం సొంతం చేసుకున్నారు. ఈ ఏడాది మూడో వరల్డ్ టూర్ టైటిల్ గెలిచిన ఈ జంటకు కెరీర్ అత్యుత్తమ ర్యాంక్ ఇదే కావడం విశేషం. రెండు రోజుల క్రితం కొరియా ఓపెన్‌లో టైటిల్ విజేతగా నిలవడంతో సాత్విక్ – చిరాగ్ జోడీ ర్యాంక్ మెరుగుపడింది. ఇండోనేషియా ఓపెన్ ట్రోఫీ తర్వాత సాత్విక్ – చిరాగ్ మూడో ర్యాంక్‌కు ఎగబాకారు. ఫైనల్లో టాప్ సీడ్ ఓడీకి షాకిచ్చి చాంపియన్‌గా నిలిచారు. చైనాకు చెందిన లియాంగ్ వే కెంగ్, వాంగ్ చాంగ్ జంటను చిత్తు చేసి సగర్వంగా ట్రోఫీ అందుకున్నారు. దాంతో ఒక ర్యాంక్ మెరుగు పరుచుకున్నారు. వరల్ టూర్ ఫైనల్లో రికార్డు ఈ ఏడాది ఆరంభం నుంచి సాత్విక్ – చిరాగ్ జంట దుమ్ము రేపుతోంది. వరుస ట్రోఫీల్లో సంచలన విజయాలతో ప్రత్యర్థులకు వణుకు పుట్టిస్తోంది. వీళ్లు ఈ ఏడాది తొలిసారి స్విస్ ఓపెన్ టైటిల్ నెగ్గారు. సాత్విక్-చిరాగ్ జోడీకి వరల్ టూర్ ఫైనల్లో అద్భుతమైన రికార్డు ఉంది. ఇప్పటివరకూ తొమ్మిది సార్లు ఫైనల్ చేరిన ఈ జోడీ ఏకంగా ఏడు పర్యాయాలు చాంపియన్‌గా నిలిచింది. అంతేకాదు వీళ్లిద్దరూ తొలిసారిగా ఇండోనేషియా సూపర్ 1000 టోర్నమెంట్ టైటిల్ సాధించారు. దాంతో, ఇండోనేషియా ఓపెన్ టైటిల్ అందుకున్న మొదటి భారత డబుల్స్ జోడీగా రికార్డు సృష్టించారు. అంతేకాదు హైదరాబాద్ ఓపెన్(2018), థాయ్‌లాండ్ ఓపెన్(2019), ఫ్రెంచ్ ఓపెన్(2022) డబుల్స్ విజేతగా నిలిచింది.

అప్పుడు ఆర్ఆర్ఆర్, ఇప్పుడు బ్రో

మనం సినిమా
manamcinema

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటించిన తెలుగు సినిమా బ్రో, జూలై 28, 2023న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్కి సిద్ధంగా ఉంది. అభిమానులు తమ హీరో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌ను మళ్లీ పెద్ద స్క్రీన్‌పై చూసేందుకు చాలా ఉత్సాహంగా ఉన్నారు. సముద్రఖని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. లేటెస్ట్ న్యూస్ ఏంటంటే, యూఎస్లో పవన్ కళ్యాణ్ అభిమానులు సినిమాకు సపోర్ట్ చేస్తూ టెస్లా లైట్ షో చేసిన వీడియోను మూవీ మేకర్స్ విడుదల చేశారు. డల్లాస్, న్యూజెర్సీ, సియాటెల్ మరియు ఫిల్లీకి చెందిన పవన్ కళ్యాణ్ అభిమానులు ఈ అబ్బురపరిచే లైట్ షో కోసం టెస్లా కార్లను ఉపయోగించారు, ఇది ఇప్పుడు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. మార్చి 2023లో గ్లోబల్ సెన్సేషన్ ఆర్ఆర్ఆర్ కోసం అభిమానులు చేసినట్లే, సినిమా విడుదల కోసం అభిమానులు ఎంత ఆసక్తిగా ఉన్నారో ఈ చర్య చూపిస్తుంది. ప్రియా ప్రకాష్ వారియర్ మరియు కేతిక శర్మ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో బ్రహ్మానందం, రోహిణి, వెన్నెల కిషోర్, రాజా చెంబోలు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ ప్రాజెక్ట్‌ని బ్యాంక్రోల్ చేయగా, మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్నారు.

మెగాస్టార్ చిరంజీవికి ఊరట..! 2014 నాటి కేసును కొట్టివేసిన ఏపీ హైకోర్టు

మెగాస్టార్ చిరంజీవికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఊరట నిచ్చింది. 2014 ఎన్నికల సమయంలో గుంటూరులో చిరంజీవిపై నమోదైన కేసును కొట్టివేసింది. అప్పటి ఎన్నికల సమయంలో నిర్ణీత సమయంలో మీటింగ్ పూర్తి చేయలేకపోయారని, దాంతో ట్రాఫిక్ సమస్యలు వచ్చాయని.. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని అప్పట్లో కాంగ్రెస్ తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చిరంజీవిపై కేసు నమోదైంది. అయితే, తనపై నమోదైన కేసుని కొట్టివేయాలని ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో పిటిషన్ను విచారించిన న్యాయస్థానం చిరంజీవిపై నమోదైన కేసును కొట్టివేస్తూ ఆదేశాలిచ్చింది.

'జైలర్' కావాలా తెలుగు

వెర్షన్ రిలీజ్‌కి డేట్ ఫిక్స్

సూపర్‌స్టార్ రజనీ కాంత్ ప్రస్తుతం ఓ మంచి కంబ్యాక్ కోసం ఎదురు చూస్తున్నాడు. 'రోబో' తర్వాత ఇప్పటివరకు రజనీకు సరైన హిట్టు లేదు. మధ్యలో 'పేట' సినిమా ప్రేక్షకులను ఆకట్టుకున్న, కమర్షియల్గా భారీ విజయం సాధించలేకపోయింది. ప్రస్తుతం ఈయన నెల్సన్ కుమార్ దర్శకత్వంలో 'జైలర్' అనే యాక్షన్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాపై రోజు రోజుకు అంచనాలు పెరుతూనే ఉన్నాయి. ఫస్ట్‌లుక్ పోస్టర్ నుండి కాస్ట్ రివీల్ వరకు ప్రతీది ప్రేక్షకులలో ఉత్కంఠ రేపుతుంది. ఇటీవల రిలీజైన గ్లింప్స్‌కు వీర లెవల్లో అంచనాలు పెరగాయి. పదేళ్లకు పైగా సరైన హిట్టులేని రజనీకు జైలర్ మంచి కంబ్యాక్ అవుతుందని అభిమానులు ధీమాగా ఉన్నారు. నెల్సన్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది.

ఇక ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన కావాలా సాంగ్కు తిరుగులేని రెస్పాన్స్ వచ్చింది. మొదట్లో జానాలకు అంతగా ఎక్కలేదు కానీ.. ఇప్పుడు బాగానే ఆదరిస్తున్నారు. తాజాగా ఈ పాట తెలుగు వెర్షన్ అప్డేట్ను మేకర్స్ వెల్లడించారు. శుక్రవారం ఈ పాటను హైదరాబాద్‌లోని సీఎమ్ఆర్ కాలేజ్‌లో తమన్నా లాంచ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. యాక్షన్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాడు. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ ముఖ్య పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో మోహన్ లాల్, జాకీ ష్రాఫ్, రమ్యకృష్ణ, సునీల్, ప్రియాంక అరుల్‌మోహన్ వంటి స్టార్ కాస్ట్ ఈ సినిమాలో నటిస్తుంది.

కరీనాకపూర్ గురించి ఇన్ఫోసిస్ నారాయణమూర్తి ఆసక్తికర వ్యాఖ్యలు



బాలీవుడ్ ప్రముఖ నటి కరీనా కపూర్ గురించి ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అభిమానులను కరీనా అంతగా పట్టించుకోదని అన్నారు. ఇందుకు సంబంధించిన పాత వీడియో ఒకటి వైరల్ అవుతోంది. వీడియోలో నారాయణమూర్తి మాట్లాడుతూ.. ఓసారి తాను లండన్ నుంచి వస్తుండగా విమానంలో పక్క సీట్లో నటి కరీనా కపూర్ కూర్చున్నట్లు చెప్పారు. అప్పుడు ఆమెను చూసి చాలా మంది అక్కడకు వచ్చి నటిని పలకరించారని.. అయితే ఆమె కనీసం స్పందించలేదన్నారు. అది చూసి తనకు ఆశ్చర్యం వేసిందన్నారు. ఎవరైనా మన దగ్గరకు వచ్చి పలకరిస్తే లేచి నిల్చుని నిమిషమో, అర నిమిషమో మాట్లాడతాం.. మన నుంచి వాళ్లు కోరుకునేది కూడా అంతే కద అంటూ గతంలో జరిగిన సంఘటనను గుర్తు చేసుకున్నారు. అయితే నారాయణమూర్తి వ్యాఖ్యలను పక్కనే ఉన్న ఆయన సతీమణి సుధామూర్తి వ్యతిరేకించారు. ఓ సాఫ్ట్ వేర్ కంపెనీ ఫౌండర్ అయిన నారాయణమూర్తికి 10 వేల మంది అభిమానులు మాత్రమే ఉంటారేమో.. కానీ ప్రముఖ సినీ నటి అయిన కరీనాకు కోట్ల మంది ఫ్యాన్స్ ఉంటారని అన్నారు. ఇలాంటివి చూసి ఆమె విసిగిపోయి ఉంటుంది అంటూ కరీనాకు మద్దతుగా మాట్లాడారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.